

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha


డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ: సిఎం రేవంత్‌రెడ్డి

చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణ స్వీకారానికి వెళతా: ముఖ్యమంత్రి

2లో


Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-6-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 127 పేజీలు: 10+4 వెల: 6.50


### ఎన్డీఏ మిత్ర పక్షాల భేటీలో లిఖిత పూర్వక మద్దతు తెలిపిన నేతలు

### హాజరైన చంద్రబాబు, నితీష్, షిండే, పవన్ మరికొందరు

### రాష్ట్రపతిని కలిసి లేఖ ఇవ్వాలని నిర్ణయం

### ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసిన మోడీ



బుధవారం న్యూఢిల్లీలో ఎన్డీఏ కూటమి భేటీలో మోడీ, చంద్రబాబు, నితీష్‌కుమార్

# మోడీకే మద్దతు

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కలిసి లేఖను ఇవ్వాలని ఎన్డీయే మిత్రపక్షాలు నిర్ణయించాయి. బుధవారం ప్రధానిమోడీ నివాసంలో జరిగిన ఎన్డీయే పక్షాల సమావేశంలో ఎన్నికలఫలితాలపై సమీక్ష నిర్వహించారు. కాగా ఇదే సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌నుంచి హాజరయిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ప్రధానిమోడీకి లిఖితపూర్వకంగా మద్దతు తెలుపుతూ లేఖ అందచేసారు. అలాగే బీహార్‌నుంచి జెడియు నేత నితీష్‌కుమార్ కూడా ఇదేవిధంగా ప్రధానిమోడీకి లేఖను అందచేసారు. దీనితో శుక్రవారం రాష్ట్రపతి ముర్మును కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా ఎన్డీయేమిత్రపక్షాల ప్రజాప్రతినిధులతో కలిసి వెళ్లి విజ్ఞప్తిచేసేందుకు నిర్ణయించారు. ఈనెల 8వ తేదీ కర్తవ్యపథ్‌లో ప్రధాని మోడీ ప్రమాణ స్వీకారం చేయాలని, అంతకుముందు బిజెపి, ఎన్డీయే కూటమి పార్టీల నుంచి గెలిచిన ఎంపిలతో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించారు. బిజెపి విక్టరీకి తోడు ఇతర మిత్రపక్షాలనుంచి మద్దతు కూడా ఉండటంతో నరేంద్రమోడీని ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేస్తూ మిత్రపక్షాలు కూడా లేఖలు ఇచ్చాయి. బిజెపికి చెందిన సీనియర్ నాయకులతోపాటు ఎన్డీయేలోని టాప్ నాయకులు కూడా రాష్ట్రపతిద్రౌపది ముర్మును కలిసి లేఖ ఇవ్వాలని భేటీలో నిర్ణయించారు. ప్రధాని మోడీతోపాటు హోంమంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపినడ్డా ఇతర మిత్రపక్షాల సీనియర్ నాయకులుటిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబునాయుడు, జనతాదళ్ యునైటెడ్ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌లు ఈ బృందంలో ఉంటారని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు టిడిపి 16లోక్‌సభ స్థానాలు గెలుచుకున్నాయి. అలాగే నితీష్ కుమార్‌జెడియు 12 స్థానాలు గెలిచింది. ఈ మొత్తం 28 స్థానాలు ఇపుడు మోడీకి కీలకం కానున్నాయి. ఇండియా కూటమి కూడా వీరిద్దరికీ గేలం వేస్తున్నదన్న అంచనాలతో ఎన్డీయే కూటమి నేతలు ఇపుడు వీరిద్దరి పైనా ఫోకస్ పెట్టారు. అందులోనూ ఈ ఇద్దరు నాయకులు సంకీర్ణ రాజకీయాలు నెరపడంలో అందెవేసిన వారు >>2

# బిఆర్ఎస్ ఓట్ల కుట్ర

### బిజెపిని గెలిపించడానికి అవయవ దానం చేసిన కెసిఆర్ పార్టీ

### బిడ్డకు బెయిల్ కోసం ఓట్లు అమ్ముకొన్న పార్టీ అది

### కాంగ్రెస్‌కు ఓటర్లే రక్ష

### 39 నుంచి 41 శాతానికి పెరిగిన ఓట్లు

### సీట్లు కూడా 8కి పెరిగాయి

### ప్రజలు తిరస్కరించిన మోడీ తప్పుకుంటే మేలు

### మీడియాతో సిఎం రేవంత్



బుధవారం మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొంగులేటి, కడియం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్5:** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంతోషకరమైన ఫలితాలు వచ్చాయని టిపిసిసి అధ్యక్షుడు,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.'వంద రోజుల్లో 5 గ్యారంటీలను అమలు చేసి పార్లమెంట్ ఎన్నికల బరిలో దిగాం. ఈ ఎన్నికలు మా వంద రోజుల ప్రజాపాలనకు రెఫరెండం అని ముందే విస్పష్టంగా చెప్పా, దీంతో ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు కాంగ్రెస్‌కు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39.5 శాతం ఓట్లు రాగా, ఈ లోక్‌సభ ఎన్నికల్లో 41శాతం ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయని వివరించారు. సిఎం రేవంత్‌రెడ్డి బుధవారం తన నివాసంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వంద రోజుల పరిపాలన తర్వాత మమ్మల్ని ప్రజలు మెచ్చుకున్నారని, కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయని పేర్కొన్నారు. 2019లో 3 సీట్లు ఉంటే ఇప్పుడు ఆ మూడు కాస్త 8 ఎంపీ సీట్లకు పెరిగాయని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39.5శాతం ఓట్లతో ప్రజాపాలనకు ప్రజలు ఆమోదం తెలిపారని, ఈ ఎన్నికల్లో మా ఓట్ల శాతం పెరిగిందని, మా పరిపాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ ఫలితాలతో అర్థమవుతోందని పేర్కొన్నారు. 8 ఎంపీ సీట్లను గెలిపించిన కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలిపించి ప్రజలు మాకు మరో సీటు అదనంగా ఇచ్చారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో 64 సీట్లు వచ్చాయని, ఇప్పుడు 64 సీట్లతో మెజారిటీతో పాటు కంనోన్మెంట్ ఉపఎన్నికలో కూడా గెలిచామన్నారు. 2019లో బిజెపి 4 >>2



### ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాజీనామా

### ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి కసరత్తు

కళింగ రాజ్యాన్ని 25 యేళ్లపాటు ఏకచ్ఛత్రాధిపత్యంతో ఏలిన రాష్ట్రంలో ఇపుడు రారాజుకు ఓటమి తప్పలేదు. బిజుజనతా దళ్ అధ్యక్షుడుగా నవీన్ పట్నాయక్ ఒడిశాలో 25 ఏళ్లపాటు ప్రభుత్వం నడిపించారు.



### ఒక్కసీటు దక్కని మాయావతి

### లోక్‌సభలో ప్రాతినిధ్యం కోల్పోయిన బిఎస్పీ

సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి పోటీచేసిన బహుజన్‌సమాజ్ పార్టీకి ఒక్కస్థానం కూడా లభించలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిఎఉస్‌పి 10 స్థానాలను ఉత్తరప్రదేశ్‌లో గెలుచుకుంది.



### సిక్కిం కొత్త సిఎంగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ ఎస్కేఎం శాసనసభా పక్ష నేతగా ఎన్నిక

### 11న ప్రమాణం

సిక్కిం క్రాంతికారి మోర్చా ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. 31 మంది ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ప్రేమ్‌సింగ్ తమాంగ్‌ను తమ శాసనసపభా పక్ష నేతగా ఎన్నుకున్నారు.

5లో

# చెల్లని బిజెపి

### ఈ ఎన్నికలు మోడీకి రాజకీయ పరాజయమే

### రాజ్యాంగ పరిరక్షణకు అన్ని పార్టీలు కలిసిరావాలి

### ఇండియా కూటమి భేటీలో మల్లికార్జున ఖర్గే

### హాజరైన వారిలో సోనియా, రాహుల్, అఖిలేష్



ఢిల్లీలో బుధవారం ఇండియా కూటమి భేటీలో ఖర్గే, సోనియా, రాహుల్, పవార్, అఖిలేష్, సీతారామ్ తదితరులు

**న్యూఢిల్లీ, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రచారంచేసిన అబ్‌కీబార్ చార్ సౌపార్ నినాదం చెల్లుబాటుకాలేదని, ప్రజలు మోడీని ఆయన ప్రభుత్వాన్ని కూడా పెద్ద పెట్టున తిరస్కరించారని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే న్నారు. రాజ్యాంగపరిరక్షణకు ఇండియా కూటమి చేస్తున్న పోరాటంలో ఇతర రాజకీయపార్టీలు కూడా వచ్చిచేరాలని, కూటమిలో భాగస్వాములయి రాజ్యాంగ సవరణను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికలు ఒక విధంగా మోడీకి రాజకీయంగా మోడీ ఓటమి పాలయినట్లేనని, నైతికంగా ఓటమిని అంగీకరించాలని ఆయనసూచించారు. ఎన్డీయేకు ధీటుగా పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచి బలమైన వాణిని వినిపించేందుకు ఇండియా కూటమి కంకణబద్దులై ఉందని అందుకు నిదర్శనం కూటమి ఆధ్వర్యంలో గెలిచిన స్థానాలేనని అన్నారు. ఈతీర్పు మోడీకి వ్యతిరేకంగా వచ్చిందేనని ఆయన తరహా రాజకీయాలనుప్రజలు అంగీకరించలేదని అన్నారు. వ్యక్తిగతంగా ఆయనకు ఎంతో రాజకీయ నష్టమని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో మోడీ నైతికంగా ఓడినట్లేనని అన్నారు. ప్రజల ఆలోచనను సైతం మళ్లించే యత్నాలను ఓటర్లు అంగీకరించలేదన్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలు సమిష్టిగా పోరాటంచేసి గెలిచాయని భాగస్వామ్య పార్టీలను అభినందించారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీచైర్‌పర్సన్ సోనియా గాంధీ, రాహుల్; ప్రియాంకగాంధీ వాద్రాలతోపాటుగా >>2



# కొత్త రూపుతో కెసిఆర్ కిట్?

### ఇప్పటికే మదర్ అండ్ చైల్డ్ హెల్త్‌గా పేరు మార్పు

### అమలుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి దామోదర ఆదేశం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన కేసిఆర్ కిట్‌ను ఎలా కొనసాగించాలనే అంశంపై తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కేసీఆర్ కిట్ అనే పదాన్ని తొలగించి తాత్కాలికంగా మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసిహెచ్) పేరుతో అందజేస్తున్నది. అయితే, భవిష్యత్తులో ఈ పథకాన్ని ఎలా అమలు చేయాలి అనే అంశంపై మల్లగుల్లాలు పడుతోంది. ఇటీవల వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలోనూ ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సొంతంగా కొనసాగించాలా లేక కేంద్ర ప్రభుత్వ పథకం ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (పిఎంఎంవివై) పథకంతో కలిపి కొనసాగించాలా అనే అంశంపై చర్చించినట్లు సమాచారం. దీనిపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ, జూన్ 6నఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే తుది నిర్ణయం తీసుకుందామని మంత్రి దామోదర అధికారులకు సూచించినట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం పిఎంఎంవివై పథకం కింద గర్భిణులకు మూడు విడతల్లో రూ.6 వేల ఆర్థిక సాయం అందజేస్తుంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ కిట్ పథకాన్ని కేంద్ర పథకంతో కలిపి అమలు చేయాలని వైద్యారోగ్య శాఖ భావిస్తున్నది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థికంగా భారం తగ్గుతుందని భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ పథకంలో భాగంగా కేంద్ర నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న పక్షంలో నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్రం పేరు, లోగోను వాడాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కిట్ పేరును సొంతంగా పెట్టుకోవడంపై సైతం కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం ఉందని పేర్కొంటున్నట్లు తెలిసింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయదనీ, మూడు నెలలకు ఒక సారి నిధుల కేటాయింపు ఉంటుందని సంబంధింత శాఖ అధికారులు పేర్కొంటున్నారు. తల్లీ బిడ్డకు అవసరమయ్యే వస్తువులతో రూ.2 వేల విలువైన కిట్‌ను కొనసాగించే అంశంపై సైతం చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. దీంతో కేంద్రంతో కలిస్తే కలిగే లాభ నష్టాలపై నివేదిక సిద్ధం చేయాలని మంత్రి దామోదర అధికారులను ఆదేశించినట్లు సమాచారం. కాగా, ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలను పెంచడంతో పాటు మాతా శిశు మరణాలను తగ్గించడం లక్ష్యంగా గత ప్రభుత్వం 2017లో కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గర్భిణులకు ఆర్థిక సాయం సైతం అందించింది. ఆడపిల్ల పుడితే రూ.13 వేలు మగ పిల్లాడు పుడితే రూ.12 వేలు నగదును అందించింది. అలాగే, కేసీఆర్ కిట్‌లో తల్లీబిడ్డకు అవసరమయ్యే బేబీ పౌడర్, బేబీ ఆయిల్, డ్రెస్సులు, చీరలు, హ్యాండ్‌బ్యాగ్, టవల్, నాప్కిన్లు, షాంపూ వంటి వస్తువులను సైతం అందజేసింది. గత ఏడాది చివరి నాటికి దాదాపు 14 లక్షల >>2



### తెలంగాణలో నేటి నుంచి

# బడిబాట

### 19 దాకా కొనసాగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్5:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచడంపై రేవంత్‌రెడ్డి సర్కార్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనుంది. గురువారం(జూన్6) నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనుంది. కాగా, ఈ బడిబాట కార్యక్రమాన్ని తొలుత జూన్1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించాలని భావించింది. కానీ ఈ తేదీలను విద్యాశాఖ రీషెడ్యూల్ చేసింది. బడి బాటలో భాగంగా స్కూల్ ఏజ్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్చేలా చూడాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సి ఉంటుంది. చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో కూడా చేర్పించాలని పేర్కొంది. కాగా, బడిబాటలో భాగంగా కలెక్టర్ల నుంచి మొదలు డీఈవో,ఎంఈవో,హెడ్‌మాస్టర్ టీచర్ వరకూ ప్రతి ఒక్కరికీ ఒక్కో బాధ్యత అప్పగించారు. బడిబాటలో భాగంగా తొలిరోజు గురువారం గ్రామాల్లో పలు ఆర్గనైజేషన్లతో సమావేశాలు నిర్వహించి అడ్మిషన్లు పెరిగేలా చూడాల్సిన బాధ్యత సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లు, ఏపీసీ మెంబర్లు, హెచ్‌ఎం,టీచర్లు,పేరెంట్స్‌పై ఉండనుంది. 8 నుంచి 10 వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేపట్టి అంగన్‌వాడీతో పాటు ప్రభుత్వ స్కూళ్లలో అన్ని క్లాసుల వారీగా అడ్మిషన్లు పొందేలా చర్యలు >>2



### రాజధానిలో వీధి కుక్కల

# స్వైరవిహారం!

### కుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడు మృతి

### పిల్లలు ఎక్కువగా మరణిస్తుండటంతో ఆందోళనలో తల్లిదండ్రులు

**హైదరాబాద్ (సైబరాబాద్) ప్రతినిధి, జూన్ 5 ప్రభాతవార్త:** హైటెక్‌సిటీ పరిధిలోని మియాపూర్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. వీధి కుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడు మృతిచెందడం స్థానికంగా కలకలం సృష్టించింది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈసంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మియాపూర్‌లోని మక్తా మహబూబ్‌పేటకు చెందిన వీరేశం, శిరీష దంపతుల కుమారుడు సాత్విక్(6) స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నాడు. వీరేశం స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుండగా, శిరీష గత నాలుగు సంవత్సరాల క్రితం కోవిడ్‌తో మృతిచెందింది. దీంతో సాత్విక్ తన తండ్రి, నానమ్మ దేవమ్మలతో కలిసి ఉంటున్నాడు. సాత్విక్ నానమ్మ దేవమ్మ స్థానికంగా ఉన్న >>2

# పంట పొలాలకు సాగు కళ

### కోటి ఆశలతో కర్షకులు

### వానల రాకతో దుక్కి దున్నుతున్న రైతులు



**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఈ ఏడాది వానాకాలం పంటలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇందుకు ముందస్తు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీనికి తగినట్లుగా ముందస్తుగానే దేశంలోకి, తదుపరి తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. వీటి ప్రభావంతో గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన ఒక మోస్తరు భారీ వర్షాలు సైతం అన్నదాతలకు కలసివచ్చాయి. ఈ నేపథ్యంలో రైతులు కోటి ఆశలతో వానాకాలం సాగుకు శ్రీకారం చుడుతున్నారు. మరికొన్ని రోజుల్లో వచ్చే మృగశిర కార్తె వానాకాలం సాగుకు అనుకూలం కావడంతో రైతులు సాగు వైపు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ దుక్కిదున్నే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఆయా గ్రామాల్లో రైతులు తమ పొలాల్లో దుక్కులు దున్ని చదును చేస్తూసాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. మరో పక్క బోరు బావులు, సాగునీటి ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు, చిన్న నీటి వనరుల కింద వరి పంటలకు సంబంధించి నారుమడులు పోస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలోని మెజార్టీ రైతులు పత్తి సాగు పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఇందుకు అనుగుణంగా భూములను సాగు నిమిత్తం అనువుగా చేస్తున్నారు. దీనికి తగినట్లుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ రైతుల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ఈ వానాకాలం సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 1 కోటి 51 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇందుకు దాదాపు 19.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్ని పంటల్లో కెల్లా ప్రధానంగా 80 శాతానికి పైగా వరి, పత్తితే అగ్రస్థానం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 66 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 55 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షలఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తా రని అంచనాలు వేసింది. అలాగే కంది పంటను 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56వేల ఎకరాలు, మినుములు 20 వేల ఎకరాలు, సోయాబీన్ 4.96 లక్షల >>2

# ఎమ్మెల్సీ ఫలితంపై ఎడతెగని ఉత్కంఠ

### తీన్మార్ మల్లన్న వర్సెస్ ఏనుగు రాకేష్ రెడ్డి

### భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు

7లో



ఎన్డీఏ సమావేశం అనంతరం బుధవారం న్యూఢిల్లీలో మోదీ, నడ్డా, రాజ్‌నాథ్, అమిత్‌షా, చంద్రబాబు, నితీష్, ఏక్‌నాథ్ షిండే, పవన్ తదితరులు

# మోడీకే మద్దతు

>> కావడంతో ఎన్డీయే కూడా వీరికి ప్రాధాన్యం ఇస్తున్నదని అంచనా. దీనితోడు సమావేశంలో ప్రధానిమోదీ పక్కనే చంద్రబాబు, జెడియు నేత నితీశ్‌కుమార్‌లు ఆశీనులు కావడం కూడా ఎన్డీయే శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది. సమావేశంలో వీరు ప్రత్యేక హోదా/డిమాండ్‌లతోపాటు గోదావరి ప్రాజెక్టుల నిధులు, అలాగే కేంద్రకేబినెట్‌లో తమకు తగినంత ప్రాతినిధ్యం కోరనున్నట్లు సమాచారం. అదే అయితేఎన్డీయే కూడా వీరి డిమాండ్లను సునాయాసంగానే పరిగణనలోనికి తీసుకుంటుందని బిజెపి నేతలు చెప్తున్నారు. ఇక ఎన్డీయే సమావేశంలో పార్టీవరంగా జయాపజయాలపై బిజెపి అధ్యక్షుడు వివరించారు. మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకావడం ప్రపంచ దేశాల ప్రజాస్వామ్య చరిత్రలో రికార్డు అని అన్నారు.

**రాష్ట్రపతిని కలిసిన మోదీ**

అంతకుముందు బుధవారం ప్రధానిమోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ప్రభుత్వాన్ని రద్దుచేస్తున్నట్లు లేఖను ఇచ్చారు.తన రాజీనామాతోపాటు కేబినెట్ రద్దు అంశం కూడా ఆయన వివరించారు. కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకు ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈసందర్భంగా ప్రధానిని కోరారు. ఉదయమే చివరిసారికేబినెట్ సమావేశం నిర్వహించారు. పార్టీ పనితీరుపై కొందరు నేతలతో చర్చించారు. గతం కంటేమెజార్టీ తగ్గడంపైనా కేబినెట్‌నేతలతో చర్చకు వచ్చిందని సమాచారం. గెలుపు ఓటములు రాజకీయాల్లో సర్వసాధారణమని, జయాపజయాలు బేరీజువేసుకుంటూ ముందుకుపోదామని ప్రధానిమోదీ సందర్భంగా తన కేబినెట్ సహచరులతో అన్నట్లు తెలిసింది. గడచిన పదేళ్లుగా మనం ఎన్నో మంచిపనులుచేశామని, అదే తీరు, అదేఅభివృద్ధి పథంలో మళ్లీముందుకు పోదామని కేబినెట్ సహచరులకు మోడీ సూచించినట్లు సమాచారం.

## డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్5:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన పార్టీగా దేశం అంతటా తెలిసేలా తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఎన్నికల కోడ్ ఉండటంతో స్వేచ్ఛగా ఉత్సవాలను నిర్వహించలేదనే భావనతో ఉన్న ప్రభుత్వం డిసెంబర్ 9న అంటే కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా సచివాలయంలోని అన్ని కార్యాలయాల్లో తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదే రోజు తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించబోతున్నామని స్పష్టం చేశారు. అయితే, తెలంగాణ తల్లి ఉత్సవాలకు సోనియాగాంధీని ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. ఈ సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇక నుంచి ప్రతి ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## చంద్రబాబు ఆహ్వానిస్తే ప్రమాణ స్వీకారానికి వెళతా: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్5:** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తనను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళతానని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.రాహుల్‌గాంధీ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామన్నారు. అయితే ఈ అంశంపై పార్టీలో చర్చించాక చంద్రబాబుతో మాట్లాడుతామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా చట్టబద్ధతతో కూడుకున్న హామీ అని వెల్లడించారు. తాను కాంగ్రెస్‌పార్టీ సూచనల మేరకే నడుచుకుంటానని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్డీయే కూటమి విజయం సాధించింది, చంద్రబాబు త్వరలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగా రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని గతంలోనే చెప్పానని గుర్తు చేశారు.

## ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం: ఎపిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ,జూన్5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నట్లు ఏపిసిసి చీఫ్‌వైఎస్ షర్మిల రెడ్డి అన్నారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌నుంచి విడుదల చేసిన ప్రకటనలో ప్రజలు అయిదేళ్ల అవినీతి,అరాచక ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో తరిమికొట్టారన్నారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కొత్త ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. మనకు ప్రత్యేక హోదా రావాలి. పోలవరంతో సహ అన్ని ప్రాజెక్టులు పూర్తి కావాలి. రాజధాని నిర్మాణం జరగాలి. నిరుద్యోగి బిడ్డలకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇవ్వాలి.సంక్షేమం, అభివృద్ధి సమానంగా సాగాలి.ప్రజలు ఇచ్చిన ఇంత పెద్ద మెజారిటీతో ముందుకు ఎలా అడుగు వేయాలో కొత్త ప్రభుత్వం నిర్ణయించుకోవాలన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:05/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 664991
2nd Prize Rs.7000/- 55363
3rd Prize Rs.3500/-
00101 10086 22487 59524 62006
73428 75479 76051 77289 79585
4th Prize Rs.200/-
0067 0363 1140 1689 2014 2068 4366
5508 5855 6495
5th Prize Rs.100/-
0774 0797 0952 1766 3189 3543 5756
7382 8730 9616
6th Prize Rs.50/-
0214 1401 2391 3493 5007 6946 8897
0251 1455 2399 3532 5368 7228 8988
0256 1515 2413 3647 5415 7491 9118
0308 1558 2429 3694 5792 7572 9305
0410 1579 2576 3856 5822 7709 9365
0421 1611 2602 3919 6038 8040 9480
0453 1675 2713 3954 6057 8053 9494
0648 1789 2938 4175 6159 8083 9716
0690 1801 2962 4279 6478 8300 9719
0733 1812 3149 4426 6585 8315 9879
0903 1865 3177 4664 6733 8332
1028 2020 3307 4670 6785 8467
1096 2195 3370 4713 6811 8591
1128 2244 3392 4922 6936 8704
1156 2317 3452 5002 6943 8861

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 621521
2nd Prize Rs.7000/- 89719
3rd Prize Rs.3500/-
04969 08223 25439 26065 29971
45709 59064 75308 88715 95472
4th Prize Rs.200/-
0517 3606 4063 4459 5223 5723 6756
7003 7439 9377
5th Prize Rs.100/-
0615 0798 1170 2867 4199 5047 5492
6333 7070 9733
6th Prize Rs.50/-
0101 1767 3000 4603 6345 7730 9048
0108 1889 3036 4847 6520 7779 9150
0231 1897 3164 4975 6665 7952 9157
0311 1936 3379 5002 6707 8167 9171
0357 1937 3403 5317 6781 8230 9292
0631 2235 3661 5533 7035 8254 9573
0663 2236 3771 5540 7090 8271 9601
0951 2345 3939 5580 7184 8584 9666
1168 2451 3973 5586 7282 8633 9811
1440 2636 4132 5745 7303 8639 9815
1441 2702 4194 5765 7362 8709
1574 2763 4231 5766 7381 8736
1670 2869 4267 5853 7492 8885
1699 2871 4438 5948 7649 8993
1724 2962 4492 6060 7707 9016

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:05/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 586345
2nd Prize Rs.7000/- 62125
3rd Prize Rs.3500/-
01773 11157 12657 12947 18945
37330 51799 61159 93799 97205
4th Prize Rs.200/-
0213 0861 1526 1595 1949 2066 3542
6594 7258 9711
5th Prize Rs.100/-
1948 2199 2400 3122 3650 3761 5262
5602 7858 7871
6th Prize Rs.50/-
0091 1377 2480 3581 4963 6997 8844
0140 1463 2583 3662 4967 7026 9050
0155 1485 2684 3674 5462 7155 9256
0263 1506 2735 3797 5585 7159 9261
0329 1589 2835 3851 5606 7230 9313
0424 1683 2875 4118 5612 7269 9400
0508 1704 3020 4188 5628 7290 9572
0541 1811 3036 4287 5909 7523 9626
0748 1868 3057 4455 5999 7773 9767
0846 1869 3064 4503 6210 7998 9897
0946 2069 3318 4692 6220 8049
1175 2287 3343 4779 6517 8339
1218 2289 3440 4825 6530 8657
1225 2361 3492 4894 6564 8665
1348 2375 3535 4936 6760 8699

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 164223
2nd Prize Rs.7000/- 02291
3rd Prize Rs.3500/-
11246 13097 26095 28231 29139
33312 45661 47530 73425 90358
4th Prize Rs.200/-
0219 0789 1262 1630 4687 5953 6158
6178 8019 8870
5th Prize Rs.100/-
0419 1002 1026 1129 1705 2347 3360
3758 4165 8064
6th Prize Rs.50/-
0022 1429 2982 4164 6035 7330 9405
0289 1482 3001 4479 6220 7501 9586
0391 1521 3095 4593 6256 7560 9611
0478 1744 3110 4676 6268 7739 9682
0549 1772 3135 4732 6321 7763 9685
0568 1876 3180 4900 6333 7865 9725
0594 1976 3314 5216 6547 7941 9799
0762 2184 3444 5278 6880 8067 9960
0769 2206 3502 5583 6948 8291 9965
0853 2282 3534 5672 6949 8714 9995
0930 2393 3605 5706 7049 8825
1187 2502 3688 5708 7071 8949
1217 2708 3828 5715 7222 8957
1240 2778 4051 5760 7228 9177
1427 2906 4103 5813 7320 9213

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:05/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 557684
2nd Prize Rs.7000/- 42300
3rd Prize Rs.3500/-
17374 26937 39074 44653 61541
67967 79636 87532 88356 89528
4th Prize Rs.200/-
0570 0631 1477 6296 7064 7213 7870
8786 9494 9530
5th Prize Rs.100/-
0412 0474 0912 1713 3810 3957 4674
5671 7893 8487
6th Prize Rs.50/-
0272 1517 3411 4638 6091 7183 8911
0301 1817 3421 4837 6179 7222 8965
0351 1841 3501 4948 6181 7571 8990
0354 2000 3557 4952 6236 7745 9021
0374 2006 3644 4998 6249 7828 9155
0578 2098 3806 5089 6312 7889 9241
0589 2179 3879 5107 6358 7978 9256
0736 2238 4097 5194 6451 8128 9292
0863 2455 4180 5378 6577 8144 9439
0867 2523 4223 5388 6783 8393 9978
1099 2682 4238 5410 6880 8396
1148 2813 4323 5546 6891 8476
1300 2863 4414 5866 6896 8571
1376 3305 4491 5920 7005 8737
1395 3309 4529 6085 7083 8886

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 831486
2nd Prize Rs.7000/- 05145
3rd Prize Rs.3500/-
02129 21322 32089 53354 57389
66227 67500 72390 75331 89446
4th Prize Rs.200/-
0073 0206 1084 1295 2225 3802 4478
6496 9221 9342
5th Prize Rs.100/-
1217 1525 1558 2514 3995 5676 6440
7812 8310 8813
6th Prize Rs.50/-
0081 1348 2339 3927 6232 7605 9612
0092 1406 2402 4512 6279 7656 9644
0113 1503 2412 4741 6283 7662 9696
0127 1528 2567 4800 6304 7665 9706
0193 1542 2978 4816 6309 7732 9746
0425 1664 3154 4819 6375 7786 9803
0521 1768 3155 4950 6464 7929 9896
0530 1781 3281 5061 6605 8070 9902
0570 1793 3375 5347 6635 8074 9927
0688 2007 3434 5721 6743 8096 9972
0718 2058 3623 5941 6758 8587
0977 2182 3633 6005 6783 8848
1001 2187 3709 6014 7031 8897
1100 2243 3767 6040 7056 9165
1148 2303 3925 6067 7423 9415

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:05/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 267168
2nd Prize Rs.7000/- 32915
3rd Prize Rs.3500/-
33801 39806 44876 56418 58663
70418 87762 89216 89957 97635
4th Prize Rs.200/-
2350 3007 3321 4171 4233 5222 7362
8279 8300 8688
5th Prize Rs.100/-
2697 2959 3742 5054 7092 7428 8059
8555 9068 9792
6th Prize Rs.50/-
0098 1805 3313 5251 6814 8334 9396
0140 1883 3331 5425 6834 8488 9497
0171 2048 3428 5469 6999 8542 9647
0269 2199 3575 5598 7134 8610 9666
0360 2314 3783 5708 7249 8785 9674
0578 2335 3795 5877 7272 8829 9714
0682 2343 3833 5880 7385 8854 9749
0793 2577 4087 5889 7502 8922 9919
0929 2589 4204 5946 7507 8955 9938
0930 2772 4306 5953 7764 9012 9998
1021 2791 4519 5986 7788 9072
1429 2877 4624 6095 7802 9091
1446 2971 4843 6147 7962 9104
1604 3039 4925 6321 8109 9321
1700 3099 5062 6419 8211 9389

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 218291
2nd Prize Rs.7000/- 27104
3rd Prize Rs.3500/-
02692 11870 13016 24453 38990
51955 56105 61088 66212 72114
4th Prize Rs.200/-
0662 1423 2057 2359 4711 4752 4838
8013 9448 9937
5th Prize Rs.100/-
1236 1587 3232 4005 4306 5015 5027
7219 8830 9006
6th Prize Rs.50/-
0019 1885 3488 4882 6174 7208 8684
0040 1970 3896 4953 6198 7733 8822
0135 2080 3935 5287 6287 7771 8829
0427 2184 4041 5298 6293 7800 9085
0436 2460 4204 5438 6541 7816 9189
0479 2641 4408 5474 6593 7868 9190
0695 2908 4454 5542 6668 7870 9432
0756 2951 4522 5596 6683 7906 9463
0778 2984 4587 5604 6693 8201 9471
0795 3042 4636 5624 6795 8253 9921
0921 3128 4759 5780 6815 8254
0929 3360 4764 5844 7001 8296
1342 3430 4794 5935 7051 8456
1843 3440 4852 6061 7078 8488
1852 3444 4854 6087 7115 8653

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:05/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 346865
2nd Prize Rs.7000/- 34369
3rd Prize Rs.3500/-
02399 13138 38758 41052 46659
47091 55861 59356 72084 92546
4th Prize Rs.200/-
0243 3180 3300 3617 3991 4789 5002
7910 9685 9840
5th Prize Rs.100/-
3094 3831 3965 4068 6395 6689 7769
7933 8130 8754
6th Prize Rs.50/-
0141 1270 2895 4887 6612 8064 9295
0229 1352 3038 5029 6645 8177 9340
0519 1409 3103 5447 6646 8236 9427
0574 1567 3266 5532 6798 8333 9551
0630 1681 3331 5533 7176 8334 9623
0685 1733 3337 5766 7201 8366 9652
0849 1756 3679 5811 7246 8501 9847
0889 2086 3768 5906 7312 8508 9871
0907 2252 3953 5974 7357 8686 9886
0953 2397 3972 5977 7595 8740 9992
0964 2604 4004 5991 7665 8794
1061 2655 4047 6100 7873 9130
1106 2692 4289 6300 7882 9132
1204 2860 4390 6319 7997 9228
1209 2862 4402 6535 8002 9256

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 736291
2nd Prize Rs.7000/- 56860
3rd Prize Rs.3500/-
05267 20417 24772 32306 35248
47224 54999 67350 72116 89277
4th Prize Rs.200/-
0116 0507 2691 2960 4849 5021 5342
7806 9477 9867
5th Prize Rs.100/-
0111 0425 2393 4165 4547 4582 5271
6662 7079 9216
6th Prize Rs.50/-
0147 1474 2822 4679 5840 7673 9542
0149 1493 3328 4684 6014 7697 9641
0170 1561 3378 4763 6066 7731 9693
0280 1752 3560 4777 6182 7797 9750
0454 1756 3777 4934 6358 7809 9764
0616 1863 3987 4976 6569 7916 9828
0644 1924 4076 5003 6601 7993 9843
0662 2144 4109 5029 6623 8127 9910
0716 2231 4333 5176 6810 8461 9959
0803 2253 4406 5191 6883 8613 9995
1067 2591 4421 5270 6901 9075
1155 2593 4588 5273 7083 9136
1172 2729 4596 5767 7237 9192
1394 2804 4637 5769 7261 9302
1460 2811 4652 5830 7534 9342

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:05/06/24

SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 187826
2nd Prize Rs.7000/- 98816
3rd Prize Rs.3500/-
19838 21776 32366 43523 43925
54815 65918 76625 87234 98566
4th Prize Rs.200/-
0251 0417 0703 0892 1299 1476 4161
4493 6872 9831
5th Prize Rs.100/-
0114 0696 0891 2862 5578 6050 7529
8773 9484 9619
6th Prize Rs.50/-
0107 1955 3294 4138 5427 7818 9025
0352 2024 3332 4167 5451 7905 9102
0386 2095 3390 4295 5700 7922 9179
0434 2253 3403 4398 6314 8012 9194
0617 2403 3450 4460 6567 8185 9219
0647 2404 3556 4490 6629 8294 9458
0765 2605 3568 4654 6727 8465 9515
0874 2809 3634 4825 6863 8702 9676
0894 2942 3683 4896 6962 8764 9797
0956 2944 3701 5000 6964 8856 9809
0974 2955 3758 5091 6979 8881
1312 3075 3856 5109 6980 8920
1616 3151 4030 5167 7254 8957
1650 3241 4039 5188 7445 8975
1694 3272 4050 5221 7761 9010

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 475949
2nd Prize Rs.7000/- 64814
3rd Prize Rs.3500/-
18369 29238 31616 42663 53664
64558 75474 86622 97152 97703
4th Prize Rs.200/-
1830 2168 2183 3185 3625 4374 5692
6883 8207 8651
5th Prize Rs.100/-
0485 1153 2783 2849 3715 6969 7572
9145 9492 9852
6th Prize Rs.50/-
0053 1637 3264 4907 6407 7908 9352
0247 1882 3359 4982 6413 7959 9406
0309 1895 3455 5016 6688 8067 9461
0447 1994 3557 5144 6864 8082 9463
0584 2141 3653 5256 6917 8189 9484
0755 2202 3704 5298 6971 8250 9485
0827 2569 3866 5525 7054 8371 9571
1067 2594 3885 5773 7363 8378 9853
1158 2605 4011 5848 7365 8641 9930
1160 2650 4032 6073 7391 8839 9981
1164 2724 4256 6130 7397 8938
1183 2867 4353 6144 7586 9000
1210 2911 4443 6162 7696 9125
1285 3153 4655 6204 7843 9251
1480 3257 4895 6358 7891 9288

# వీధి కుక్కల స్వైరవిహారం!

>> ధర్మపురి క్షేత్రం దేవాలయంలో భిక్షాటన చేస్తుంటుంది. పాఠశాలకు సెలవులు కావడంతో సాత్విక్ రోజు తన నానమ్మ వెంట దేవాలయం వద్దకు వెళ్తుండేవాడు. కాగా మంగళవారం ఉదయం దేవమ్మ భిక్షాటన కోసం దేవాలయానికి వెళ్లగా, సాత్విక్ మాత్రం ఇంట్లోనే తండ్రితో ఉన్నాడు. ఉదయం టిఫిన్ చేసిన అనంతరం సాత్విక్ ఆడుకోవడానికి బయటకు వెళ్లగా, తండ్రి కూలిపని కోసం వెళ్లిపోయాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన దేవమ్మ తన మనుమడు సాత్విక్ కోసం వెదికినా ఆచూకీ లభించలేదు. కాగా బుధవారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో ధర్మపురి క్షేత్రం వెళ్లే దారిలో ఉన్న డంపింగ్ యార్డులో ఓ బాలుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.



వీధి కుక్కల దాడిలో మృతి చెందిన సాత్విక్ (ఫైల్)

సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు బాలుడి మృతదేహాన్ని పరిశీలించగా, కుక్కలు కొరికిన గాయాలను మృతదేహం మీద గుర్తించారు. స్థానికులు మృతదేహాన్ని వీరేశం కుమారుడు సాత్విక్‌గా గుర్తించారు. ఈమేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**డంపింగ్ యార్డు వద్ద ఆడుకునేందుకు వెళ్లి...**

ధర్మపురి దేవాలయంలో భిక్షాటనకు వెళ్లే తన నానమ్మ దేవమ్మతో కలిసి అదే దారిలో వెళ్లే సాత్విక్ అప్పుడప్పుడు డంపింగ్ యార్డు వద్ద పిల్లలతో ఆడుకునే వాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలోనే మంగళవారం ఆడుకునేందుకు బయటకు వెళ్లిన సాత్విక్ డంపింగ్ యార్డు వద్దకు వచ్చి ఉంటాడని భావిస్తున్నారు. సాయంత్రం 6 గంటల వరకు సాత్విక్ పిల్లలతో ఆడుకున్నట్లు గమనించామని స్థానికంగా చెత్త ఏరుకునే వారు తెలిపారు.

అనంతరం ఇంటికి వెళ్లే సమయంలో ఒంటరిగా ఉన్న బాలుడి మీద వీధి కుక్కలు దాడి చేసి ఉంటాయని, పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి కరిచి చంపి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. డంపింగ్ యార్డు సమీపంలో ఎప్పుడూ 100వరకు వీధి కుక్కలు తిరుగుతుంటాయని స్థానికులు తెలిపారు. వీధి కుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడు మృతిచెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

# కొత్త రూపుతో కెసిఆర్ కిట్?

>> మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందారనీ, దీనికోసం సుమారు రూ.1300 ప్రభుత్వం ఖర్చు చేసిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ పథకం బాగా ప్రాచుర్యం పొందడంతో ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య రికార్డు స్థాయిలో పెరగడంతో పాటు రాష్ట్రంలో మాతాశిశు మరణాల సంఖ్య సైతం భారీగా తగ్గింది. ఇదిలా ఉండగా, గత రెండు నెలలుగా రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో మదర్ అండ్ చైల్డ్ కిట్లు సరిగా అందించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా జిల్లాల వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు ఈ కిట్ల కొరతపై వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నధికారులకు తమ జిల్లాలో ఎన్ని కిట్లు అవసరం అనే దానిపై వివరాలు పంపినప్పటికీ సరైన విధంగా సరఫరా కావడం లేదని ఇందుకు డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా లేకపోవడమే కారణమని సమాచారం.

# పంట పొలాలకు సాగు కళ

>> ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. దీంతో వరి విత్తనాలకు సంబంధించి 16.50 లక్షల క్వింటాళ్లు, పత్తి విత్తనాలు 121 లక్షల ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. ఇక మొక్కజొన్న 48 వేల క్వింటాళ్లు అవసరం అవుతాయి. వీటితో పాటు ఆయిల్ పంట అయిన వేరుశనగ 23 వేల ఎకరాలు, నువ్వులు 500 ఎకరాలు, కుసుమలు 3,500 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేసింది. మరోపక్క వరి, మొక్కజొన్న, సోయాబీన్, మినుము కంది పంటలకు సబ్సిడీ ఇవ్వాలని గత కొంత కాలంగా రైతుల నుండి డిమాండ్ ఉంది.

# తెలంగాణలో నేటి నుంచి బడిబాట

>> చేపట్టాల్సి ఉంటుంది. 11న గ్రామసభ నిర్వహించి పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడం వంటి అంశాలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుంది. అ రోజు స్కూళ్లలో వెలకమింగ్ డే నిర్వహించనున్నారు. 13న ఫౌండేషన్ లిటరసీ ప్రోగ్రామ్,లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్,14న సామూహిక అక్షరాభ్యాసం 15న ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ డే అండ్ గర్ల్ ఎడ్యుకేషన్ డే, 18న డిజిటల్ క్లాసులు, ప్లాన్‌టేషన్ అవేర్‌నెస్ కల్పించనున్నారు. 19న స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.



రాయ్‌బరేలీ నుంచి రాహుల్, అమేథి నుంచి కిషోరీలాల్ ఎంపి ఎన్నిక పత్రాలను బుధవారం సోనియా, ప్రియాంకకు చూపుతున్న దృశ్యం

# బిఆర్ఎస్ ఓట్ల కుట్ర

>> గెలిస్తే... ఈ ఎన్నికల్లో 8 స్థానాలు గెలిచింది. బిజెపికి అసెంబ్లీ ఎన్నికల్లో 20శాతం ఓట్లు ఉండగా, ఈ లోకసభ ఎన్నికల్లో 35శాతానికి పెరిగాయని పేర్కొన్నారు.బిజెపిని గెలిపించేందుకు బిఆర్ఎస్ నాయకులు ఆత్మ బలిదానం చేసుకుని అవయవదానం చేశారని ఎద్దేవా చేశారు. బిజెపి గెలిచిన 8 స్థానాల్లో బిఆర్ఎస్ 7 సీట్లలో కోల్పోయిందని, బిఆర్ఎస్ నుంచి బలహీన అభ్యర్థులను బరిలోకి దింపి బిజెపి నేతల గెలుపు కోసం కెసిఆర్ కృషి చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు వచ్చిన ఓట్లలో 21 శాతం ఓట్లను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బదిలీ చేశారని ధ్వజమెత్తారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేటలో హరీష్ తమ ఓట్లను పూర్తిగా బిజెపికి బదిలీ చేశారని, రఘునందన్‌రావుకు ఓట్లను బదిలీ చేసి మెదక్ పార్లమెంట్ స్థానంలో బలహీన వర్గాల బిడ్డను ఓడించారని మండిపడ్డారు. సిద్దిపేటలో ఏ ఎన్నిక జరిగినా అత్యధిక మెజారిటీ వచ్చేదని, కానీ హరీశ్‌రావు ఈ ఎన్నికల్లో ఓట్లను బిజెపికి బదిలీ చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్‌కు 65వేల ఓట్లే వచ్చాయని, బిఆర్ఎస్‌కు 2500 ఓట్లు మాత్రమే ఎక్కువ వచ్చాయని, ఎప్పుడు లక్షకు తక్కువ మెజారిటీ వచ్చేది కాదన్నారు. వెంకట్‌రామ్‌రెడ్డిని నమ్మించి హరీశ్‌రావు మోసం చేసి మరీ కెసిఆర్ బిజెపిని గెలిపించారని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో సిరిసిల్ల,సిద్దిపేట,గజ్వేల్‌లోనే బిఆర్ఎస్‌కు లీడ్ వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 37.5శాతం ఓట్లు పొందిన బిఆర్ఎస్ ఈ ఎన్నికల్లో 16.5 శాతానికి పడిపోయిందని వివరించారు. 2023లో 13శాతం ఓట్లున్న బిజెపికి... ఈ ఎన్నికల్లో 35.5శాతంకు ఓట్లు పెరిగాయని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ఆత్మగౌరవాన్ని కెసిఆర్,కెటిఆర్,హరీష్‌లు బిజెపికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. పూర్తిగా ఓట్లను బదలాయించి కెసిఆర్ రాజకీయ ఆరాచకానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనంతట తానే అంతర్ధానం అయ్యి బిజెపికి కెసిఆర్ మద్దతుగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద కోపంతో బిజెపిని గెలిపించి బిఆర్ఎస్ అవయదానం చేసిందని వ్యాఖ్యానించారు.య కెసిఆర్ బిడ్డ బెయిల్ కోసమో... అక్రమ సంపాదన నుంచి బయట పడేందుకే బిజెపితో కలిసి పోయాడన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కూడా పాల్గొనకుండా ప్రజలను అవమానం చేశారన్నారు. మెదక్‌లో మాత్రమే బిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కిందని, చసూ చస్తూ బిజెపిని కెసిఆర్ గెలిపించారంటూ రేవంత్‌రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఫినిక్స్ కాదు, బూడిద అయ్యింది, ఆ బూడిద మీ అయ్యకు,బావకు పుయ్యి కెటిఆర్ అని మండిపడ్డారు. బిఆర్ఎస్ మళ్లీ పుట్టేది లేదన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలన్న బిఆర్ఎస్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారని వ్యాఖ్యానించారు.వంద రోజుల్లోనే మాపై ఆరోపణలు చేసిన బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. కుట్ర పూరితంగా వ్యవహరించిన బిఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరించారని వెల్లడించారు. ఇప్పటికైనా వ్యవహారశైలి మార్చుకోవాలని బిఆర్ఎస్‌కు సూచన చేస్తున్నా... హరీశ్... ఆత్మాహుతి దళాలుగా మారి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలనుకుంటే చివరికి కనుమరుగై కాలగర్భంలో కలిసిపోతారు. పార్టీ మనుగడకు,కుటుంబ స్వార్థం కోసం చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

ఇప్పటి వరకు 18 గంటలే పనిచేసాం... ఇక నుంచి మరో రెండు గంటలు ఎక్కువ పనిచేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.తాను జిల్లాకు ముఖ్యమంత్రిని కాదని రాష్ట్రానికి సిఎం అని, తన బాధ్యత రాష్ట్రానికి పరిమితమని రేవంత్ అన్నారు. రాష్ట్రంలో అన్ని స్థానాల గెలుపు,ఓటములకు పూర్తి బాధ్యత నాదేనని, తన జిల్లా మహబూబ్‌నగర్‌లో పార్టీ ఓటమికి కూడా తాను బాధ్యత వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు ఉగాది పచ్చడిలాంటివని, ఇందులో గెలుపు ఓటములు ఉన్నాయని పేర్కొన్నారు. కెసిఆర్ బిజెపితో బేరసారాలు చేస్తున్నాడని, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ఆత్మ ప్రబోధానుసారం వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ఒక రాజకీయ జూదగాడు, ఆయన ఉన్నంత కాలం కుట్రలు కుతంత్రాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. కెసిఆర్ అత్యంత అవినీతిపరుడు అన్న బిజెపి... బిఆర్ఎస్‌తో ఎలా జతకడుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. ఏపిలో ఏ ప్రభుత్వం ఏర్పడినా రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుంటాం. ఏపికి ప్రత్యేక హోదా హామీపై కాంగ్రెస్ కట్టుబడి ఉందని, ఈ విషయంలో తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ స్పష్టం చేశారన్నారు. రాముడి పేరుతో బిజెపి రాజకీయం చేసిందని, అందుకే ఆ పార్టీని రామయ్య దేవుడు కూడా క్షమించలేదని, అయోధ్య ఆలయం కొలువై ఉన్న ఫైజాబాద్‌లో బిజెపి ఓటమి దీనికి నిదర్శనమన్నారు. కేంద్రంలో బిజెపి ఏక వ్యక్తి పేరుతో ఎన్నికలకు వెళ్లిందని, మోడీ గ్యారంటీ పేరుతో బిజెపి నేతలు ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లారని,ఇంతకు ముందు బిజెపి 303 ఎంపీ సీట్లు ఉండగా, ఇప్పుడు 243కి పడిపోయిందని వ్యాఖ్యానించారు. మోదీ గ్యారంటీకి వారంటీ చెల్లిపోయిందని ప్రజలు తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. దేశ ప్రజలు మోదీని తిరస్కరించారు. తక్షణమే మోడీ ప్రధాని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల తిరస్కరణకు గురైన మోడీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదు. విలువలు కలిగిన నాయకుడిగా హుందాగా తప్పుకుంటే మోడీకి గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా బిజెపి అప్రజాస్వామిక తీరును మార్చుకోవాలని సూచించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజాస్వామికవాదులను ఏకం చేశారని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 06-06-2024, గురువారం, శ్రీ క్రోధి నామ సంవత్సరం, వైశాఖమాసం, ఉత్తరాయనం, వసంత ఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య సా.6.08,
రోహిణి రా.8.16,
వర్జ్యం ము.12.36-2.08,
2) రా.1.44-3.18,
దు.ఉ.10.03-10.55,
2) మ.3.18-4.10
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఆకస్మిక ధనలబ్ధి పొందుతారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**మిథునం:** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** శ్రమాధిక్యం పనులలో తొందరపాటు వద్దు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**సింహం:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

**కన్య :** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కార మవుతాయి. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు వింటారు.

**తుల :** నూతన మిత్రుల పరిచయమై సహాయం అందిస్తారు. వాహన యోగం, ఉద్యోగ, విలువైన వస్తువులు, ఆభరణాలు కొంటారు.

**వృశ్చికం:** దూరప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు.

**ధనుస్సు:** తీర్థయాత్రలు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందు తారు.ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** నూతన కార్యక్రమాలలో చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. మిత్రుల సహాయంతో ముఖ్యమైన పనులలో సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం :** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఇతరుల విషయాలలో జోక్యం వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చెల్లని బిజెపి

>> తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, టిఆర్ బాలు, జార్ఖండ్ సీఎం చంపైసోరెన్; కల్పనాసోరెన్, శరద్‌పవార్;సుప్రియా సూలే, సమాజ్‌వాదిపార్టీనుంచి అఖిలేష్‌యాదవ్; రామ్‌గోపాల్ యాదవ్‌లు హాజరయ్యారు. వారితోపాటే టిఎంసినుంచి అభిషేక్ బెనర్జీ, ఆర్జేడినుంచి తేజస్వి యాదవ్,థాకరే శివసేననుంచి సంజయ్‌రౌత్; అరవింద్ సావంత్; జెకెఎన్సీనుంచి ఒమర్ అబ్దుల్లా, సీపిఎం నుంచి సీతారామ్‌ఏచూరి, సిపిఐ నుంచి డిరాజా, ఆప్‌నుంచి సంజయ్‌సింగ్; రాఘవ్‌ఛడ్డా, ఆర్ఎస్‌పినుంచి ఎన్‌కే ప్రేమ్‌చంద్రన్‌లు సమావేశంలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించారు.

# కేంద్ర మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేయడం లేదు

## ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తా

### మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ

**హైదరాబాద్,నజూన్ 5 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి పదవి కోసం లాబీయింగ్ చేయడం లేదని, పార్టీ ఏ బాధ్యత అప్పగించినా పనిచేస్తానని మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రిఫరెండం అని అన్నారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు. ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. ప్రధాని మోడి రాజీనామా చేసి తప్పుకోవడం కాదు, మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి పాలైనందుకు సిఎం పదవి నుంచి రేవంత్ వైదొలగాలన్నారు. బిఆర్ఎస్ ఆత్మబలిదానం చేసుకుని బిజెపిని గెలిపించిందని రేవంత్ తప్పుడు ప్రచారం చేశారన్నారు. మహబూబ్‌నగర్‌లో ఓడిపోతే అభివృద్ధి జరగదన్నారు. అక్కడ ఆయనే అభ్యర్థిలా వ్యవహరించారు. కొందరు నేతలు కర్నాటక నుంచి వచ్చిన వారితో డబ్బులు పంచారన్నారు. రాష్ట్రంలో బిజెపికి 10 సీట్లు వస్తాయని అంచనా వేశాం. కానీ ఎనిమిదికే పరిమితం అయ్యాయన్నారు. లోకసభ ఎన్నికల్లో ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి మోడి అభివృద్ధి నినాదం వెళ్లిందన్నారు. బిజెపిని అడ్డుకునేందుకు రిజర్వేషన్‌లు తీసేస్తారంటూ తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేంద్రంలో ఇక్కడి ప్రభుత్వం స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు.

## మేడిగడ్డ భూభౌతిక స్థితి అధ్యయనం కోసం

# మట్టి నమూనాలు సేకరణ

### సెంట్రల్ సాయిల్, మెటీరియల్ పరిశోధన కేంద్రం నిపుణుల సందర్శన

**హైదరాబాద్,జూన్5,ప్రభాతవార్త:** గోదావరి నదిలోయల్లో గోన్యాల సెడి మెంటరీ నిక్షేపాలతో కూడి భూభౌతిక స్థితి కలిగిన ప్రాంతంలో సాండ్ బాయిలింగ్ జరిగి మేడిగడ్డ బ్యారేజి కోసం రూపొందించిన సెకాంట్‌పైలింగ్ పునాదులు లీకేజి కావడం సెంట్రల్‌సాయిల్ మెటీరియల్ పరిశోధన కేంద్రం నిపుణులు కూడా ఆశ్చర్యం వ్యక్తంచేశారు. జయశంకర్ జిల్లా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో కీలకమైన మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటును అధ్యయనం చేయడానికి బుధవారం సెంట్రల్‌సాయిల్, మెటీరియల్ పరిశోధన కేంద్రం సందర్శించారు. సాంకేతిక నిపుణుల బృందం భూమిపొరల్లో నీటి నిల్వకారణంగా సంభవించే మార్పుల కారణంగా పునాదులు కుంగి పడే ఆస్కారం లేదని అయినా పూర్తిగా అధ్యయనం చేస్తేకాని వివరాలు తెలుస్తాయని భావించిన నిపుణులు కుంగిన పియర్స్ వద్ద 25ఫీట్లమేరకు తవ్వి మట్టిని సేకరించారు. అదే విధంగా బ్యారేజి మిగితా భాగంలో కూడా ఏలాంటి నష్టం జరగని ధృడంగా వున్న పియర్స్ వద్ద కూడా మట్టి నమూనాలు తీశారు. కేంద్ర మట్టి,పదార్థం పరిశోధన కేంద్రం న్యూఢిల్లీ అధికారులు మేడిగడ్డకు ఉపయోగించిన కాంక్రీట్‌ను కూడా ల్యాబ్‌కు తరలించారు. ఏడవబ్లాక్‌లోని 20వ పియర్ వద్ద అప్రాన్ వద్ద నీటి త్వరణం అనుగుణంగా డిజైన్, నీటి ప్రవాహాల నిర్వహణ వంటివి కూడా ప్రాజెక్టు అధికారులను అడిగి వారు తెలుసుకున్నారు. బ్యారేజిలో వేరింగ్‌కోట్స్,సిసి అప్రాన్స్, స్టోన్ అప్రాన్‌లాన్చ్‌డ్ అప్రాన్ల క్లస్టర్ పనులకు సంబంధించిన వివరాలు వాటి కోసం ఉపయోగించిన మెటీరియల్ నమూ నాలుకూడా సేకరించారు. జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ(ఎన్‌డిఎస్ఏ) సూచనమేరకు ఏ పరీక్షలు నిర్వహించాలో వాటికి అనుగుణంగా సమాచారం, మెటీరియల్, మట్టిని సేకరించడంతోపాటు స్థానికం గా అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో కూడా ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర మట్టి,పదార్థ పరిశోధన కేంద్రం (సిఎస్ ఎంఆర్ఎస్) మేడిగడ్డ బ్యారేజి వద్ద ప్రత్యక్షంగా చూశారు. 12,13 పియర్స్‌వద్ద 25ఫీట్ల మేరకు డ్రిల్ చేసి భూభౌతిక స్థితిపై సాంకేతిక నిపుణులు పరీక్షలు చేస్తున్నారు.

## రాజకీయాల్లో హత్యలుండవు.. ఆత్మహత్యలే!

### బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ 'ఎక్స్'వేదికలో ట్వీట్

**హైదరాబాద్, జూన్5,ప్రభాతవార్త:** రాజకీయాల్లో హత్యలుండవు ఆత్మహత్యలే ఉంటాయని కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకొని 'ఎక్స్'వేదికపై ట్వీట్ చేసింది. ట్వీట్ కోసం బాహుబలి సినిమాలో కట్టప్ప వెనకనుంచి బాహుబలిని పొడిచే సన్నివేశాన్ని వాడుకున్నారు. కట్టప్పను బిజెపిగా, బిఆర్ ఎస్‌ను బాహుబలిగా సూచించారు. కాంగ్రెస్ ట్వీట్‌లో పెట్టిన ఈ పోస్టు గ్ ఆసక్తిగా మారడమే కాకుండా సన్నివేశానికి కింద రాసిన వ్యాఖ్య కు అసలు పొంతన కుదర లేదని కూడా విమర్శలు కూడా వెల్లువెత్తున్నాయి. ముఖ్య మంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్‌పార్టీ తనకు తానే ఆత్మబ లిదానం చేసుకొని బిజెపికి ఓట్లు వేయించిందని ఆరోపణలు చేయడంతో కాంగ్రెస్‌పార్టీ ఈ విధమైన విమర్శతో ముందుకు వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గత మూడు నెలలుగా తెలంగాణలోని ప్రధానపార్టీలు సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలతో ,వ్యంగాస్త్రాలతో దుమ్మెత్తిపోసుకున్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి ఒకరినొకరు విమర్శిం చుకొని ప్రజలకు వినోదం పంచిపెట్టారు. మంగళవారం ఫలితాలు వెలవడిన తరువాత ఒక్క సీటు కూడా దక్కక పోవడంతో ఘోరపరాభవంకు గురైన బిఆర్ఎస్‌ను ఇటు కాంగ్రెస్ అటు బిజెపి లక్ష్యం చేసుకున్నాయి.

## కేజ్రీవాల్‌కు సిబిఐ కోర్టులో చుక్కెదురు

# మధ్యంతర బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు)లో చుక్కెదురయ్యింది. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వైద్య పరీక్షల కోసం వారం రోజులపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి జవేజ బుధవారం డిస్మిస్ చేశారు.అయితే కేజ్రీవాల్‌కు నిబంధనలకు అనుగుణంగా, జైలు మాన్యువల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని తీహార్ జైలు అధికారులను న్యాయమూర్తి ఆదేశించారు. ఇదే సమయంలో జూన్ 19వ తేదీ వరకు కేజ్రీవాల్ కస్టడీని న్యాయమూర్తి పొడిగించారు. దీనిపై తదుపరి విచారణను ఈ నెల ఏడవ తేదీకి వాయిదా వేశారు.

# నా ఎత్తు ఎంతో నాకు తెలుసు

### తమిళనాడు సీఎం స్టాలిన్ వ్యూహాత్మక స్పందన



**చెన్నై, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య విజయాలు సొంతంచేసుకున్న ఇండియా కూటమికి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం వస్తే ప్రధాని రేసులో మీరుంటారా అన్న ప్రశ్నలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వ్యూహాత్మకంగా స్పందించారు. ఒకప్పుడు తన తండ్రి కరుణానిధిప్రయోగించిన ప్రముఖ డైలాగ్‌నుప్రస్తావిస్తూ నా ఎత్తు ఎంతో నాకు తెలుసు ఈ విషయాన్ని ఇప్పటికే చాలాసార్లు చెప్పానని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ గత ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలో మా కూటమికి 39స్థానాలు వచ్చాయని, ఈ ఎన్నికలో మొత్తం 40కి 40 స్థానాలు సాధించామని, ఈ విజయం నా తండ్రి కరుణానిధికి అంకి తమిస్తున్నట్లు చెప్పారు.గతంలో కరుణానిధి ఎత్తు వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో సంచలనం కలిగించాయి. సుదీర్ఘ అనుభవం ఉన్ననేతగా ఆయన 13 సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. కానీ కేంద్రంలో పాలన జోలికి వెళ్ల కుండా రాష్ట్ర రాజకీయాలకే పరిమితం అయ్యారు. అయితే 1997లో దేవెగౌడ ప్రభుత్వం పడిపోయాక కేంద్రంలోప్రభుత్వం ఏర్పాటుచేసే ఆఫర్ కరుణానిధికి వచ్చిందట. ఇందుకోసం నేషనల్‌ఫ్రంట్‌లోని కొందరునేతలు ఆయ న్ను సంప్రదించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే నా ఎ త్తు ఎంతో నాకు తెలుసు అంటూ కరుణానిధి నాటి ఆఫర్‌ను తిరస్కరించారని ప్రముఖంగా వార్తలు వెలువడ్డాయి.ఇపుడు మీడియా సంధించినప్రశ్నలకు స్టాలిన్‌కూడా అదే జవాబు ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు.

# అవమానాలు ఎదురైనా దృఢంగా నిలిచావ్!

## రాహుల్‌ను అభినందిస్తూ ప్రియాంక ఎమోషనల్ పోస్ట్

**న్యూఢిల్లీ, జూన్ 5:** లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పాయి. బిజెపి నినదించిన అబ్‌కీబార్ చార్‌సౌ పార్ నినాదం కూడా ఆచరణకు రాలేదు. ఎన్డీయే కూటమి కేవలం 300స్థానాలలోపే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఎన్నికల్లో ఎన్డీయేకి ఇండియా కూటమి గట్టిపోటీ ఇచ్చింది. అనూహ్యంగా 234 సీట్లను కైవసం చేసుకుంది. ఈనేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై ప్రియాంక గాంధీ సంతోషం వ్యక్తంచేసారు. రాహుల్‌గాంధీని కొనియాడుతూ తన ఎక్స్ వేదికగా ఉద్వేగ భరితమైన పోస్టుచేసారు. వారు నిన్ను ఎంతగానో అవమా నించినా అవహేళన చేసినా ఏంచేసినా సరే ధృఢంగా నిలిచావ్. అవరోధాలు ఎదురైనపుడు కూడా వెనక్కి తగ్గలేదు. నీ నమ్మకాన్ని ఎంతగా అవమా నించినా విశ్వాసాన్ని కోల్పోలేదు. నీపై ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా సత్యం కోసం నీ పోరాటాన్ని ఆపలేదు. ప్రతిరోజూ నీపై కోపం ద్వేషం పంచినా దాన్ని దరిచేర నీయలేదు. ప్రేమ, దయతో నిజంకోసం పోరాడావు. ఇది వాళ్లందరికీ ఇపుడు అర్థం అవుతుంది. నువ్వుమాలో అందరికంటే ధైర్యవంతుడివని మాకు తెలుసు. నీకు సోదరిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను అంటూ ఉద్వేగంగా పోస్టుచేసారు. ప్రస్తుతం ప్రియాంక చేసిన ట్వీట్ కాంగ్రెస్ వర్గాలను కట్టిపడేసింది. కాంగ్రెస్ శ్రేణుల్లోకూడా అనేకమంది ఈ ట్వీట్‌ను రీట్వీట్‌చేసారు. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా శ్రమించింది. ప్రియాంక రాహుల్‌లు స్టార్ క్యాంపెయినర్లుగా వ్యవహరించి బిజెపి ఆశలకు గండికొట్టారు. భారత్‌జోడోయాత్రతో రాహుల్‌కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని తెచ్చారు. ప్రియాంక తన ప్రసంగాలతో ఆకర్షించారు.




భావోద్వేగ ప్రసంగాలతో కాంగ్రెస్ విజయంలో కీలకపాత్రపోషించారు. వీరి ప్రచారానికి తోడు పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వ్యూహాలు కూడా ఫలించాయి. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో భారీగా పుంజుకుంది. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తల్లకిందులుచేస్తూ ఎన్డీయేకు ఇండియా కూటమి గట్టిపోటీ ఇచ్చింది. గత ఎన్నికల్లో 52స్థానాలకే పరిమితం అయినకాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 99 స్థానాలుదక్కించుకోగలిగింది. గతంతో పోలిస్తే 47 స్థానాలు ఎక్కువ రాబ ట్టింది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న అమేథిలో ఈసారి తమ కుటుంబ విధే యుడు కిశోరిలాల్ శర్మను పోటీకి దింపి ఆయన విజయంకోసం శ్రమించారు. కేంద్రమంత్రి స్మృతి ఇరానిని ఓడించి 2019లో రాహుల్ ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం..

# సిసోడియాకు సుప్రీం కోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి 15 నెలలుగా తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. ఈ మేరకు సుప్రీం ధర్మాసనం మంగళవారం తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఈడీ, సిబిఐ తనపై నమోదు చేసిన కే సులకు సంబంధించి వెంటనే బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై మంగళవారం విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం సిసోడియా మనీలాండరింగ్‌తో పాటు అవినీతికి పాల్పడినట్లు ఈడీ, సిబిఐ కేసులు నమోదు చేసిందని, ఈ కేసుల్లో ఈడీ, సిబిఐలు తుది విచారణ చేసిన తరువాత, చార్జిషీట్‌ల దాఖలు అనంతరం బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. మరోవైపు సిసోడియాపై నమోదు చేసిన అభియోగాలపై జూలై మూడవ తేదీలోగా ఈడీ, సిబిఐలు ఛార్జిషీట్ దాఖలు చేయడంతోపాటు ప్రాసిక్యూషన్ పూర్తి చేయడం జరుగుతుందని ఈడీ, సిబిఐల తరపున హాజరైన సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు తెలిపారు. అయితే దీనిపై సిసోడియా తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అభ్యంతరం చెబుతూ తన క్లయింట్ 15 నెలలుగా జైల్లో వున్నా ఈడీ, సిబిఐలు ఇప్పటి వరకు ఛార్జిషీట్‌లు దాఖలు చేయలేదని, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై దర్యాప్తు సంస్థలు సమాధానం తెలపాలని కోరారు. ఈ కారణంగానే సిసోడియాపై నమోదైన కేసుల్లో ఒక్కదానిపైనా ఇంకా విచారణ మొదలు కాలేదని, ఇదంతా కావాలనే జరుగుతుందని, ఈ నేపథ్యంలో తన క్లయింట్‌కు వెంటనే బెయిల్ ఇవ్వాలని సింఘ్వీ కోరారు. అయితే దీనిపై సుప్రీం కోర్టు స్పందిస్తూ దర్యాప్తు సంస్థలు తమ అభిప్రాయాలు తెలిపిన తరువాత ఈ కేసులో విచారణ తరువాత చూస్తామని పేర్కొంది.

# ఉద్దండులను మట్టికరిపించిన యువ నేతలు



**లక్నో, జూన్5:** లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చాయి. అధికార బిజెపి కూటమి అతి కష్టం మీద మెజారిటీ మార్క్ చేరింది. బిజెపి ధీమా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62 సీట్లు సాధించింది. ఈసారి మాత్రం 33 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. సమాజ్‌వాది పార్టీ బిజెపికి గట్టి పోటీ ఇచ్చింది. సింగిల్‌గా 37 సీట్లను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ ఆరు సీట్లను గెలుచుకుంది. ఎస్పీ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు ఎంపిల వయసు 30ఏళ్ల లోపే ఉంది. వీరంతా ప్రతిష్టాత్మక వర్సిటీల్లో చదువుతున్నవారే. ఉద్దండ నేతలను ఓడించి పార్లమెంట్‌లో అడుగిడబో తున్నారు. పుష్పేంద్ర సరోజ్ వయసు 25ఏళ్లు మాత్రమే. ఇతని తండ్రి ఇంద్రజిత్ సరోజ్ ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లండన్ క్వీన్ మేరీ వర్సిటీలో అకౌంటింగ్, మేనే జ్‌మెంట్ డిగ్రీ చేశారు. యూపిలో గల కౌశంబి లోక్‌సభ నుంచి పుష్పేంద్ర సరోజ్ పోటీ చేశారు. రెండుసార్లు ఎంపిగా గెలిచిన బిజెపి అభ్యర్థి వినోద్ సొంకర్‌ను మట్టి కరిపించారు. పుష్పేంద్రకు లక్ష మెజారిటీ పైగా వచ్చింది. తన నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారిస్తానని పుష్పేంద్ర చెబుతున్నారు. ఇక్రా హసన్ కైరానా లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగారు. ఈమె వయసు 27 ఏళ్లు. 69వేల ఓట్లతో విజయం సాధించారు. ఈమె కూడా యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లో ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్, ఇంటర్నేషనల్ లాపై పిజి పూర్తి చేశారు. తన నియోజకవర్గంలో గల మహిళల సమస్యలపై ఫోకస్ చేస్తానని ఇక్రా హసన్ చెబుతున్నారు. ప్రియ సరోజ్‌కు రాజకీయ నేపథ్యం ఉంది.

# వాయనాడా! రాయ్‌బరేలికా!

## రాహుల్ గాంధీ మొగ్గుఎటు?

## బరిలోకి ప్రియాంక దిగే అవకాశం

**రాయ్‌బరేలి, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో రెండు నియోజకవర్గాలనుంచి పోటీచేసిన ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ రెండుచోట్లకూడా భారీ మెజార్టీని సొంతంచేసుకున్నారు. కేరళపరిదిలోని వాయనాడులో సిట్టింగ్ ఎంపిగా అక్కడ పోటీచేసి భారీ మెజార్టీ సాధించారు. ఈసారి 3.64 లక్షలకుపైగా భారీ ఆధిక్యంతో గెలిచారు. అదేవిధంగా వాయనాడు ఎన్నికలు పూర్తయిన తర్వాత రాయ్‌బరేలిలోనామినేషన్ దాఖలుచేసిన రాహుల్‌గాంధీ అక్కడ కూడా గాంధీ కుటుంబ వారసత్వాన్ని కొనసాగించారు. 3.90 లక్షలపైచిలుకు మెజార్టీతో గెలిచారు. ఈక్రమంలో ఆయన ఏస్థానంలోకొనసాగుతారన్నది ఇపుడు చర్చనీయాంశంగా మారింది తన కుటుంబ వారసత్వంగా వచ్చిన రాయ్‌బరేలిలో కొనసాగుతారా లేక తననుఅమిత ప్రేమానురాగాలతో చూసుకున్న వాయనాడులోనే కొన సాగుతారా అన్నది అంతుబట్టకుండా ఉంది. అయితే ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. బిజెపి, వామపక్ష పార్టీలు బలమైనఅభ్యర్థులనురంగంలోకి దించాయి. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె. సురేంద్రన్, సిపిఐనుంచి రాజా సతీమణి అన్నీరాజాను పోటీకి దించారు. నియోజకవర్గం పట్టించుకోడంలేదని రాహుల్‌పై విమర్శలు చేసినా ఓటర్లు బేఖాతరుచేసారు. గెలిస్తే రాయ్‌బరేలికి వెళ్లిపోతారని కూడా ప్రచారంచేసారు. అయినా కూడా ఓటర్లు రాహుల్‌కే పట్టం కట్టారు. ఈనేపథ్యంలో రాయ్‌బరేలినుంచి గెలిచినప్పటికీ ఈసారి ఆ నియోజకవర్గం వదులుకుంటారన్న అంచనాలున్నాయి. ఇదే నియోజకవర్గంనుంచి ప్రియాంక గాంధీ వాద్రాను పోటీకి దించే ప్రయత్నాలుచేయవచ్చని తెలుస్తోంది. ముందే అమేథి, రాయ్‌బరేలిల్లో ఒకనియోజకవర్గంనుంచి పోటీచేయించాలని భావించినా రాహుల్ దేశవ్యాప్తప్రచారంలోఉన్నందున రాయ్‌బరేలి, అమేథి బాధ్యతలతోపాటు ఉత్తరభారత్‌లోని ప్రచార బాధ్యతలు ఉన్నందున ప్రియాంకను పోటీకి సుముఖత చూపించలేదు. ఇపుడు రాయ్‌బరేలి కనుక రాహుల్ వదిలేస్తే ఇదే నియోజకవర్గంనుంచి ప్రియాంకపోటీచేయవచ్చన్న ప్రచారం భారీ ఎత్తున సాగుతోంది. పైగా రాయ్‌బరేలినుంచే తన తాత ఫిరోజ్‌గాంధీ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీతోపాటు తన తల్లిసోనియా కూడా ప్రాతినిధ్యం వహించిన గాంధీ కుటుంబానికి పెట్టనికోటగా ఉన్న రాయ్‌బరేలిని వదులుకో కూడదన్న లక్ష్యంతోనే ఇపుడు ప్రియాంకను ఇక్కడినుంచి పోటీకి దించుతారన్న అంచనాలు ఇపుడు కాంగ్రెస్‌రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఇందుకోసమే సార్వత్రిక ఎన్నికల్లో ప్రియాంకను వేరొక స్థానంనుంచి పోటీకి దించలేదని, పైగా ప్రచార బాధ్యతలు కూడా ఎక్కువ ఉండటంతో ఆమెను ప్రత్యక్ష ఎన్నికలబరినుంచి మినహాయించినట్లు తెలుస్తోంది. ఇపుడు రాయ్‌బరేలిని రాహుల్ వదులుకుంటే ఇదే స్థానం నుంచి కచ్చితంగా ప్రియాంకను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దించుతుందన్న సమాచారం పార్టీలో తీవ్రచర్చకు దారితీసింది.

# నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు చిక్కిన ఒడిశా గంజాయి స్మగ్లర్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఒడిషాకు చెందిన ఓ గంజాయి స్మగ్లర్ 22 కిలోల నాణ్యమైన గంజాయితో హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పో లీసులకు సికింద్రాబాద్ వద్ద పట్టుబడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. ఒడిషాలోని గజపతిజిల్లాకు చెందిన కురేషు పైకా (31) ఒడిషాలో తనకు తెలిసిన మరో స్మగ్లర్‌నుంచి 22 కిలోల గంజాయిని ఖరీదు చేసి దానిని హైదరాబాద్‌లో తనకు తెలిసిన వ్యక్తికి అమ్మేందుకు మూడు రోజుల క్రితం వచ్చాడు. మంగళవారంసాయంత్రం ఇతను సికింద్రాబాద్‌లోని క్లాక్ టవర్ వద్ద 22 కిలోల గంజాయితో వున్న బ్యాగుతో వుండగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి పైకాను పట్టుకున్నారు. ఈ సందర్భంగా అతని వద్ద ఐదున్నర లక్షలరూపాయల విలువచేసే 22కిలోల గంజాయితో పాటు ఒక సెల్‌ఫోన్ పట్టుబడింది.పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం మార్కెట్ పోలీసులకు అప్పగించారు. కాగా గంజాయి స్మగ్లర్ల గురించి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని డిసిపి రష్మీ పెరుమాళ్ ఆయా ప్రాంతాల ప్రజలను కోరారు.

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నేపాలీ వాహనాల దొంగ

కాగా మరో ఘటనలో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ద్విచక్ర వాహనాల దొంగ చిక్కాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. నేపాల్‌కు చెందిన బిషుకర్మ అమర్ సింగ్ (28) చాలా కాలం క్రితం పొట్టకూటి కోసం హైదరాబాద్‌కు వలసవచ్చి అడ్డగుట్టలో వుండసాగాడు. అయితే మద్యం సేవించడంతోపాటు పలు చెడు వ్యసనాలకు బానిసగా మారిన ఇతను 2017 నుంచి దొంగగా మారాడు. ఆయా ప్రాంతాలలో రోడ్డు పక్కన పార్కింగ్ చేసి వున్న ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటిని తక్కువ ధరకు తనకు తెలిసిన వారికి అమ్ముతూ అలా వచ్చిన డబ్బులతో జల్సాచేసేవాడు. ఈ క్రమంలో ఇతను పలుమార్లు అరెస్టయి జైలుకు కూడా వెళ్లాడు.తాజాగా ఇతనిపై ఆరు చోరీ కేసులు నమోదయ్యాయి.ఇతన్ని మంగళవారంచిక్కడపల్లిలో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేసి ఆరుకేసుల్లో నాలుగు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. ఈ వాహనాలు చిక్కడపల్లి, మార్కెట్, మేడిపల్లి, నేరెడ్‌మెట్‌లలో చోరీ చేసినట్లుగా తేలింది.కాగా నిందితుడిని అతని వద్దలభ్యమైన నాలుగు ద్విచక్ర వాహనాలను తదుపరి విచారణ నిమిత్తం చిక్కడపల్లి పోలీసులకు అప్పగించారు.

# తెలంగాణాలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే

## హామీలు అమలు చేసేంత వరకు కాంగ్రెస్ సర్కారుపై ఒత్తిడి తెస్తాం: బిజెపి ఎంపి ఈటల రాజేందర్



బుధవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**హైదరాబాద్,నజూన్ 5ప్రభాతవార్త:** తెలంగాణలో అధికార కాంగ్రెస్‌కు బిజెపినే ప్రత్యామ్నాయం అని ఓటర్లు తీర్పు ఇచ్చారని బిజెపి ఎంపిగా గెలుపొందిన ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ లోకసభ ఎన్నికల్లో యావత్ తెలంగాణ ప్రజానీకం అంతా మోడి మూడోసారి ప్రధాని కావాలని బిజెపికి ఓటు వేశారన్నారు. బిజెపి అభ్యర్థులను నిండు మనస్సుతో ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోకసభ ఎన్నికల్లో బిజెపి ఓటు బ్యాంకు 35శాతం పెరిగిందన్నారు. మల్కాజిగిరి నా సీటు, మహబూబ్‌నగర్ నా సొంత నియోజకవర్గం అన్ని విర్రవీగిన రేవంత్‌రెడ్డికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర సహాయసహకారాలను తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరిస్తే వెంట పడి పనిచేయిస్తామన్నారు. నెహ్రూ తరువాత మోడి మూడోసారి ప్రధాని కాబోతున్న నేతగా చరిత్రలో నిలిచి పోతారన్నారు. ఖమ్మం, మహబూబాబాద్‌లో తప్ప అన్ని చోట్ల రెండో స్థానంలో ఉన్నామన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు ఉంటే మల్కాజిగిరి, మహబూబ్‌నగర్‌లో ఎందుకు గెలవలేదో రేవంత్‌రెడ్డి చెప్పాలన్నారు. చంద్రబాబు, నితీష్‌ను కలుస్తామని అర్థం లేదని మాటలు మాట్లాడుతున్నారన్నారు. కేంద్రంలో ఐదళ్ల సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుం దన్నారు. తెలంగాణలో పేదవాడికి సొంత ఇల్లు కట్టించడం మా బాధ్యత అన్నారు. రాష్ట్రంలో విజయం సాధించిన ఎనిమిది మంది బిజెపి ఎంపిలు అపార అనుభవం కలిగిన వ్యక్తులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర సహాయ సహకారాలను తీసుకుంటామన్నారు. హామీలు అమలుచేసేంత వరకు కాంగ్రెస్ సర్కారుపైగా ఒత్తిడి తెస్తామన్నారు.

మా ప్రాధాన్యత పేదలకు ఇల్లు ఇప్పించడం, గ్రామీణ రోడ్లు, నేషనల్ హైవేలు పూర్తిచే యడం, కొత్తవి తేవడం, పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇప్పించడం, మౌలిక వసతులు ఏర్పాటు, స్మార్ట్ సిటీ, అమృత్ నగరాల కింద నిధులు తీసుకువస్తామన్నారు. మేము సంకు చితంగా ఉంటామని ఎవరికి పేరు వచ్చినా ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఎల్పి నేత మహేశ్వర్‌రెడ్డి, ఎంఎల్‌ఏ హరీష్, మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, శేఖర్ జీ, ఓఎస్ రెడ్డి, సామరంగారెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, అందె బాబన్న, నారాయణరెడ్డి, సుధాకర్‌గాండే తదితర పాల్గొన్నారు.

# ఎస్సీ యువతకు ఉద్యోగ, ఉపాధి శిక్షణ

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధి కల్పించే నిమిత్తం ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకు గాను తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఫర్ సర్వీస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనుంది. మూడు నెలల వ్యవధితో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, మెడికల్‌న ల్యాబ్ టెక్నీషియన్ డొమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులతో పాటు, నాలుగు నెలల కాలానికి డయాలసిస్ టెక్నీషియన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. 18 నుండి 35 ఏళ్ల ఎస్సీకి చెందిన ఎస్ఎస్‌సీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# పోలీసు శాఖలో ఫోన్ ట్యాపింగ్ దుమారం

## హైకోర్టులో కౌంటర్ దాఖలుకు సన్నాహాలు

## న్యాయ నిపుణులతో చర్చలు

### కేంద్రం తరపున టెలికాంశాఖ కౌంటర్ దాఖలు?

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెను దుమారం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టు సుమోటోగా విచారణ చేబట్టి దీనిపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేయడంతో ఈ విషయమై పూర్తి వివరాలు ఇచ్చేందుకు పోలీసు శాఖ సమాయత్తమవుతోంది. దీనిపై ఎలా ముందుకు సాగాలనే దానిపై పోలీసు ఉన్నతాధికారులు న్యాయ నిపుణులతో చర్చలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రం కూడా ఫోన్ ట్యాపింగ్‌పై నివేదిక ఇవ్వాల్సి వుండడంతో టెలికాం శాఖ దీనిపై సన్నాహాలు చేబట్టిందని తెలిసింది. రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపి, పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపిన ఎస్ఐబి ఫోన్ ట్యాపింగ్‌ను హైకోర్టు తీవ్రంగా పరిగణించడం, దీనిపై కౌంటర్ దాఖ లు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించడంతో దీనిపై ఎలా ముందుకు సాగాలనే దానిపై రాష్ట్రం తరపున పోలీసు శాఖ, కేంద్రం తరపున టెలికాం శాఖ స న్నాహాలు చేబట్టినట్టు తెలిసింది. మంగళవారం నాడు ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం విచారణ చేబట్టి దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రంతో పాటు రాష్ట్రాన్ని ఆదేశించడం తెలిసిందే. మామూలుగా అయితే ఏదైనా ఒక అంశంపై హైకోర్టు స్పందించి నివేదిక కోరితే సంబంధిత శాఖల తరపున అడ్వకేట్ జనరల్ లేదా ప్రభుత్వం తరపున వాదించే సీనియర్ న్యాయవాదులు అన్ని వివరాలను తెలుపుతూ వాదనలు వినిపిస్తారు. కానీ ఫోన్ ట్యాపింగ్ అంశం దీనికి పూర్తిగా భిన్నమైనది కావడంతో దీనిపై సర్కారు అన్ని కోణాల్లో ఆచీతూచీ వ్యవహరించాల్సిన అవసరం వుందని నిపుణులు చెబుతున్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో వెలుగుచూసిన వివరాల లో నిందితులుగా వున్న వారు పోలీసు శాఖలో విశ్రాంత ఐజి స్థాయి నుంచి ఎస్‌పి వరకు సర్వీసులో వున్న అదనపు ఎస్‌పి స్థాయి, డిఎస్‌పి స్థాయి అధికారులు వుం డడం, ఇందులో ఇద్దరి వాంగ్మూలంలో ఏకంగా నాటి సిఎం కెసిఆర్ పేరు వెల్లడించడంతో దీనిపై హైకోర్టుకు నివేదిన ఇవ్వడంలో పోలీసు శాఖ అనేక అంశాలను పరిశీ లించాల్సిన అవసరం వుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఈ కేసులో మొదటి నిందితుడుగా వున్న విశ్రాంత ఐజి, నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు, ఆరవ నిందితుడుగా వున్న మీడియా అధినేత శ్రవణ్ రావులు ఇంకా అమెరికా నుంచి రాకపోవడం, వీరిని భారత్‌కు రప్పించేందుకు చట్టపరంగా చేస్తున్న ప్రయ త్నాలు ఇంకా కొనసాగుతుండడం విదితమే. వీరిద్దరిని భారత్‌కు రప్పించేందుకు ఇంటర్‌పోల్ సహాయంతో రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేసేందుకు పోలీసు శాఖ వేగంగా ప్రయత్నాలు చేస్తుండడం గమనార్హం. వీరిద్దరిని అరెస్టు చేసి, కస్టడీలోకి తీసుకుని విచారించి ఫోన్ ట్యాపింగ్‌లో మరింత సమాచారం సేకరించగలిగితే ఈ కేసులో ఇప్ప టికే అరెస్టయిన నిందితులు వెల్లడించినట్లుగా ఈ గోల్‌మాల్‌లో నాటి సిఎం కెసిఆర్ పాత్ర ఎంతమేరకు వుందనేది మరింత స్పష్టంగా వెలుగుచూసే వీలుంది. ఒకవేళ ఇప్పటికే అరెస్టయిన నిందితులు చెప్పినట్లుగానే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు కూడా ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ పాత్ర వుందని వాంగ్మూలం ఇస్తే ఈ వివరాల ఆధా రంగా పోలీసు శాఖ మరింత లోతుగా దర్యాప్తు చేబట్టే వీలుంది. అయితే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను అమెరికా నుంచి భారత్‌కు ఎప్పుడు రప్పిస్తారనేది ఇంటర్‌పోల్ జారీచేసే రెడ్ కార్నర్ నోటీసుపై ఆధారపడి వుంది. దానిపై పోలీసు శాఖ ప్రయత్నాలయితే చేస్తుంది కానీ ఇది ఎప్పటి వరకు ఫలితాలిస్తాయో తెలియరావడం లేదు.

### ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టులకు ముందే హైకోర్టుకు నివేదిక?

ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్ కేసులో హైకోర్టుకు ఈ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాల్సి వుండడంతో దీనిపై పోలీసు శాఖ కసరత్తులు చేబట్టింది. ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఒక నివేదికను తయారు చేయాలని పోలీసు శాఖ నిర్ణయించినట్లుగా తెలిసింది. ఒకవేళ ఈలోగా ఈ కేసులో ప్రధాన ని ందితుడుగా వున్న ప్రభాకర్ రావు, ఆరవ నిందితుడుగా వున్న శ్రవణ్ రావులు భారత్‌కు వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోయినా, పోలీసులే వారిని అమెరికా వెళ్లి అరె స్టు చేసినా వారి పాత్రపైనా హైకోర్టుకు అందజేసే నివేదికలో పూర్తి వివరాలు వుండే వీలుంది. ఒకవేళ అప్పటిలోగా వారు భారత్‌కు రాకుంటే మాత్రం తమ వద్ద వున్న సమాచారం ఆధారంగా పోలీసు శాఖ హైకోర్టుకు ఒక నివేదిక అందించే వీలుంది. ఈ విషయంలో పోలీసు శాఖ న్యాయ నిపుణులతో చర్చిస్తోంది. వారి సూచనలు, సలహాల మేరకు హైకోర్టుకు నివేదిక అందించాలని పోలీసు శాఖ భావిస్తోందని సమాచారం.

### పోలీసు శాఖ తరహాలోనే నివేదిక ఇవ్వనున్న టెలికాం శాఖ

కాగా ఫోన్ ట్యాపింగ్‌లో కేంద్రం తరపున హైకోర్టుకు నివేదికను టెలికాం శాఖ అందజేయనుందని సమాచారం. ఇదే అంశమై టెలికాం శాఖ న్యాయ నిపుణులతో పాటు పోలీసు శాఖతోనూ చర్చిస్తోందని చేస్తోందని సమాచారం. పోలీసు శాఖతో పాటు ఒకేసారి టెలికాం శాఖ ఫోన్ ట్యాపింగ్‌పై హైకోర్టుకు నివేదిక అందించే వీలుంది.

ELECTRONICS CORPORATION OF INDIA LIMITED
A Govt. of India (Department of Atomic Energy) Enterprise
ECIL Post, Hyderabad - 500 062, Telangana State.

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, (కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ, డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ)లో టెక్నీషియన్ (Gr-II) (WG-III) పోస్టులకు దిగువ ట్రేడ్స్ నుండి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా కోరుచున్నది.

1) ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 2) ఎలక్ట్రీషియన్ 3) మెషీనిస్ట్ 4) ఫిట్టర్ ఆన్‌లైన్ అప్లై చేసుకొనుటకు తేదీని 15.06.2024 (1400 Hrs) వరకు పొడగింపబడినది. మిగతా వివరణ మరియు షరతులు యధావిధిగా ఉండును.

పూర్తి వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ https://www.ecil.co.in ను సందర్శించండి.

Advt No. 09/2024 DGM-HR(Rectt.)
CBC-48138/12/0002/2425

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కాని మార్పు మాత్రమే అభివృద్ధి కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాథరింగ్

# పటిష్టమైన చట్టమే పరిష్కారం

రైతులను నిలువునా దగా చేస్తూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న నకిలీ,నాసిరకం విత్తనాలను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతున్నది. ఫలితంగా కావలిసిన నాణ్యమైన విత్తనాలు లభించక అన్నదాతలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఈసారి ఒకపక్క వాతావరణ శాఖ అంచనాల కంటే ముందుగానే నైరుతీ రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించాయి.దీంతో రైతులు సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు లాంటివాటి కొరకు క్యూలు కడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని ఈసారి పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో తెలంగాణలో భారీ ఎత్తున పత్తిసాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు.అయితే ఇందుకు అనుగుణంగా విత్తనాలు సరఫరా చేయడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేయలేకపోతున్నది.నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేసే వారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేదిలేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఈ యేడాది తెలంగాణలో వానాకాలం కోటిముప్పైనాలుగు లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి,పత్తి,మొక్కజొన్న, సోయాబీన్ కంది పెసర్లు లాంటి పంటలను సాగు చేయాలని ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసింది. రైతులకు ఇందుకు అవసరమైన విత్తనాల సరఫరా చేయాలని నిర్ణయించింది. గత యేడాది దాదాపు నలభైఐదు లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగుకాగా,ఈసారి దాన్ని యాభైఆరు లక్షల వరకు విస్తరించాలని ప్రభుత్వం అంచనా వేసింది.అయితే ఇందుకు సరిపడ విత్తనాల ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వం ప్రకటించినా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అయితే రైతులు కొన్ని కంపెనీల బ్రాండ్ ఉన్న విత్తనాలకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఈ కొరత ఏర్పడుతున్నదని ప్రభుత్వమే సరఫరా చేస్తున్నా మిగిలిన కంపెనీల విత్తనాలు రైతులు కొనుగోలు చేయడానికి ఇష్టపడకపోవడంతో సమస్య వస్తున్నదని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. మొత్తం మీద విత్తనాల కొరతను ఆసరాగా తీసుకొని నకిలీ విత్తనాల వ్యాపారులు విజృంభిస్తున్నారు.ఈ సీజన్‌లో ఇప్పటికే దాదాపు రెండున్నర కోట్ల రూపాయల విలువైన నకిలీ పత్తి విత్తనాలు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి పట్టుబడింది. ఈ సందర్భంగా ముప్పైమూడు మందికిపైగా అరెస్టుచేశారు. ప్రతి యేడాది ఇలాగే పెద్దఎత్తున నకిలీ విత్తనాలు సరఫరా చేసే వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు,కేసులు పెడుతూనే ఉన్నారు. వారు తిరిగి వచ్చి అదే వ్యాపారంలో ఏదోవిధంగా కొనసాగుతూనే ఉన్నారు. అయితే సరఫరా అవు తున్న నకిలీవిత్తనాల్లో పట్టుబడుతున్నది పదిశాతం కూడాఉండకపోవచ్చునని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీ విత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగురాష్ట్రాలకు తెప్పించి ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారు. రైతులు అడిగినా ఎలాంటి రసీదులు కానీ, ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా, అధికార వర్గాలకు తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు రైతులను సముదాయించి రాజీ మార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. విత్తనాల కొరత అనేక జిల్లాల్లో స్పష్టంగా కన్పిస్తున్నది. ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ శాఖ అధికారులన్నా భయభక్తులు లేకుండాపోయాయి. అసలు విత్తనచట్టం రైతుల కంటే నల్లబజారు వ్యాపారులకే ఎక్కువగా ఉపయోగకరంగా ఉండడంతో ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త,పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు అంత కఠినంగా లేకపోవడం కొన్ని కంపెనీలు అధికారులను ప్రభావితం చేస్తూ కొద్దిపాటి జరిమానాలతో తప్పించుకుంటున్నారు. పెద్దసంఖ్యలో రైతులు నష్టపోయినప్పుడు లైసెన్సులు రద్దు చేస్తే ఆ కంపెనీలు మారుపేరుతో అవే విత్తనాలను ప్యాకెట్లు మార్చి రైతులను బురిడీ కొట్టిస్తున్నారు. ఐరోపా దేశాల్లో విత్తన కంపెనీలు తాము తయారు చేసే విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీల నుంచి ధ్రువీకరణ పత్రం (సర్టిఫికేషన్) తప్పనిసరిగా పొందాలి. కానీ భారత్‌లో ఇందుకు భిన్నంగా ఉంది. ఆ కంపెనీలు తయారు చేసిన విత్తనాలు నాణ్యమైనవేనని తయారు చేసిన కంపెనీలే సొంతంగా ధ్రువీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుల్' అతికించి విక్రయించుకునే అవకాశం చట్టం కల్పిస్తున్నది.ఇలాట్రూత్‌ఫుల్ లేబుల్ అతికించి అమ్ముతున్న వాటిల్లో కూడా నాసిరకం విత్తనాలు ఉండడంతో రైతులు పెద్దఎత్తున నష్టపోతున్నారు. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నిరోధించడమేకాక రైతులను మోసగిస్తే తీవ్రమైన శిక్షలను అమలు చేస్తున్నారు. భారత్‌లో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో అధికశాతం విత్తనాల్లో మోసపోయినవారే. దిగుబడులపై కూడా నాసిరకం విత్తనాలుప్రభావం చూపుతున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు ఆశించిన మేరకు పెరగకపోవడానికి కారణం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయడమే.మనదేశానికి సేద్యమే జీవనాధారం అన్న వాస్తవాన్ని గ్రహించి ఆ మేరకు పాలకులు అడుగులు వేయాలి. పటిష్టమైన విత్తన చట్టమే ఈ సమస్యకు పరిష్కారం.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీ కరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఎన్నో కష్టనష్టాలు అనుభవించిన తర్వాత కానీ, మనిషికి వినయం, వివేకం రాదు.



నఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## మోసపోతున్న యువత

విదేశాల్లో ఎసిరూముల్లో డేటాఎంట్రీ ఆపరేటర్ పని రూ. లక్షల్లోసంపాదన అనిచెప్పి నిరుద్యోగ యువతను నమ్మించి విదేశీ ముఠాలకు విక్రయిస్తున్న ముగ్గురు సభ్యులను పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అంతేకాకుండా చాలా మందిగల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలపేరుతో విజిటింగ్ వీసాలపై పంపి మోసం చేస్తున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. అందుకే విదేశాల్లో ఉద్యోగం అంటే ఒకటికి రెండు సార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అయినా నిరుద్యోగ కూపంలో మగ్గుతున్న భారతీయ యువత తరచుగా ఇటువంటి ముఠాల మోసాలకు బలిఅవుతూనే ఉండడం దురదృష్టకరం. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో ఆన్‌లైన్‌లో కనిపించే ప్రకటనలు, ఏజెంట్లుచెప్పే ఆకర్షణీయమైన మాటలు నమ్మి మోసపోయే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. విదేశాల్లో ఉద్యోగాలంటూ ఆఫర్ ఇచ్చే వ్యక్తులు, సంస్థలపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాయితీలపై విత్తనాల సరఫరా చేయాలి

మన రాష్ట్రంలో ప్రతి పంటకి మరలసోకుతున్న గులాబి పురుగు విజృంభించి పంట దిగుబడి బాగా పడిపోతున్నది. దాని వల్ల నష్టపోయిన రైతుల పరిస్థితి మనకు తెలుసు. ఈ చీడ నివారణకు మందు, నివారణ చర్యలు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందడం లేదు. మార్కెట్లో దొరికేవి పనిచేయక కొత్తనష్టం వస్తోంది.విత్తన ధరలు ఎక్కువ కారణం కూడా ఒకటి. రాయితీపై పత్తి విత్తనాలను అందచేస్తే చాలా మెరుగవుతుంది. పంట బీమా కూడా మంచిదే.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## ఉపాధి కల్పించాలి

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా దేశంలో గ్రామాలలో నైపుణ్యం లేని పేదవారికి సంవత్సరంలో కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అనుకున్న లక్ష్యలను సాధించడంలో విఫలమయింది. పనికి తగిన కూలీ రేట్లు లేకా, సకాలంలో కూలీ డబ్బులుఅందక,డబ్బుల కోసం బ్యాంకుల చుట్టూ తిరగలేక, పేద ప్రజలు దూర ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

-కె.నారాయణ, హైదరాబాద్

## లేజర్ సర్జరీలు ప్రమాదకరం

ఈ మధ్యకాలంలో మున్ముందు ఎంతో బంగారు భవిష్యత్ గల పలువురు సెలబ్రిటీస్, నటిమణులు ఫాట్‌లాస్ సర్జరీ బారిన పడి ప్రాణాలు కోల్పోతుండటం అనేది ఎంతైనా అత్యంత విషాదకరమైన విషయం.అయితే ఈ లేజర్, ప్లాస్టిక్ సర్జరీలు వంటివి చేయించుకోవడం అనేది తప్పనిసరి. పరిస్థితుల్లో ఆరోగ్యం కోసం అయితే పర్వాలేదు కాని అందం కోసం, ముఖ కవళికలు మార్చుకునేందుకు, తమ వెయిట్‌ను తగ్గించుకునేందుకు తమప్రాణాలను సైతం పణంగా పెట్టి మరీ ఇలా సర్జరీల కోసం అరులు చాచడం అనేది ఏమాత్రం ఆరోగ్యకరమైన లక్షణం కాదు. పైగా ఇలాంటి అనాగరిక పంథా అనేది కోరి కోరి సమస్యను కొని తెచ్చుకోవడం కిందకే వస్తుంది తప్ప మరేమి కాదు. గతంలో ఇలాగే తెరమీద సన్నగా కనపడేందుకు లైపోసక్షన్ చేయించుకున్న పంజాబీ నటుడు వివేక్‌షోక్ 2011లో మరణించాడు. అలాగే 2015లో సైతం హీరోయిన్ ఆర్తి అగర్వాల్ ఇలాంటి సర్జరీతోనే ఎంతోవిలువైన ప్రాణాలు కోల్పోవాల్సి రావడం అత్యంత దురదృష్టకరం.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

## డిజిటల్ వ్యవస్థను అనుసంధానం చేయాలి

సార్క్ దేశాలకు ఉన్న సార్క్‌కు బదులుగా బంగాళాఖాతం తీర ప్రాంతాలు,ఆగ్నేయ ఆసియా ప్రాంతాలు దక్షిణ ఆసియా ప్రాంతాలు కలిపి ఒక కూటమి ఫామ్ అయింది. ఈకూటమి వల్ల నేపాల్, భూటాన్ లాంటి భూ పరివేష్టిత దేశాలకు సముద్ర ప్రాంతదేశాలతో సంబంధాలు ఒనగూరే అవకాశంఉంది. చైనా, పాకిస్థాన్‌నుంచి ఎదురవుతున్న సవాళ్లను భారత్ ఎదుర్కోవాలి. చైనా ఉచ్చులో చిక్కుకున్న దేశాలను తనవైపునకు తిప్పుకోవడానికి ఈవేదిక అత్యవసరం.అంతేకాదు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ఈ కూటమికి అనుసంధానం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## అంతా అవినీతి మయం

మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని, లైంగికంగా వేధించే వారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం ఒకవంక ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న నాయకులంతా అవినీతిపరులని విమర్శిస్తూ మరో వంక వారిని తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు ఇవ్వడం, ఇవ్వన్నీ ఏంటి? స్కాంలు చేసి కోట్ల రూపాయలు సంపాదించడం ఒక్కటే అవినీతి కాదు. ఇలాంటివి కూడా అవినీతి పనులే.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విత్తనంపై ప్రైవేటు పెత్తనం తొలగించాలి

**క్రమంగా ప్రభుత్వాలు దానిని నిర్వీర్యపరిచి, ప్రైవేట్ విత్తన కంపెనీలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకొంటూ వచ్చారు.విత్తన రంగాన్ని మొత్తంగా దేశ విదేశీ ప్రైవేట్ శక్తులకు అప్పగించేశారు. నేడు, దేశంలో విత్తన రంగాన్ని వారే శాసిస్తున్నారు. వంట చేలో పోగొట్టు కొని వంటింట్లో వెతికితే పరిష్కారం లభించదు. కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల నుండి మన విత్తనాలను రక్షించుకోవా లంటే విత్తన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించాలి. ఐసిఎఆర్‌ను బలోపేతం చేసి వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ మే తయారు చేసి రైతాంగానికి సబ్సిడీపై అందించాలి. ఈ కనీస కర్తవ్యాన్ని పూర్తి చేయకుండా రైతులను ప్రైవేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేసి రైతే రాజని ఎంత జపం చేసినా అర్థం ఉండదు.**

గౌని ఐలయ్య

ఈ సారి వ్యవసాయ సీజన్ ముందస్తుగానే ప్రారంభమైంది. ఇప్పటికే వర్షాలు పడటంతో రైతులు దుక్కులు తయారు చేసుకుని విత్తనాల వెతుకులాటలో పడ్డారు. ఈ ఖరీఫ్ సీజన్లో 1.60 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యానపంటలు సాగవుతాయనీ, ఇందులో వరి 65లక్షల ఎకరాలు, పత్తి తదితర పంటలు 60.53 లక్షల ఎకరాల్లో సాగవుతాయనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రకటించింది. వీటికి వరి విత్తనాలు 16.50లక్షల క్వింటాళ్లు. పత్తి విత్తనాలు 54 వేల క్వింటాళ్లు, మొక్కజొన్నలు 48వేల క్వింటాళ్లు అవసరం అవుతాయని అంచనా. రైతాంగానికి విత్తన కొరత రాకుండా చూస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ నిర్దిష్టమైన విత్తన సరఫరా ప్రణాళికేదీ వారి వద్ద లేదు. రాష్ట్రంలో ప్రైవేటు కంపెనీలు విచ్చలవిడిగా నకిలీ విత్తనాలను మార్కెట్లో ప్రవేశపెట్టి రైతాంగానికి అంటకడుతున్నారు. లాభాపేక్షే లక్ష్యంగా పనిచేసే ప్రైవేట్ విత్తన సంస్థల ప్రచార ఉచ్చులో పడి వారి పుచ్చు విత్తనాలతో ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనేక జిల్లాల్లో విత్తనాల దుకాణాలపై విజిలెన్స్ దాడులు జరిగి కేసులు నమోదు చేస్తున్నవార్తలు కూడా వస్తున్నాయి. ఇదంతా కూడా గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరుకోవడం లాంటిదే. విత్తనాల మీద పెత్తనమంతా ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టి వాళ్లను నకిలీ విత్తనాలు సరఫరా చేయకుండా కట్టడి చేస్తామనటం జరిగే పనికాదు. నకిలీ విత్తనాల వలన పైర్లకు అనేక రకాల చీడపీడలు, చెప్పలేని కొత్త కొత్త వైరస్‌లు సోకి పంట చేతికి రాని స్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు.ప్రధానంగా పత్తి,మిర్చి,తదితర వాణిజ్య పంటలను సాగుచేస్తున్న రైతులు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నకిలీ విత్తనాల వలన చీడపీడల బారిన పడి కోలుకోకుండా నష్టపోయి బతుకు భరోసా లేని స్థితిలో ఆత్మహత్యల బారిన పడుతున్నారు. ప్రతి సంవత్సరం ఇదే తంతు రొటీన్‌గా జరుగుతున్నా తగిన విత్తన ప్రణాళికను రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించడంలో పాలకులు విఫలమవుతున్నారు. వ్యవసాయంలో విత్తనాల సేకరణ అత్యంత ప్రధానమైనది. కానీ నేడు విత్తనాలు రైతుల చేతుల్లో నుండి బహుళ జాతి సంస్థ చేతుల్లోకి వెళ్లాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఎంతోకృషి చేసి సాధించిన విత్తనాభివృద్ధి టెక్నాలజీని కూడా ప్రైవేట్‌కంపెనీలు కాపీ కొట్టి లాభాలు దండుకొంటున్నాయి. దేశంలో మొత్తం ప్రైవేట్ విత్తన కంపెనీలు 540 ఉండగా వాటిలో 80 మాత్రమే విత్తన పరిశోధన, అభివృద్ధి ప్రయోగశాలలను కలిగి ఉన్నాయని పార్లమెంటరీ స్థాయి సంఘం నివేదికలో వెల్లడించింది. ప్రభుత్వ సంస్థల విత్తనాలనే ఉత్పత్తి చేసి తమ బ్రాండ్లతో విడుదల చేస్తున్న ఈ ప్రైవేట్ కంపెనీల విత్తనాలే 2020 నాటికి మొత్తం విక్రయంలో 64.46 శాతానికి చేరాయి. నయా ఉదారవాద విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత 1991 నుండి విత్తన పరిశ్రమలోకి 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులనుప్రభుత్వం



అనుమతిస్తున్నది. దీనితో విత్తనాలపై బహుళజాతి కంపెనీల గుత్తాధిపత్యం పెరిగిపోయింది. ఫలితంగా విత్తన ఉత్పత్తిలో ప్రైవేట్, కార్పొరేట్ శక్తులు ఆధిపత్యం సంపాదించి 70శాతానికిపైగా విత్తనాలను వారే సరఫరా చేస్తున్న దుస్థితి ఏర్పడింది. పురుగుమందుల మార్కెట్ కూడా కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే ఉన్నందున వారి లాభాల కోసం నకిలీ విత్తనాల తయారీ అనివార్యమవుతుంది. రైతాంగం నష్టాల్లో, కష్టాల్లో కూరుకుపోవడానికి ఇది ప్రధాన కారణంగా పనిచేస్తున్నది. ఇది చాలదన్నట్టు ఇటీవల కాలంలో అమెరికన్ కార్పొరేట్ శక్తుల అవసరాలకు అనుగుణంగా మన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అనుసంధానం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుంది. అమెరికాతో కలిసి ఏర్పాటు చేసిన నాలెడ్జి ఇనిషియేటివ్ ఆన్ అగ్రికల్చర్ వ్యవసాయ పరిశోధన విస్తరణ సేవల్లో సహాయం చేస్తుందని చెపుతున్నారు. వాస్తవానికి భారత వ్యవసాయ పరిశోధనా మండలి కింద అనేక కేంద్ర సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కాలేజీలు, ఇతర సంస్థలు ఉన్నాయి. ఏడువేల మందికిపైగా శాస్త్రవేత్తలు, 40వేల మందికిపైగా విస్తరణ సిబ్బంది ఉన్నారు. మన శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బందితో అమెరికా వ్యవసాయ వాణిజ్య సంస్థలు సంబంధాలు పెట్టుకునేందుకు నాలెడ్జి ఇనిషియేటివ్ ఆన్ అగ్రికల్చర్‌ను (కెఐఎ)ఒక సాధనంగా వాడుకుంటున్నాయి. ఈ సంస్థను పర్యవేక్షణ చేసేందుకు ఏర్పాటు చేసిన పాలక మండలిలో అమెరికాలోని బడా వ్యవసాయ వాణిజ్య కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు. అమెరికావైపు నుండి ఉన్న ఎనిమిది మంది సభ్యుల్లో మోన్‌శాంటో, వాల్‌మార్ట్ లాంటి బహుళజాతి సంస్థ ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారంటేనే ఈ సంస్థ లక్ష్యం ఏమిటో అవగతం అవుతుంది. మన టెక్నాలజీని ఉపయోగించుకొని అమెరికన్ వ్యవసాయ కార్పొరేట్ సంస్థలకు భారీ లాభాలు సంపాదించి పెట్టడానికి,అభివృద్ధి చేస్తున్న వ్యవసాయ టెక్నాలజీ, విత్తనాలపై వారు పేటెంట్‌హక్కులు పొందడానికే (కెఐఎ)ను ఏర్పాటు చేశారు. దీనివలన మన వ్యవసాయ రంగం, రైతులు మరింత సంక్షోభంలోకి కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది. 1960 దశకంలో వచ్చిన హరిత విప్లవంలో ఐసిఎఆర్ కృషి ప్రధానమైనది. 1969 నుండి ప్రభుత్వ పరిశోధనా సంస్థలే వివిధ పంటలకు సంబంధించిన 5700రకాల విత్తనాలను విడుదల చేశాయి. క్రమంగా ప్రభుత్వాలు దానిని నిర్వీర్యపరిచి, ప్రైవేట్ విత్తన కంపెనీలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకొంటూ వచ్చారు.విత్తన రంగాన్ని మొత్తంగా దేశ విదేశీ ప్రైవేట్ శక్తులకు అప్పగించేశారు. నేడు, దేశంలో విత్తన రంగాన్ని వారే శాసిస్తున్నారు. పంట చేలో పోగొట్టు కొని వంటింట్లో వెతికితే పరిష్కారం లభించదు. కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల నుండి మన విత్తనాలను రక్షించుకోవా లంటే విత్తన రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించాలి. ఐసిఎఆర్‌ను బలోపేతం చేసి వ్యవసాయానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే తయారు చేసి రైతాంగానికి సబ్సిడీపై అందించాలి. ఈ కనీస కర్తవ్యాన్ని పూర్తి చేయకుండా రైతులను ప్రైవేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలకు వదిలేసి రైతే రాజని ఎంత జపం చేసినా అర్థం ఉండదు. •

# ఆహార భరోసా పాలకుల బాధ్యత

మేకిరి దామోదర్

ఆరోగ్యం చేజారితే కీర్తి, ధనం,గౌరవం, ప్రతిష్టలు ఇవేవీ మనిషికి ఆనందాన్ని, ఆయుష్షును ఇవ్వలేవు. అందుకే మనిషి ఏది సాధించాలన్నా ముందుగా కావలసింది ఆరోగ్యం. ఆధునిక కాలంలో నేటి ఉరుకులు, పరుగుల జీవితంలోమనిషి సంపాదన ధ్యాసలో పడి ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టడం లేదు. ఇండ్లలో వంట చేసుకునే సమయం లేక, ఉన్నా బద్ధకంతో ఆన్‌లైన్ ఆర్డర్ల ద్వారా ఫుడ్ తెప్పించుకొనే పరిస్థితిచూస్తున్నాం. ఇదే అవకాశంగా చేసుకొని కాలం చెల్లిన మసాలాలు కలిపిన, పాడైపోయిన పదార్థాలు, ఘుమఘుమలాడే వాసనలు, ఆకర్షణీయమైన రంగులతో వేడివేడిగా వడ్డించే హోటళ్లు, రెస్టారెంట్లలో జిహ్వా చాపల్యం మోజులో పడితింటే మాత్రం అనారోగ్యం తప్పదు. ఈ జీవన శైలి మూలంగా వ్యాధుల బారిన పడుతున్నారు. మరోవైపు పదేపదే కాచిన నూనెల వినియోగం,గడువు ముగిసిన ఆహార పదార్థాలు ఆరోగ్యాన్ని పీల్చిపిప్పి చేస్తున్నాయి. హోటళ్లలో ఫ్రిడ్జిలో నిల్వ ఉంచిన పదార్థాలు, నకిలీ వాటర్ బాటిళ్లు, చాక్లెట్లు, మసాలాలు, చీజ్, సిరప్, శాండ్విచ్ బ్రెడ్‌లను అక్రమంగా విక్రయిస్తున్నారు. అంతేకాదు వంటగదులు అపరిశుభ్రం. ఇలా రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, మండీలు, బేకరీల్లోని ఆహారపదార్థాల పైపై ఆకర్షణకు లోనై కల్తీ ఆహార పదార్థాలు తిన్నవాళ్లకు తిన్నంత అనారోగ్యం అన్నట్లుగా మారిపోయింది. ఈ బాగోతం వివిధ పత్రికల్లో పతాక శీర్షికల్లో రావడంతో రాష్ట్ర ఆహార భద్రతా విభాగం గత 20 రోజులుగా 67చోట్ల తనిఖీలు చేపట్టగా సగానికిపైగా పలు చోట్ల నిబంధనలను ఉల్లంఘించడం, ఆహార కల్తీ ఉన్నట్లుగా తేలింది. చిన్నచిన్న రోడ్డు మీద మొబైల్ ఫుడ్ సెంటర్ల నుండి స్టార్ హోటల్ వరకు ఇదేపరిస్థితి ఉందనేది సత్యం. ఈ తనిఖీల్లో రుచి సంగతి పక్కనపెడితే శుచిశుభ్రత, నాణ్యతను మచ్చుకైనా కానరావడం లేదు. కల్తీ ఆహార విక్రయదారులను కటకటాల్లోకి పంపగా, వారికి బెయిల్ కోసం జడ్జివద్ద ఓ లాయర్ ప్రయత్నించగా మీరు వాళ్ల తయారు చేసిన కల్తీ ఆహారాన్ని




తింటారా అని జడ్జి ప్రశ్నించగా సదరు లాయర్ బెయిల్ పిటిషన్ వాపసు తీసుకోవడం జరిగింది. పై సంఘటన తీవ్రత దృష్ట్యా ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి.ఇలాంటి జీవన శైలి, ఆహారపు అలవాట్లతో గణనీయమైన మార్పులు వస్తుండడం, ఇది ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపుతుండటం గమనార్హం.జంక్‌ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్స్‌కు అలవాటు పడడం, వ్యాయామం లేకపోవడం, భోజనం, నిద్రకు సమయపాలన లేకపోవడంతోనే వ్యాధులు పెరుగుతున్నాయి. ఈ ఆహారంతోనే దాదాపు 56 శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయి అనేది జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) అంచనా.మంచి ఆరోగ్యం కోసం ఏం తినాలి? ఎప్పుడు తినాలి? వంటి అంశాలను 'డైటరీ గైడ్ లైన్స్ ఫర్ ఇండియన్స్' పేరుతో తాజాగా విడుదల చేసింది. పోషకాహారంతో బిపి, షుగర్, హృద్రోగం తదితర ముప్పులను తగ్గించుకోవచ్చు. 'మై ప్లేట్ ఫర్ డే' కింద ప్రతిరోజు తీసుకునే ఆహారంలో కనీసం 8 రకాల ఆహార పదార్థాలు ఉండాలి. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు ఇతరాలు కలిపి 500 గ్రాముల వరకు ఉండాలి. అందులో అందుబాటులో ఉండే పండ్లు 100గ్రాములు తప్పకుండా ఉంటే మంచిది. రోజువారీ ఆహారం ఇలా ఉండాలి. పండ్లు 100 గ్రాములు,కూరాయలు 400గ్రాములు, తృణధాన్యాలు 250 గ్రాములు, పప్పు దినుసులు, గుడ్లు, మాంసం 85 గ్రాములు, గింజపప్పులు 35 గ్రాములు పాలు లేదా పెరుగు300 మి.మీలు. నూనె, కొవ్వు పదార్థాలు 27 గ్రాములు, ఇలా ప్రతిరోజు సమతుల ఆహారమే ఆరోగ్య సూత్రం. అధికంగా టీ, కాఫీలు తాగవద్దు.ప్రజలకు సమతుల ఆహారంఅందచేసే బాధ్యత ప్రభుత్వాలే తీసుకోవాలి. ఇక్కడ సర్కారు ఒక్కరిదే బాధ్యత కాదు. ప్రజలు ఇందులో భాగస్వామ్యం అవ్వాలి. ప్రభుత్వాలు నిరంతర తనిఖీలు, పరిశీలన, కఠినచర్యలతో సర్కారు శాఖలను గుమ్మాలు తొక్కేదాకా పరుగెత్తించాలి. ప్రజల్లో చైతన్య అవగాహన కార్యక్రమం పెంచాలి. కల్తీ చేస్తున్న, నాణ్యత పాటించని వ్యాపారాలపై కొరడా ఝుళిపించి సమతుల ఆహారం అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వడం సాధ్యమవుతుంది. •

# ప్రజల విజ్ఞతను చాటి చెప్పిన ఫలితాలు



అన్నవరపు బ్రహ్మయ్య

మితిమీరిన కక్ష సాధింపు ధోరణి, కీర్తి కాంక్ష జగన్‌ను అధికారానికి దూరం చేసింది. తెలుగుదేశం పార్టీ నేత చంద్రబాబు నాయుడు పట్ల జగన్మోహన్ రెడ్డి ఎంత కసిగా వ్యవ హరించారో అంతకు మించిన కసితో ప్రజలు జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకం గా ఓటుచేశారు. ఎన్నికల రోజున ఇతర ప్రాంతాలలో ఉన్నఆంధ్రప్రాంత ప్రజలు లక్షల సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్‌లో పాల్గొన్నారు. లక్షల రూపా యలు ఖర్చుచేసి విదేశాల నుంచి దాదాపు రెండు లక్షల మంది ఓటర్ల ఓటింగ్‌లో పాల్గొనడాన్ని బట్టి ప్రజలలోజగన్ పట్ల ఎంత కసి ఉందో అర్థం చేసుకోవచ్చు. కసి విషయా నికి వస్తే జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు చేసిన అన్యాయం కూడా గుర్తుకు వస్తుంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమ ల్లోకి తెస్తానని నమ్మబలికాడు.ఆ మాట నిలుపుకోకపోవడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు కనీసం నిరసన తెలిపే అవ కాశం కూడా లేకుండా వారిని నానా హింసలకు గురి చేశా డు. అందుకే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా కసి తీర్చుకున్నారు. విజ్ఞులైన ఆంధ్రప్రజలు అరాచక పాల నకు చరమగీతం పాడారు. జగన్ ఓటమిని ఇంచుమించు అందరూ ఊహించినదే అయినప్పటికీ కనీసం ప్రతిపక్ష హోదా కూడా రానిస్థితిలో ఓడిపోతారని అనుకోలేదు. తన కోపమే తన శత్రువు అని శతకకారుడు చెప్పినట్టుగా జగన్ అహంకారమే అతనిని అధఃపాతాళానికి పంపింది. ప్రజలు ఎంతటి విజ్ఞులో తెలియచెప్పే ఫలితాలు ఇవి. ప్రజలు కేవలం తమ స్వార్థం మాత్రమే చూడరని, భవిష్యత్తు తరాల అభివృద్ధిని కూడా చూస్తారని చరిత్రలో నిలిచిపోయే విధంగా తీర్పు చెప్పారు. నిజమోకాదో మనకి తెలియకపోయినా శ్రీకృష్ణుడు నరకాసుని వధించిన తర్వాత ప్రజలు పండుగ చేసుకున్నారా ఇతిహాసాలలో చదువుకున్నాము. కానీ ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగా జగన్ ప్రభుత్వం ఓడిపోయి, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న వార్తలతో ప్రజలు ఎక్కడికక్కడే బాణా సంచా కాల్చుతూ, స్వీట్లు పంచుకోవడం కనిపించింది. రాజధాని వస్తుందని, భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని ఎంతో ఉదారంగా 33వేల ఎకరాలను ఉచితంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని చిన్న, మధ్య తరగతి రైతులు, బడుగు వర్గాలకు అన్యాయం చేస్తూ రాజధాన్ని విశాఖపట్నం తరలిస్తున్నట్లు ప్రకటించిన ఫలితమే ఈ ఎన్నికల ఫలితాలు. అమరావతి రాజధాని తరలింపు ప్రతిపాదనకు నిరసనగా రాజధాని ప్రాంత రైతులు, మహిళలు, బడుగుల నిర్వహించిన ఉద్యమం కారుచిచ్చుల జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని దహించింది. రాష్ట్ర విభజన కారణంగా ఎంతో అభివృద్ధి చెందిన హైదరాబాద్ నగరం తమకు ఏమికాకుండా పోయిందని ఆంధ్ర ప్రాంతానికి తీరని అన్యాయం జరిగిందనే భావన



రాష్ట్ర ప్రజల మనసులలో ఉంది. హైదరాబాద్‌కు పోటీగా అమరావతి అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశపడి రాష్ట్ర విభజన తర్వాత తొలుత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేశారు.ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరడంతో చంద్రబాబు కంటే మెరుగ్గా ఏమైనా చేస్తాడేమోనని రెండోసారి ప్రజలు జగన్మోహన్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన రెండో రోజే కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రజావేదికను చంద్రబాబుపై కక్షతో కూల్చివేయించడాన్ని ప్రజలు మరచిపోలేదని ఎన్నికలు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. అమరావతిలో దాదాపు 34 వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన రాజధాని భవనాలు కనిపిస్తున్నప్పటికీ రాజధాని కాదు స్మశానం అంటూ మంత్రులు వ్యాఖ్యాన్నించడాన్ని ప్రజలు గుర్తుంచుకున్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి తట్టమట్టి కూడా వేయకపోగా రాజధాని ప్రాంతంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పేరిట నిర్మించిన ఆరులైన్ల రోడ్లను తవ్వి కంకర తీసుకువెళ్లినా పట్టించుకోని మంత్రులు అహంకార ధోరణిని ప్రజలు బాగా పట్టించుకున్నారు. నవరత్నాలేవి అతనిని కాపాడలేకపోయాయి. ఒక విధంగా చెప్పాలంటే నవరత్నాలు, బటన్ నొక్కుడు ఆయన కొంప ముంచాయి. మనమంతా పేదలం, ధనవంతులతో పోరాటం అంటూ పెద్ద పెద్ద వాల్‌పోస్టర్లు వేసినా ఆచరణలో ఆయన, ఆయన మంత్రుల వ్యవహారశైలి వారు దానం చేసేవారిగా, ప్రజలు భిక్షగాళ్లు అనే తరహాలో వ్యవహరించారు. జగనన్న ఆసరా, జగనన్న గోరు ముద్ద అంటూ జగనన్న పేరుతో పథకాలను అమలు చేస్తే ప్రజలు డబ్బుకి ఆశపడతారని భావించిన నేతలకు ప్రజలు సరైన గుణపాఠం నేర్పారు. ఎవరి డబ్బు ఎవరికి ఇస్తున్నారో ప్రజలు అర్థం చేసుకుని ఆత్మగౌరవం కాపాడుకున్నారు. బటన్ నొక్కి ప్రతి ఇంటికి ఇన్ని వేలు ఇచ్చాం, ఇన్ని లక్షలు ఇచ్చామని లెక్కలు చెప్పడమే కాకుండాచివరకు మీరు పార్టీకి ఓటు చేయకపోతే అంటూ ఒక దశలో వైకాపా నేతలు బెదిరింపులకు కూడా పాల్పడ్డారు. ఇక దేశంలో ఎక్కడాలేని విధంగా మహాముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు విజయవాడలో ఏర్పాటు చేసిన ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటీ పేరును డాక్టరు వై.ఎస్.ఆర్. హెల్త్ యూనివర్సిటీగా మార్పు చేయడం ప్రజలు ఆమోదించలేకపోయారు. పేరు మార్చినందుకు రోడ్లు ఎక్కి నిరసన తెలిపితే పోలీసులు కేసులు పెడతారనే భయంతో ప్రజలు మౌనంగా ఉన్నారు. ఇక రేషన్ కార్డుల నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోను ముద్రించడం కాకుండా చివరకు పంట పొలాల సరిహద్దు రాళ్లపై కూడా జగన్ ఫొటో చెక్కించుకోవడం, పంచాయతీ భవనాలు, పాఠశాలలు వంటి ప్రభుత్వ భవనాలకు వైకాపార్టీ రంగులను వేయడం ప్రజలకు చిరాకు కలిగించింది. జగన్ ప్రభుత్వం పెంచిన పన్నులు, ధరలతో మధ్యతరగతి ప్రజల నడ్డి విరిగింది. వీధులను శుభ్రపరిచే బాధ్యత పంచాయతీలు, మున్సిపాలిటీలది. అందుకోసమే ప్రజలు ఇంటి పన్ను చెల్లిస్తారు. కానీ ప్రత్యేక చెత్తపన్ను విధించారు. ప్రజల ప్రమేయం లేకుండా ప్రతి సంవత్సరం ఇంటి పన్నును 15 శాతం పెంచే విధంగా ఉత్తర్వులు ఇచ్చింది. ఎప్పుడూ 500-600 రూపాయలు ఉండే మధ్య తరగతి ప్రజల కరెంటు బిల్లులు 1500 నుంచి 2000లకు పెరిగింది. ఉప్పులు, పప్పుల ధరలు ఆకాశాన్ని తాకాయి. పక్కరాష్ట్రాలతో పోల్చుకుంటే పెట్రోల్, డిజిల్ ధరలు ఎక్కువ. చివరకు మద్యంధరలు విపరీతంగా పెంచారు. బూమ్, బూమ్, ధామ్ ధామ్ పేర్లతో చీప్ లిక్కరను అమ్మి ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారు. అందుకే ప్రజలు ఓటు రూపంలో తమ ఆట నైపుణ్యాన్ని ప్రదర్శించారు. •

# భారత్‌తో బలమైన బంధం

## మోడీకి దేశాధినేతల శుభాకాంక్షలు!



**న్యూఢిల్లీ, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే కూటమి, ప్రధాని మోడీకి ప్రపంచ వ్యాప్తంగా పలువురు దేశాధినేతలు శుభాకాంక్షలు తెలిజేశారు. భారత ప్రజల శ్రేయస్సుకు ఆయన కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మోడీ నేతృత్వంలోని భారత్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. సార్వత్రి ఎన్నికల్లో బిజెపి 240 స్థానాల్లో గెలిచింది. దేశంలోకెల్లా ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది కాంగ్రెస్ 99 చోట్ల విజయం సాధించింది. ఆ పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కావాల్సిన 272 సీట్లను సాధించింది. ఈ నేపథ్యంలో టిడిపి, జెడియు సహా ఇతర మిత్రపక్షాలతో కలిసి కేంద్రంలో బిజెపి మళ్లీ అధికార పగ్గాలు చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పలువురు నేతలు అభినందనలు తెలియజేశారు.

మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు '2024 భారత సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన ప్రధానమంత్రి మోడీ, బిజెపి,ఎన్డీయే కూటమికి అభినందనలు. భారత్, మాల్దీవుల ప్రజల శ్రేయస్సు, ప్రయోజనాల కోసం కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు.

ఇటలీ అధ్యక్షురాలు జార్జియా మెలోనీ, 'ఎన్నికల విజయంపై మోడీకి అభినందనలు. ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతున్న మీకు శుభాకాంక్షలు. ఇటలీ, భారత్ బంధాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తాం. ఇరు దేశాలు, ప్రజల శ్రేయస్సు కోసం సహకారంతో ముందుకెళ్తాం' అని అన్నారు.

శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో సాధించిన పురోగతి, శ్రేయస్సు పై ప్రజలు విశ్వాసముంచారు. పొరుగు దేశంగా భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు శ్రీలంక ఎదురు చూస్తోంది' అన్నారు.

మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ 'మూడోసారి చరిత్రాత్మక విజయం సాధించినందుకు ప్రధాని మోడీ అభినందనలు. మీ నాయకత్వంలో అతి పెద్ద ప్రజాస్వామ్యం అద్భుతమైన పురోగతిని సాధిస్తూనే ఉంటుంది. మారిషస్-భారత ప్రత్యేక సంబంధాలు చిరకాలం కొనసాగాలి' అన్నారు.

నేపాల్ ప్రధాని ప్రచండ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, ఎన్డీయే వరుసగా మూడోసారి విజయం సాధించినందుకు ప్రధాని నరేంద్రమోడీకి అభినందనలు. భారత ప్రజల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య కసరత్తు విజయవంతంగా పూర్తయినందుకు సంతోషిస్తున్నాం' అన్నారు.

భూటాన్ ప్రధాని షెరింగ్‌తోబ్గే చరిత్రాత్మకంగా వరుసగా మూడోసారి విజయం సాధించిన నా మిత్రుడు ప్రధాని నరేంద్రమోడీ, ఎన్డీయేకి శుభాకాంక్షలు. ఉన్నత శిఖారాలకు ఎదుగుతున్న భారత్‌తో కలసి పనిచేసేందుకు ఆసిక్తగా ఎదురు చూస్తున్నాం' అని అన్నారు.

**మోడీ హ్యాట్రిక్‌పై విదేశీ మీడియా ప్రశంసలు**

భారత్‌లో సార్వత్రిక ఎన్నికలపై ఈసారి అంతర్జాతీయ మీడియా ప్రధానంగా దృష్టి సారించిన విషయం తెలిసిందే. వేగంగా ఆర్థిక వృద్ధి, అనేక అంశాలపై అంతర్జాతీయ వేదికలపై తన గళాన్ని బలంగా వినిపించడం, సంక్షోభాల వేళ వేగంగా స్పందించడం వంటి చర్యలతో భారత్ చురుకుగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే ఇక్కడి ఎన్నికల సరళిని ఆసక్తిగా పరిశీలించిన అంతర్జాతీయ మీడియా ఫలితాలపై స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి స్పష్టమైన సాధించనప్పటికీ, ప్రధాని మోడీ మూడోసారి అధికారాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నారంటూ అమెరికా మీడియా సంస్థ ది వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. మోడీ ప్రభంజనానికి బ్రేకులు పడ్డాయని న్యూయార్క్ టైమ్స్ అభిప్రాయపడింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మోడీని, ఆయన పార్టీని షాక్‌కు గురిచేశాయని సిఎన్ఎన్ పేర్కొంది. ఈ ఎన్నికల్లో తిరుగులేని మెజారిటీని సాధించలేక పోయారని తన కథనంలో విశ్లేషించింది. వాషింగ్టన్ పోస్టుకూడా ఈ తరహాలోనే స్పందించింది. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ మెజారిటీ కోల్పోయారని బ్రిటన్ మీడియా సంస్థ 'ది గార్డియన్' అభిప్రాయపడింది. అధికారాన్ని నిలబెట్టుకోవాలంటే భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు చేపట్టాల్సి ఉంటుందని తెలిపింది. తాజా ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఆశ్చర్యకరమైన ఫలితాలను మిగిల్చాయని జర్మన్ పత్రి 'డిడబ్ల్యూ' పేర్కొంది. ఈ ఎన్నికల్లో బిజెపి స్పష్టమైన మెజారిటీ సాధించలేకపోయిందని పేర్కొంది.

మోడీకి మిత్రపక్షాల అవసరం వచ్చిం దంటూ రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ప్రాంతీయ పార్టీలతో కలిసి నడవాల్సి ఉంటుందని పాకిస్థాన్ పత్రిక 'డాన్' పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ మార్కును దాటలేకపోయినప్పటికీ మూడోసారి అధికారంలో కొనసాగడానికి మోడీ సిద్ధమయ్యారని జియో టివి అభిప్రాయపడింది.



బుధవారం గవర్నర్ రఘుబర్‌దాస్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తున్న నవీన్ పట్నాయక్

## సిఎం పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా

### ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి కసరత్తు

### తెరపైకి కేంద్రమంత్రి, బిజెపి సీనియర్ల పేర్లు

**భువనేశ్వర్, జూన్ 5:** కళింగ రాజ్యాన్ని 25 ఏళ్లపాటు ఏకచ్ఛత్రాధిపత్యంతోఏలిన రాష్ట్రంలో ఇపుడు రారాజుకు ఓటమి తప్పలేదు. బిజు జనతాదళ్ అధ్యక్షుడుగా నవీన్ పట్నాయక్ ఒడిశాలో 25 ఏళ్లపాటు ప్రభుత్వం నడిపించారు. తొలిసారి ఓటమిఎదురయిన ఆయన ముఖ్యమంత్రి పదవికి బుధవారం రాజీనామా చేసారు. గవర్నర్ రఘుబర్‌దాస్‌కు రాజీనామా లేఖనుఅందించారు. వెంటనే రాజీనామా ఆమోదిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకూ సిఎంగా కొనసాగమని గవర్నర్ కోరారు. ఒడిశా అసెంబ్లీతోపాటు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాలు గెలుచుకుంది. మొత్తం 147 స్థానాలకుగాను బిజెపి 78 స్థానాల్లోగెలిచి మెజార్టీ మార్కును సాధించింది. బిజెడి 51, కాంగ్రెస్ 14, ఇతరులు నాలుగుచోట్ల విజయం సాధించారు. దీనితో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు బిజెపి సిద్ధమయింది. అటుమొత్తం 21 లోక్‌సభ స్థానాల్లో బిజెపి 20 స్థానాల్లో విజయదుందుభి మోగించింది. బిజుజనతాదళ్ ఒక్కస్థానం కూడా గెలవలేకపోయింది. కాంగ్రెస్‌మాత్రం ఒకస్థానం దక్కించుకుంది. పాతికేళ్ల తర్వాత ఒడిశా తెరపైకి కొత్త వ్యక్తిరానుండటంపై రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. బిజెపి తరపున కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధాన్, జోయల్ ఓరం, బిజెపి అధికార ప్రతినిధి సంబిత్‌పాత్రా, బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండా ముఖ్యమంత్రి అభ్యర్థుల రేసులో ముందున్నారు.

అయితే వీరంతా కూడా లోక్‌సభ స్థానాల్లో విజయం సాధించడంతో ఒడిశా సీఎంగా కాషాయం పార్టీ కొత్తవారిని పరిచయం చేసే అవకాశం ఉండవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. ఇపుడు నవీన్ పట్నాయక్‌కు ప్రత్యామ్నాయంగా ఎవరినితీసుకువస్తుందనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది.



## ఇండియా కూటమి సమావేశానికి ఉద్ధవ్ థాకరే దూరం

**ముంబై, జూన్ 5:** కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై చర్చించేందుకు ఇండియా కూటమి బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కూటమి నేతల సమావేశానికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేనచీఫ్ ఉద్ధవ్ థాకరే హాజరు కావడంలేదు. తొలుత ఇండియాకూటమి సమావే శానికి హాజరుకావాలని థాకరే అనున్నప్పటికీ చివరినిమిషంలో నిర్ణయం మార్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన తర ఫున సీనియర్ నేత సంజయ్‌రౌత్ సారథ్యంలోని ముగ్గురు సభ్యుల ప్రతినిధుల బృందం హాజరవుతుందని పార్టీ వర్గాల సమాచారం. ఇండియా కూటమి సమావేశానికి ఉద్ధవ్ దూరంగా ఉండటానికి కారణం ఏమిటనేది ఇంతవరకూ తెలియనప్పటికీ, భవిష్యత్తులో కూటమి ఏర్పాటు చేసే సమా వేశాలకు ఉద్ధవ్ తప్పనిసరిగా హాజరవుతారంటూ ఈపార్టీ వర్గాలుతెలిపాయి. అత్యవసరమైతే మాత్రం ఉద్ధవ్ వెంటనే ఢిల్లీకి వెళతారని కూడా ఆ వర్గాలు వివరణ ఇచ్చాయి.

## ఒకే విమానంలో నితీష్, తేజస్వి



**న్యూఢిల్లీ, జూన్5:** కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై హస్తినలో చర్చలు ఊపందుకుంటున్న తరుణంలో బీహార్ ముఖ్యమంత్రి, జనతా దళ్ యునైటెడ్ నేత నితీష్‌కుమార్, రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వియాదవ్ కలిసి ఒకే విమానంలో ప్రయాణించారు. ఉదయం 10.30 గంటలకు ఇద్దరూ విస్తారా విమానంలో ఢిల్లీకి బయలుదేరడం అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. నితీశ్‌కుమార్ సారథ్యంలోని జెడియూ ఎన్డీయేలో భాగస్వామిగా ఉండగా, ఇండియా కూటమిలో ఆర్జేడీ భాగస్వామిగా ఉంది. ఢిల్లీలో బుధవారం జరిగే ఎన్డీయే సమావేశంలో నితీష్, ఇండియా కూటమి సమావేశంలో తేజస్వి పాల్గొనే అవకాశంఉంది. ఇలాంటి కీలక తరుణంలో ఈ ఇద్దరు నేతలు కలిసి ఒకే విమానంలో ప్రయాణించడంతో మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. కొద్దినెలల క్రితం వరకు బీహార్‌లో జెడియు, ఆర్జేడీ కూటమి ప్రభుత్వం నడిచింది. నితీష్‌కు డిప్యూటీగా తేజస్వి పనిచేశారు. ఆ తర్వాత నితీష్ యూటర్న్ తీసుకుని బిజెపితో చేతులు కలిపి తిరిగి సిఎంగా పాలన కొనసాగించారు. ఈసారి ఎన్డీయేను ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తే లేదని నితీష్ పలు వేదికలపై సైతం గట్టిగానే చెప్పారు.

తాజా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో పొత్తుతో పోటీ చేసిన జెడియూ 12 సీట్లు కూడా కైవసం చేసుకుంది. అయితే ఎన్నికల ఫలితాలకు ముందు తేజస్వి చేసిన వ్యాఖ్యలు మళ్లీ నితీష్ పార్టీ మారే అవకాశాలున్నాయనే సంకేతాలనిచ్చారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నితీష్ చాలా పెద్ద నిర్ణయమే తీసుకోనున్నారంటూ తేజస్వి వ్యాఖ్యానించడంతో రాష్ట్రంలో తిరిగి రెండు పార్టీలు కలిసే అవకాశాలున్నాయనే సంకేతాలు వెళ్లాయి. ఈ క్రమంలో కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఎన్డీయే, ఇండియా కూటమి కీలక సమావేశాల కోసం ఇరువురూ ఢిల్లీకి బయలుదేరడం, ఒకే విమానంలో జర్నీ చేయడం మరోసారి ఆసక్తికరమైన చర్చకు తెర లేపింది. ఇండియా కూటమి సైతం కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై దృష్టి సారించిన నేపథ్యంలో ఏ నిమిషంలో ఏమి జరుగుతుందనే ఆసక్తి సైతం నెలకొంది. నితీష్, తేజస్వి ఒకే విమానంలో కలిసి జర్నీ చేయడంపై జెడియూ నేత త్యాగి వెంటనే స్పందించారు. ఇద్దరూ ఒకే విమానంలో ప్రయాణించడం యాదృచ్ఛికం.

జెడియూ వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదు. మేము ఎన్డీయేతోఉన్నాం, ఎన్డీయేతోనే ఉంటాం. దీనిపై మేము ఆశాభావంతోనే ఉన్నాం అని చెప్పారు. నితీష్‌కుమార్‌తో కలిసి ఒకే విమానంలో ప్రయాణించడం, ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలపై తేజస్విని మీడియా ప్రశ్నించినట్లు ఆయన ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. నితీష్, నేనూ ఒకరినొకరు అభినందించుకున్నాం. ఆ తర్వాత ఏం జరుగుతుందనే దానిపై ఓపిక పట్టండి. జరిగేది చూస్తుండండి అని సమాధానమిచ్చారు.

## ఎస్కేఎం శాసనసభా పక్ష నేతగా ప్రేమ్‌సింగ్ తమాంగ్ ఎన్నిక ఏకగ్రీవం

### సిక్కిం 11వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు



**గ్యాంగ్‌టక్, జూన్ 5:** మెజార్టీ స్థానాలతో సిక్కిం క్రాంతికారి మోర్చా ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. గెలిచిన 31 మంది ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ప్రేమ్‌సింగ్ తమాంగ్‌ను తమ శాసనసపభా పక్ష నేతగా ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఎం అధికారిక నివాసంలోజరిగిన ఈ సమావేశానికి 31 మంది కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేంతా హాజరయ్యారు. ఎస్కేఎం సెక్రటరీ జనరల్ అరుణ్ ఉప్రేతి శాసనసభా పక్ష నేతగా తమాంగ్ పేరును ప్రతిపాదించారు. సంఘా ఎమ్మెల్యే సోనమ్ లామా కూడా తమాంగ్ పేరును బలపరిచారు.

ఎస్ఎల్పీనేతగా తమాంగ్ ఎన్నికయిన అనంతరం ఎమ్మెల్యేంతా ఆయన్ను అభినందించారు. 32 స్థానాలున్న సిక్కిం అసెంబ్లీలో 31 స్థానాలు గెలుచుకుని ఎస్కేఎం అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రతిపక్షంలోని ఎస్డీఎఫ్ కేవలం ఒకే ఒక్కస్థానం గెలుచుకుంది. ప్రేమ్‌సింగ్ తమాంగ్ నేతృత్వంలో తాము రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని గెలిచిన ఎమ్మెల్యే లంతా సమావేశంలో వెల్లడించారు. సమావేశం వివరాలను తమాంగ్ తన సోషల్‌మీడియా ఖాతాలో పొందుపరిచారు. ఎన్నికైన ఎమ్మెల్యే లతో మొదటి సమావేశం నా నివాసం మింటోక్ గాంగ్‌లోజరిగిందని, ఎమ్మెల్యేలు తనపై ఎంతో నమ్మకంతో తనను నేతగా ఎన్నుకున్నారని చెపుతూ వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిక్కిం 11వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నట్లు తెలిపారు.

## బిజెపి ఎక్కువస్థానాలు సాధించకపోవడం నాదేబాధ్యత

### డిప్యూటి సిఎం బాధ్యతలనుంచి తప్పించండి: ఫడ్నవిస్ విజ్ఞప్తి

**ముంబయి, జూన్ 5:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో పార్టీమెజార్టీ స్థానాలు గెలుచుకోలేకపోవడానికి నైతికబాధ్యత వహిస్తూ డిప్యూటి సిఎం పదవికి రాజీనామా చేయాలని బిజెపి సీనియర్‌నేత దేవేంద్ర ఫడ్నవిస్ నిర్ణయించుకున్నారు. ఈమేరకు పార్టీ అధిష్టానాన్ని తనను డిప్యూటి సీఎంనుంచి తప్పించాలని కోరారు. మహారాష్ట్రలో పార్టీకి జరిగిన నష్టానికి తాను పూర్తి బాధ్యత వహిస్తున్నానని, హైకమాండ్ తనను మంత్రిత్వబాధ్యతలనుంచి రిలీవ్‌చేయాలని కోరుతున్నట్లు ఫడ్నవిస్ వెల్లడించారు. ఎన్నికల ఫలితాలనురైతాంగసమస్యలే ప్రభావితంచేసాయని ఆయనభావించారు. 2020/21 నుంచి కూడా జాతీయ స్థాయిలోనిరసనలు వ్యక్తం అయ్యాయని, రైతుల నిరసన పార్టీ ఓటు బ్యాంకును దెబ్బతీసిందని ఫడ్నవిస్ అన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తున్నట్లు విపక్షాలు తప్పుడు ప్రచారంచేసాయని, బిజెపికి 400 స్థానాలు వస్తే రాజ్యాంగం రద్దుచేసే కుట్రచేస్తోందని కాంగ్రెస్ విషప్రచారంచేసిందని ఇదికూడా కొంత ఎన్నికలపై ప్రభావంచూపించిందన్నారు. ఇక మరాఠా ఉద్యమం, ముస్లింల ఓటుబ్యాంకు పార్టీ ఓటమికి ముఖ్యకారణాలుగా నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఉద్ధవ్‌థాకరే ఆధ్వర్యంలోని అవిభాజ్య శివసేన తోకలిసి మొత్తం25 స్థానాల్లో 23స్థానాలను గెలిచింది. శివసేన 23 స్థానాల్లో పోటీచేసి 18 స్థానాలు గెలిచింది. ఆనాడు ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా కొనసాగారు.

ఈసారి చీలిక ఎన్సీపీ, శివసేనలు ఫడ్నవిస్‌ను ఎంవిఎ ప్రభుత్వాన్ని గద్దెదించేం దుకు ఉపకరించాయే కానీ ఎన్నికల్లోప్రభావం చూపించలేదు. కేవలం తొమ్మిది స్థానాలు మాత్రమే షిండే శివసేన,అజిత్‌వర్గం శివసేనలు గెలుచుకున్నాయి. 19స్థానాల్లో పోటీచేస్తే అజిత్ కేవలం ఎనిమిది స్థానాల్లో మాత్రమే గెలిచారు. అదే శరద్‌పవార్ ఎన్సీపీ థాకరే శివసేన 12 స్థానాల్లో పోటీచేస్తే ఎనిమిది, 21స్థానాల్లో పోటీ చేసిన ఎన్సీపీ తొమ్మిది, కాంగ్రెస్ 15 స్థానాల్లో పోటీచేస్తే13 గెలిచాయి. మొత్తం మహారాష్ట్రలోని 48 స్థానాల్లో ఎన్సీపీ,సేన, కాంగ్రెస్‌లకు కలిపి వచ్చిన 30స్థానాలు ఎన్డీయే కూటమి మెజార్టీని దెబ్బతీసాయి. ఇండియా బ్లాక్‌కు బిజెపి ఆధిపత్యంకట్టడిచేసే వీలుకలిగింది.

## కచ్ తీరంలో 130 కోట్ల డ్రగ్స్ పట్టివేత



**అహ్మదాబాద్, జూన్ 5:** గుజరాత్‌లోని కచ్ తీరంలో యాంటి టెర్రరిస్టు స్క్వాడ్ నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో 130 కోట్ల విలువైన కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. గాంధీగ్రామ్ పట్టణ సమీపంలోని మిథిరోహర్ గ్రామంలో ఎటిఎస్ బృందం ఈ భారీ డ్రగ్స్‌ను గుర్తించింది. ఈ తీరంలో ఎవరికీ చెందనివిగా 13 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో 130 కోట్లరూపాయలుగా ఉంటుంది. ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించారు. స్మగ్లర్లు బహుశా ఈప్రాంతంలో ఈ డ్రగ్స్‌ను దాచిపెట్టి ఉంచినట్లు చెపుతున్నారు. కచ్ ఈస్ట్ డివిజన్ ఎస్‌పి సాగర్ బాగ్మార్ మాట్లాడుతూ అధికారుల కంటపడకుండా ఉండేందుకు దాచిపెట్టిఉండవచ్చని గుజరాత్‌లో ఇదొక భారీ డ్రగ్స్ మొత్తం పట్టుకున్నామని అన్నారు. ఎటిఎస్, ఎస్ఒజి సంయుక్త ఆపరేషన్‌లో మొత్తం 13 ప్యాకెట్ల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నామన్నారు. నిషేధిత మత్తుపదార్థం గత ఏడాది ఇదే ప్రాంతంలో కూడా పట్టుకున్నారు. గత ఏడాది సెప్టెంబరులో మిథిరోహార్‌గ్రామంలోనే భారీ మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో కచ్ ఈస్ట్ పోలీసులు80 ప్యాకెట్లను స్వాధీనంచేసుకున్నారు. ఒక్కొక్క ప్యాకెట్ ఒక కిలో ఉంటుందని, అంతర్జాతీయ మార్కెట్‌లో వీటి విలువ 800 కోట్లవరకూ ఉంటుందని పోలీసులు తెలిపారు.

## జైలునుంచి ఎన్నికైన ఇద్దరు ఎంపీలు





**న్యూఢిల్లీ, జూన్ 5:** ఉగ్రవాదం అభియోగాలపై ప్రస్తుతం జైలుఏలో ఉన్న ఇద్దరు నాయకులు పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. 18వ లోక్‌సభకు వీరిద్దరు ఎన్నిక కావడం ఇపుడు తీవ్రచర్చకు దారితీసింది. చట్టాలుసైతం వీరు సమావేశాల్లో పాల్గొనేందుకు అనుమతిస్తోంది. పార్లమెంటుసభ్యులుగా వీరు రాజ్యాంగ బద్ధంగా ప్రమాణ స్వీకారం కూడా చేయవచ్చని సూచిస్తోంది. మంగళవారం ప్రకటించిన లోక్‌సభ ఫలితాల్లో విప్లవధోరణులున్న సిక్కు ప్రభోదకుడు అమృత్‌పాల్‌సింగ్ పంజాబ్‌లోని ఖదూర్‌సాబ్ స్థానంనుంచి గెలిచారు. అలాగే ఉగ్రవాదులకోసం నిధులు సమీకరించి అందచేసారన్న ఆరోపణలపై షేక్ అబ్దుల్ రషీద్‌ను ఎన్ఐఎ అరెస్టుచేసి జైలుకు పంపించారు. రషీద్‌ను ఎక్కువగా ఇంజనీర్ రషీద్‌గా పిలుస్తారు. జమ్ముకాశ్మీర్‌లోని బారాముల్లా స్థానంనుంచి ఆయన ఎన్నికయ్యారు. 2019 ఆగస్టు తొమ్మిదవ తేదీనుంచి రషీద్ తీహార్‌జైలులో ఉన్నారు. ఉగ్రవాదులకు నిధుల సాయం ఆరోపణలపై ఆయన్ను అరెస్టుచేసారు. అలాగే సిక్కునేత అమృత్‌పాల్‌సింగ్‌ను కూడా జాతీయభద్రతా చట్టం కింద అరెస్టుచేసి అస్సాంలోని దిబ్రూఘర్ జైలులో ఉంచారు. ఇపుడు ఈజైలులో ఉన్న ఇద్దరు కొత్తగా ఎన్నికల్లో ఎంపిలుగా గెలిచారు. వారు ప్రమాణ స్వీకారానికి చట్టం అనుమతిస్తుందా అన్నప్రశ్నలు లేచాయి. లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ పిడిటి ఆచారి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధిగా ప్రమాణస్వీకారం ఆయనకున్న హక్కు అని అన్నారు. అయితే

**వీరి ప్రమాణస్వీకారం ఎలా?**

ప్రస్తుతం జైలులో ఉన్నందున సంబంధిత అధికారులనుంచి ముందుగా వారు అనుమతులు తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. ప్రమాణ స్వీకార వేడుకకు భద్రతతో వచ్చి ప్రమాణ స్వీకారంచేయవచ్చన్నారు. ఆ తర్వాత మళ్లీ వారు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని ఆయన వివరించారు. రాజ్యాంగంలోని 101వ అధికరణం(4) ప్రకారం చూస్తే స్పీకర్ అనుమతితో సభ్యులు హాజరు కాకపోవచ్చని కూడా స్పష్టంచేస్తోందన్నారు.

ప్రమాణస్వీకారంచేసిన తర్వాత వారు సభలకు హాజరుకాలేకపోతున్నట్లు కారణాలు చెపుతూ స్పీకర్‌కు లేఖరాయాల్సి ఉంటుంది. స్పీకర్ వారి విజ్ఞప్తులను హౌస్‌కమిటీకి పంపించి సిఫారసులు కోరతారు. కమిటీ నిర్ధారిస్తే సభలో ఓటింగ్‌పెట్టి మెజార్టీ ప్రకారం స్పీకర్ నిర్ణయాన్ని ప్రకటిస్తారు. అయితే ఇంజనీర్ రషీద్ కానీ అమృత్ పాల్‌సింగ్‌కానీ కనీసం రెండేళ్ల శిక్షకు గురయితే వారి స్థానాలను కోల్పోతారు. 2013 సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా రెండేళ్ల జైలుశిక్ష పడితే వారు చట్టసభల్లో సభ్యులుగా అనర్హులవుతారు. అలాగే ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉన్న సెక్షన్ 8(4) ను కూడా రద్దుచేసారు. ఎంపి ఎమ్మెల్యేలకు మూడునెలలు గడువును సుప్రీంకోర్టు రద్దుచేసింది.

## హిమాలయాల్లో ప్రమాదం ..ట్రెక్కింగ్ చేస్తూ నలుగురి మృతి!



**వారణాసి, జూన్ 5:** హిమాలయ పర్వతాలోని సహస్రతల్ ప్రాంతంలోవాతావరణం అనుకూలించకపోవడంతో నలుగురు ట్రెక్కర్లు మృతి చెందారు. మరో 18 మంది మంచులో చిక్కుకుపోయారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముగ్గురు స్థానిక గైడ్‌లతో పాటు కర్ణాటకకు చెందిన 18 మంది ట్రెక్కర్లు, హిమాలయాల్లో 4,100- 4,400 మీటర్ల ఎత్తులో ఉన్న సహస్రత్ ఆల్పైన్ సరస్సు వద్ద బుధవారం ట్రెక్కింగ్ చేస్తుండగా మంచులో చిక్కుకుపోయారు. వీరిలో నలుగురు మరణించగా మరో 18 మంది జాడ తెలియరాలేదని అధికారులు తెలిపారు. హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ 'మనేరి' ద్వారా 22 మంది సభ్యుల ట్రెక్కింగ్ బృందం మే 29న ఉత్తరకాశీ నుంచి 35 కి.మీ. దూరంలో ఉన్న ట్రెక్కింగ్ పాయింట్‌కు చేరుకుందని ఉత్తరకాశీ జిల్లా మేజిస్ట్రేట్ మెహర్బన్ సింగ్ బిష్ట్ తెలిపారు. జూన్ 7 నాటికి బృందం తిరిగి రావాల్సి ఉందని, కానీ చివరి బేస్ క్యాంప్ నుంచి సహస్రతల్‌కు చేరుకునేసరికి వాతావరణం సరిగా లేకపోవడంతో వారు దారి తప్పారని బిష్ట్ చెప్పారు. అనంతరం బృందంలోని నలుగురు సభ్యులు మరణించారని, ఇతరులు చిక్కుకుపోయారని ట్రెక్కింగ్ ఏజెన్సీ నిర్ధారించింది. వారు ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ఏరియల్ రెస్క్యూ ఆపరేషన్లు చేపట్టామని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు. చిక్కుకుపోయిన వారిని రక్షించాలని, మరణించిన వారి మృతదేహాలను గుర్తించాలని భారత వైమానికదళాన్ని అభ్యర్థించామన్నారు. అటవీశాఖకు చెందిన 10మంది సభ్యుల రెస్క్యూ టీమ్, ఎస్డీఆర్ఎఫ్ బృందం బుధవారం ఉత్తరకాశీ నుంచి బయలుదేరాయని పేర్కొన్నారు. ఉత్తరకాశీ జిల్లా ఆసుపత్రి, భట్వాడీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను అప్రమత్తం చేశామని, 14 మంది రక్షణ సిబ్బంది, ఒక వైద్యుడి ఘటనా స్థలానికి పంపామని అధికారులు తెలిపారు. క్షతగాత్రులు వెంటనే తరలించామని హెలికాప్టర్, అంబులెన్స్‌లను సిద్ధం చేశామన్నారు.

## ఒక్కస్థానం కూడా గెలవలేకపోయిన బిఎస్పీ



**న్యూఢిల్లీ, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి పోటీచేసిన బహుజన్‌సమాజ్ పార్టీకి ఒక్కస్థానం కూడా లభించలేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిఎస్‌పి 10 స్థానాలను ఉత్తరప్రదేశ్‌లో గెలుచుకుంది. ఆనాడు సమాజ్‌వాది పార్టీతో పొత్తులవల్ల గెలిచింది. ఈసారి పోటీచేసిన స్థానాల్లో ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోయింది. ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితాలప్రకారం బిఎస్‌పి ఓటుషేర్ సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉత్తరప్రదేశ్‌లో తొమ్మిదిశాతానికి చేరుకుంది. రాష్ట్రంలోని 17 రిజర్వుడు స్థానాల్లోకూడా తన సత్తా చూపించలేకపోయింది. వీటిలో ఎస్‌పి ఎనిమిది కాంగ్రెస్ ఒకస్థానంలో గెలిచాయి. బిజెపి ఎస్సీ రిజర్వుడు స్థానాల్లోకూడా గణనీయంగా తగ్గింది. 2019లో 15స్థానాలు గెలిచిన బిజెపి ఈసారి ఏడు స్థానాలతోనే సరిపెట్టుకుంది. 2024 ఎన్నికల్లో పార్టీ ఘోరంగా పరాజయం పాలయింది. 2019 ఎన్నికల్లో 19శాతం ఓటుషేర్‌ను సాధించి పదిసీట్లను లోక్‌సభకు సాధించుకోగలిగిన పార్టీ ఇపుడు అసలు ఒక్క స్థానం కూడా గెలవలేకపోయింది. 2012నుంచి పరిశీలిస్తే ప్రతి ఎన్నికలోను బిఎస్‌పి ఓటుషేర్ తగ్గుతూ వస్తోంది. 2007 అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి 403 స్థానాలకుగాను 206 స్థానాల్లో గెలిచింది. 31శాతం ఓట్లు సాధించింది. 2012 అసెంబ్లీఎన్నికల్లో బిఎస్పీ 80 స్థానాలకు పడిపోయింది. ఓట్లశాతం కూడా 26కు క్షీణించింది. అలాగే 2017లో పార్టీ 19 స్థానాలకు పరిమితం అయింది. ఇక 2009 లోక్‌సభ ఎన్నికల్లో మాయా వతి కొన్ని సీట్లు గెలుచుకోగలిగింది. 20 లోక్‌సభ స్థానాలు గెలిచింది. 27శాతం ఓట్లు సాధించింది. 2019లో పదిసీట్లు ఎస్పీ మద్దతుతో గెలిచింది. పార్టీ వచ్చినప్పటినుంచి కూడాబిఎస్పీ గణనీయంగా పడిపోతూ వచ్చింది. పార్టీకి ఇక భవిష్యత్తు ఉండదని రాజకీయ నిపుణులు చెపుతున్నారు. ముస్లిం మెజార్టీ జనాభా ఉన్న స్థానాల్లో అదే సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకు టికెట్లుఇచ్చినా కూడా వారు గెలవకపోవడంపై మాయావతి తీవ్ర అసహనానికి గురయ్యారు.



## సిఎం రేవంత్‌రెడ్డిని అభినందించిన టిపిసిసి కార్యవర్గం

**హైదరాబాద్,జూన్ 5,ప్రభాతవార్త:**పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ సాధించిన ఫలితాలపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టిపిసిసి కార్యవర్గం బుధవారం జూబ్లి హిల్స్‌లోని ఆయన ఇంటి వద్ద కలుసుకొని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి సత్కరించింది. తెలంగాణలో గతంలో మూడు పార్లమెంట్ స్థానాలకు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ ఎంపిల బలంను ఎనిమిది చేర్చడం రేవంత్‌రెడ్డి నాయకత్వ పటిమకు నిదర్శనమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ కొనియాడారు. ఇది తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌పై ఉన్న నమ్మకంతో ఇచ్చిన తీర్పుగా ఆయన అన్నారు. రేవంత్‌ను అభినందించిన బృందంలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, రాజ్యసభసభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎంపి మల్లురవి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి ఫహీం ఖురేషీ, ఈరవత్రి అనిల్ ఉన్నారు.

# 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

### ఒకరి అరెస్ట్, ముగ్గురు పరార్

### వివరాలు తెలిపిన రామగుండం సిపి



బుధవారం పట్టుబడిన నకిలీ విత్తనాలను చూపుతున్న పోలీసులు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధి నీల్వాయి పోలీసులు, వ్యవసాయాధికారి సంయుక్తంగా బుధవారం నకిలీ పత్తి విత్తనాల గురించి నమ్మదగిన సమాచారం అందుకొని వేమనపల్లి మండలం వ్యవసాయాధికారితో కలిసి వేమన పల్లిలో ఫెర్రీ పాయింట్‌కి వెళ్లి ఎద్దుల బండి ద్వారా అక్రమంగా తరలిస్తున్న నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి అరెస్ట్ వివరాలను తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్న మహారాష్ట్రలోని గడ్చిరోలి తాలుకా కోటపల్లి గ్రామానికి చెందిన కోల సాయి కిరణ్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. పోలీసులను చూసి మరో ఇద్దరు కోల రమేష్, సుమిత్ పరారీ అయినట్లు తెలిపారు. పట్టుకున్న నకిలీ విత్తనాల విలువ రూ.6.75లక్షలు ఉంటుందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలను మంచిర్యాల జిల్లాట విక్రయించి, అధిక లాభం పొందాలని అనుకున్నారని తెలిపారు. పట్టుకున్న నకిలీ విత్తనాలు, నిందితుడు, ఎద్దుల బండిని నీల్వాయి పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాలను, నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యత ప్రదర్శించిన నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్, కానిస్టేబుల్ రాజేందర్, రాజశేఖర్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు. రివార్డ్ అందించారు. సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యాం పటేల్ పాల్గొన్నారు.

## బలగం మొగిలయ్యకు మెరుగైన వైద్య చికిత్సలు అందించండి

### మంత్రి దామోదర ఆదేశం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** బలగం సినిమాలో నటించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న నటుడు, బుడగ జంగాల కళాకారుడు బలగం మొగిలయ్యకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధికారులను ఆదేశించారు. బుధవారం మొగిలయ్య తీవ్ర అస్వస్థత గురైన విషయం తెలుసుకుని తక్షణం స్పందించిన మంత్రి ఆయన ఆరోగ్య పరిస్థితిపై మంత్రి వరంగల్ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడారు. వరంగల్ డీఎంహెచ్‌వోతో పాటు ఎంజిఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ సైతం మొగిలయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే,మంత్రి ఆదేశాల మేరకు మొగులయ్యకు డయాలసిస్‌కు అవసరమైన మందులను జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు అందించారు.

## పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

### నివాసంలో మొక్కలు నాటిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:**పర్యావరణాన్ని కాపాడటం సామాజిక బాధ్యత అనీ, దీనిని ప్రతీ ఒక్కరూ పాటించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని తన నివాస ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్ని ఆరోగ్యంగా రక్షించుకోవాలన్నా మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్నా ప్రతీ పౌరుడూ విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే విధంగా పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వాములం కావాలన్నారు. పిల్లలకు ప్రతీ రోజూ మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలని పేర్కొన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా ప్లాస్టిక్ వాడటం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పెరుగుతున్నదన్నారు. తెలంగాణ ప్రతి బిడ్డ ఈ రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించుకుని కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ పరిరక్షణ తోనే మానవాళి మనుగడ

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, జూన్5,ప్రభాతవార్త:**పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంతో అనేక విపత్తులు వస్తున్నాయని కిసాన్ కాంగ్రెస్ సెల్ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి బుధవారం మొక్కను నాటినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబాయ్‌లో అకాల అతి వర్షంతో అతలాకుతలమైందని ఆయన గుర్తుచేశారు. ఇప్పుడు కాలాలు అన్ని వ్యత్యాసాలు చూస్తున్నాం అని ఆయన అన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోకుండా పర్యావరణాన్ని రక్షించుకోవాలి అని ఆయన తెలిపారు. పర్యావరణ సమతుల్యత లేక హైదరాబాద్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. రాష్ట్రంలో వడగాల్పులవల్ల 97మంది మృతి చెందారని గుర్తుచేశారు. గ్లోబల్ వార్మింగ్ నుంచి పర్యావరణం కాపాడుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన కోరారు.

## తక్కువ పంటకాలం వరి వంగడాల ఆవిష్కరణ జరగాలి

### నేటి నుంచి మూడు రోజులు గ్లోబల్ రైస్ సదస్సు

### సివిల్ సప్లయ్ కమిషనర్ డిఎస్ చౌహాన్



బుధవారం సివిల్ సప్లయ్ కమిషనర్ డిఎస్‌చౌహాన్‌తో భేటీ అయిన గ్లోబల్ రైస్ సదస్సు నిర్వాహకులు

**హైదరాబాద్,జూన్ 5,ప్రభాతవార్త:** అతితక్కువ పంటకాలం నీటి వినియోగం వరి వంగడాల ఆవిష్కరణ జరిగితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారభద్రత సాధించడానికి వీలవుతుందని సివిల్‌సప్లయ్ కమీషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. గ్లోబల్ రైస్ సదస్సు నిర్వాహకులు ఇంటర్నెషనల్ కమోడిటివ్ ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు,సిఇవో జెరెమీ జ్వింగర్, ఐఆర్ఆర్ఐ మాజీ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా.సమారెండు మహంతి,ప్రొఫేసర్ జానయ్య అల్డాస్,మెర్సిడెస్ జోన్ బుధవారం సివిల్ సప్లయ్ కమిషనర్ డిఎస్ చౌహాన్‌తో సమావేశమైనారు.ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో గురువారం నుంచి మూడు రోజులు జరుగుతున్న "గ్లోబల్ రైస్ సమిట్‌కు" 140 దేశాలకు చెందిన నవీన పద్దతులు అనుసరించే వరిరైతులు, ఎగుమతి దారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయ ఉత్పత్తుల పారిశ్రామిక వేత్తలు, వివిధ వరి ధాన్యం కొత్త వంగడాల రూపకల్పన కర్తలు హాజరుకాబోడం తెలంగాణకు గర్వకారణంగా ఉందని ఆయన హర్షం తెలిపారు. తెలంగాణలోని వివిధ వరిధాన్యం రకాలను వంగడాలను అంతర్జాతీయ సమాజకంకు పరిచయం చేసే అవకాశం కూడ ఉందని అన్నారు. వరిధాన్యం సాగులో నాణ్యతా ప్రమాణాలు పెంచుకోవడానికి అంతే కాకుండా తెలంగాణ వరివిత్తన పరిశ్రమ అభివృద్ధికి ఈ సదస్సుతోడ్పాటు నిస్తుందని ఆయన తెలిపారు.

## నీట్-2024 ఫలితాల్లో నారాయణ రికార్డ్‌ల విజయ పరంపర!

### 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 8 ఫస్ట్ ర్యాంకులు నారాయణవే




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2024 ఆలిండియా ఓపెన్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 720కి 720 మార్కులతో ఆలిండియా ఓపెన్ కేటగిరీల్లో 8 ఫస్ట్ ర్యాంకులు సాధించి నారాయణ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. సామ్ శ్రేయాస్ జోసెఫ్ ఆలిండియా 1వ ర్యాంక్‌తో సంచలన విజయం నమోదు చేసుకున్నాడు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో కె.సందీప్ చౌదరి, షాహ్,పి.ఆదిత్యకుమార్, శశాంక్ శర్మ,,ఈషా కొఠారి,ప్రాచిత, దర్శ్‌పగ్ దార్... మొత్తం 8 మంది నారాయణ విద్యార్థులు ఫస్ట్ ర్యాంకులు సాధించి ఆల్‌టైమ్ రికార్డ్ సాధించారని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. అలాగే 715 మార్కులు సాధించిన వారిలో 13 మంది నారాయణ విద్యార్థులు ఉండగా, 710 మార్కులు సాధించిన వారిలో 20 మంది నారాయణ విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సిఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకులు సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సిబిఎస్ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలిపారు. సిబిఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా ఫిజిక్స్,కెమిస్ట్రీలతో సిబిఎస్ఈ వారు తయారు చసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యావిధానాన్ని పరిగణలోకి తీసుకోవటం వల్లనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంక్‌లు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు.

## దేశంలో సమాజం, యువత రాహుల్ వైపు

### రాజకీయ లబ్ది కోసమే మత విద్వేషాలు

### కేంద్రం రైతుల పెట్టుబడికి అనుగుణంగా మద్దతు ధర పెంచాలి: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



బుధవారం జగిత్యాలలోని ఇందిరాభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతదేశంలో సమాజం యువత రాహుల్‌గాంధీ వైపు చూస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ రాజకీయ లబ్ది కొరకు మత విద్వేషాలు రెచ్చగొట్టాలని ప్రయత్నించిందని, ముస్లింలను బూచిగా చూపి హిందూ ఓట్లను మభ్యపెట్టి రాజకీయాలు చేశారని,రెండు నెలల్లో అబికి బార్ చార్ సౌ పార్‌ను మూడు వందల లోపు తీసుకువచ్చామని అదే సమయంలో కాంగ్రెస్ సంఖ్య పెంచుకున్నామని అన్నారు. యుపిలో ఇండియా కూటమే అత్యధిక స్థానాలు గెలుచుకుందని,హిందువులకే కాకుండా యావత్ ప్రపంచానికి శ్రీరాముడు ఆదర్శ మూర్తి,కానీ రాజకీయాలకు వాడుకోవడం స్థానికులు జీర్ణించుకోలేక పోయారని,దైవ దూతగా మోడీ ప్రచారం చేసుకోవడం పట్ల నార్త్ ఇండియా జీర్ణిం చుకోలేదని అన్నారు.ఇండియా కూటమి ఈ స్థాయికి రావడం రాహుల్‌గాంధీ విజయమేనన్నారు. స్వంతంగా కాంగ్రెస్ 99 సీట్లు సాధించడం సంతోషకరమన్నారు.అధిక రైతాంగం ఉండే పంజాబ్‌లో ఆప్,కాంగ్రెస్ పోటీ పడ్డాయి కానీ బిజెపి పోటీలో ఉండలేకపోయిందని అన్నారు.వ్యవసాయంపై దేశం ఆధారపడి ఉందని,మినిమం సపోర్టు ప్రైజ్ అందేలా చూడాలని సూచించారు.బిఆర్ఎస్ ఆత్మబలిదానం చేసుకొని బిజెపికి అండగా నిలిచిందన్నారు. 2023 ఎన్నికలతో పోలిస్తే కాంగ్రెస్ ఓటు షేర్ పెరిగిందని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వగ్రామంలో కాంగ్రెస్‌కు 40 శాతం ఓట్లు షేర్ చేసుకున్నామని అన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో ఓటింగ్ జరిగితే 40 వేల మెజార్టీ వచ్చేదని అన్నారు.జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం, నిజాంబాద్ పార్లమెంట్ ప్రజలకు,కార్యకర్తలకు నా కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,నాయకులు బండ శంకర్,దుర్గయ్య,కొత్త మోహన్,గుంట జగదీశ్వర్,బండ భాస్కర్‌రెడ్డి, రాధా, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణతో పాటు, మరో నాలుగు రాష్ట్రాల్లో డ్రోన్లు

### డ్రోన్ టెక్నాలజీ సంస్థతో ఇఫ్కో భాగస్వామ్యం

**హైదరాబాద్, జూన్5, ప్రభాతవార్త:** తెలంగాణ తో పాటు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయంలో రైతులకు సహకారిన్ని అందివ్వాలని ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో) నిర్ణయించింది. ఇందులో భాగంగా పంటలపై వచ్చే తెగుళ్లు, వైరస్ తదితర వాటిని అడ్డుకునేందుకు అవసరమైన పురుగు మందుల వాడపై డ్రోన్లను వినియోగించేందుకు చర్యలు చేపట్టింది. వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకాన్ని విస్తృత పరచేందుకు డ్రోన్ టెక్నాలజీ కంపెనీ థానోస్‌తో ఇఫ్కో భాగస్వామ్యం చేసుకుంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో చేసుకున్న ప్రతిపాదనల ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లోని దాదాపు 10 లక్షల ఎకరాల విస్తారమైన సాగు భూమిలో థానోస్ టెక్నాలజీస్ ఏరియల్ స్ప్రేయింగ్ చేస్తుంది. ఇందుకోసం వాయు డ్రోన్, ఏరోటిక్స్ టెక్నాలజీస్, ఎలక్ట్రా అగ్రినగ్రీన్‌తో సహా డ్రోన్ సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి పని చేస్తుందని ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ లిమిటెడ్ వెల్లడించింది. సరైన సమయానికి పంటలపై సస్యరక్షణ చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా పంటలపై పురుగుల మందులను చల్లడానికి 500 డ్రోన్లను వాడనున్నారు. ఇక ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోపరేటివ్ సంస్థ రసాయనాలు వాడే రైతులకు థానోస్ ఇన్సెంటివ్స్ కూడా ఇస్తుందని సంస్థ అధికారులు తెలిపారు.

# ఊయల చీరే ఉరితాడైంది



అనూష (ఫైల్)

**చిన్నచింతకుంట,జూన్5 ప్రభాతవార్త :** ఉయ్యాల చీర ఉరితాడుగా మారి చిన్నారి మృతి చెందిన ఘటన బుధవారం ఉంద్యాల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గొల్ల కురుమూర్తి, శైలజ దంపతులకు అనూష (11) వనపర్తి జిల్లా ఆత్మకూరులోని ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతుంది. బుధవారం ఉదయం ఇంటివయందు సజ్జాకు చీరతో వేసిన ఉయ్యాలను ఊగేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు చీర గొంతుకు బిగుసుకోగా దీనిని గమనించిన తల్లి భర్తకు విషయాన్ని తెలిపింది. చుట్టుపక్కల వాళ్ళ పాపను అమరచింతలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందిందని డాక్టర్లు తెలిపారు. దీంతో అల్లారు ముద్దుగా పెంచు కున్న కూతురు మరణించడంతో తల్లి దండ్రుల రోదనలు మిన్నంటాయి.

## సమష్టికృషితో అభివృద్ధిని ప్రజలవద్దకు తీసుకెళదాం

### భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ రాజగోపాల్‌ను అభినందించిన రేవంత్

**హైదరాబాద్, జూన్ 5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజాప్రతినిధులం సమష్టికృషితో అభివృద్దిని ప్రజల వద్దకు తీసుకెళ్ళి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రతి ఎన్నికల్లో విజయం సొంతం చేసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హితవు చెప్పారు. బుధవారం భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ మనుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలోని పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, వేముల వీరేశం, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్ మాజీ శాసనసభ్యులు జనగాం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువగా ఆయన వారిని ప్రత్యేకంగా అభినందించారు. చామల కిరణ్‌కుమార్ రెడ్డికి భారీ మెజార్టీ రావడానికి రాజగోపాల్‌తోపాటు ఎమ్మెల్యేలు బాగా కృషిచేశారని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందు ఉదయం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆయన సతీమణి కొమటిరెడ్డి లక్ష్మిని కూడా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అక్కడ నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్ళి ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఆయన ఆశిస్సులు స్వీకరించారు.

# జియో థర్మల్‌పై సింగరేణి దృష్టి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** బొగ్గుతో పాటు, విద్యుత్, ఇతర ఖనిజాల ఉత్పత్తిపై సింగరేణి దృష్టి సారించింది. ఇందులో భాగంగా జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని కీలక నిర్ణం తీసుకుంది. ఈ విధానంలో భూమి లోపలి పొరల్లో నుండి లభించే వేడి నీటి ఆవిరితో విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్రయత్నాలను ఆరంభించనుంది. ఇందుకు గాను వచ్చే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ (ఓఎన్‌జిసి)ను భాగస్వామ్యం చేసుకోనుంది. తద్వారా జియో థర్మల్ ప్లాంట్లను నిర్మించే ఆలోచన సింగరేణి యాజమాన్యం చేస్తోంది. ఇందులో భాగంగా ఈ జియో థర్మల్ పద్దతిలో ప్రాథమికంగా 200 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే మణుగూరు ప్రాంతంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన జియో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం విజయవంతం అయింది. ఇందుకు గాను సింగరేణి తన సొంత అవసరాల కోసం ఆ ప్రాంతంలో 4 బోర్లు వేసి, వీటికి మోటార్లు లేకుండానే భారీగా వేడి జలాలు ఉబికి వచ్చేలా చేయగలిగింది. 65 నుండి 80 డిగ్రీల వేడితో ఉన్న ఈ జలాలు భూమి లోపలి నుండి బయటకు రాగానే ఆవిరవుతున్నాయి. ఈవిధంగా ఈ ప్రాంతాల్లో భూగర్భంలో వేడి జలాలు కనీసం 20 సంవత్సరాల పాటు లభ్యమవుతాయని సింగరేణి అధికారులు అంచనా వేస్తున్నారు.

## నీట్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ అభినందనీయం: మంత్రి పొన్నం

**హైదరాబాద్, జూన్5, ప్రభాతవార్త :** బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు ఈ ఏడాది నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారు.171మంది విద్యార్థులు నీట్‌పరీక్ష రాయగా, వారిలో 135 మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఇందులో 120 మంది బాలికలు, 15 మంది బాలురు ఉన్నారు. అబ్బాయిల లో ఎం చందు 33వ ర్యాంక్, వినీత్ రెడ్డి 3410 ర్యాంక్, కె.రమేశ్ 22083 ర్యాంకు సాధించారు. కాగా,అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఫలితాలు సాధించాలనీ, ఆకాంక్షించారు. ఇప్పటికే గురుకులాలకు గ్రీన్ చానెల్ ద్వారా మెస్‌చార్జీలు చెల్లిస్తున్నామనీ, వారికి గురుకులాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని వాటికి సంబంధించిన పనులుకూడా ప్రారంభమైనట్లు చెప్పారు.

## రైతులకు తక్కువ ఖర్చుతో ఎలక్ట్రిక్ పవర్ టిల్లర్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** రైతులకు ప్రధానంగా సన్న, చిన్న కారు అతి తక్కువ ఖర్చుతో వ్యవసాయ పనులు చేసుకునేందుకు వీలుగా ఉండే విద్యుత్‌తో నడిచే టిల్లర్ అందుబాటులోకి వచ్చింది. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (ఐఆర్‌సీఎస్) ఆధీనంలోని సెంట్రల్ మెకానికల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ దీన్ని రూపొందించింది. టిల్లర్ ఈ ఎలక్ట్రిక్ పేరుతో తయారు చేసిన ఈ టిల్లర్ రెండు హెక్టార్ల లోపు వ్యవసాయ భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులకు సమర్థవంతంగా పని చేస్తుందని రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వెల్లడించింది. దీనికి ప్లష్ ఐరన్ వీల్స్, కల్టివేటర్, రిడ్జర్ వంటి వ్యవసాయ పనిముట్లను అమర్చుకొని పొలం పనులు చేసుకోవచ్చని కేంద్ర శాస్త్ర,సాంకేతిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ ఎలక్ట్రిక్ టిల్లర్ వినియోగంవల్ల దాదాపు 85 శాతం ఖర్చు తగ్గుతుందని, దీనికి సోలార్ డిసి, ఏసీ చార్జింగ్ సదుపాయాలు కూడా ఉన్నట్లు తెలిపింది. ఇది 500 కిలోల బరువును సైతం మోయగలదని, దీనికి ట్రాలీ జత చేసి ఉంటుందని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పేర్కొంది.

## పామాయిల్ సాగుకు 67,500 దరఖాస్తులు

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:**రాష్ట్రంలో పామాయిల్ సాగు నిమిత్తం 67,500 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు ఉద్యాన శాఖ దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్‌ను సాగు చేయాలనే లక్ష్యాన్ని కలిగి ఉన్నట్లు ఉద్యాన శాఖఅధికారులు వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రణాళికను సిద్దం చేయడం జరిగిందని చెబుతున్నారు.

ఇందుకు గాను 18 వేల మంది రైతులు తమపేర్లను నమోదు చేయించు కున్నారు. వర్షాలు ప్రారంభం కాగానే దరఖాస్తు చేసుకున్న రైతులకు పామాయిల్ మొక్కలు ఇచ్చేందుకు ఉద్యాన శాఖ ఏర్పాట్లుచేస్తోంది. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో 2.03 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతోంది.

### తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభకు పోటీచేసిన ఇద్దరు విశ్రాంత ఐపిఎస్‌లు

# ఎపిలో తెన్నేటి గెలుపు, తెలంగాణలో ఆర్ఎస్‌పి ఓటమి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు విశ్రాంత ఐపిఎస్ అధికారులు వేరు వేరు పార్టీల నుంచి పోటీ చేయగా ఇందులో ఎపిలో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన తెన్నేటి కృష్ణప్రసాద్ విజయం సాధించగా తెలంగాణలో బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఓటమి పాలయ్యారు. వీరిద్దరి ప్రస్థానం ఒకసారి పరిశీలిస్తే తెన్నేటి కృష్ణ ప్రసాద్ 1986 బ్యాచ్ ఉమ్మడి ఎపి కేడర్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపిలో పలుచోట్ల పనిచేసిన ఆయన దళిత సామాజిక వర్గానికి చెందిన వారు. సిఐడి చీఫ్‌గా, పోలీసు కంప్యూటర్ సైన్స్ బాస్‌గా ఆయన పనిచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కృష్ణప్రసాద్‌కు తెలంగాణ కేడర్ కేటాయించారు. 2017లో తెలంగాణ రాష్ట్ర రెండవ డిజిపి ఎంపిక సమయంలో ఆయన పేరు డిజిపి పదవికి పరిశీలనకు వచ్చింది. అయితే అనూహ్యంగా కృష్ణప్రసాద్ బ్యాచ్‌మెట్ అయిన మహేందర్ రెడ్డిని డిజిపి పదవి వరించింది. దీంతో ఆయన రైల్వే విభాగంలో డిజి హోదాలో పనిచేస్తూ పదవీ విరమణ చేశారు. మూడున్నర దశాబ్దాలపాటు ఆయన పోలీసు శాఖలో సేవలందించారు. డిజిపిగా పదవీ విరమణ చేశాక ఆయన బిజెపిలో చేరి అధికార ప్రతినిధి హోదాలో కొంత కాలం పనిచేశారు. వాస్తవానికి ఆయన తెలంగాణలో బిజెపి తరపున వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. అయితే ఆయనకు బిజెపి టికెట్ నిరాకరించింది. దీంతో కృష్ణప్రసాద్ తెలుగుదేశంలో చేరడం, వెంటనే ఎపిలోని బాపట్ల లోక్‌సభ టికెట్ ఖరారవడం చకచకా జరిగిపోయాయి.ఎపిలో బిజెపి, జనసేన, టిడిపి పొత్తులో భాగంగా బాపట్ల నుంచి కృష్ణప్రసాద్ పోటీచేయగా మంగళవారంనాటి ఫలితాల్లో ఆయన గెలుపొందారు. కృష్ణప్రసాద్ అత్తమ్మ శమంతకమణి తెలుగుదేశంపార్టీలో సీనియర్ నాయకురాలు. మాజీ ఎంఎల్‌సి. ఇక తెలంగాణ వరకు వస్తే బిఆర్ఎస్ తరపున నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నేత మల్లురవి చేతిలో ఓడిపోయారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 1995 బ్యాచ్ ఉమ్మడి ఎపికేడర్ ఐపిఎస్ అధికారి. సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేసిన సమయంలో ప్రవీణ్‌కుమార్ చేబట్టిన సంస్కరణలు ఆ విభాగానికి దేశ వ్యాప్తంగా పేరు వచ్చేలా చేశాయి. ఈయన కూడా దళిత సామాజిక వర్గానికి చెందిన అధికారే కావడం గమనార్హం. అయితే ఆరేళ్ల సర్వీసు వున్న సమయంలోనే ఆయన ఉద్యోగానికి రాజీనామా చేశారు. సరిగ్గా అదే సమయంలోనే హుజూరాబాద్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగగా టిఆర్ఎస్ తరపున ఆయన పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. అయితే ఆయన బిఎస్‌పిలో చేరి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. బిఎస్‌పిలో ప్రవీణ్ కుమార్ చేరాక ఆ పార్టీకి రాష్ట్రంలో ఊపువచ్చింది. మునుగోడు ఉప ఎన్నికల్లో బిఎస్‌పి తరపున అభ్యర్థిని పార్టీ నిలబెట్టగా ఆయన కోసం ప్రవీణ్ కుమార్ ప్రచారం చేసినా ఓటమి చెందాల్సి వచ్చింది. ఇక తాజా పార్లమెంట్ ఎన్నికల్లో బిఎస్‌పి, బిఆర్ఎస్‌ల మధ్య మొదట సీట్ల పంపకంపై ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ నుంచి ఆయన పోటీ చేయాలని భావించారు. అయితే చివరి నిమిషంలో బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి బిఆర్ఎస్‌తో సీట్ల ఒప్పందాన్ని వ్యతిరేకించడంతో ప్రవీణ్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. దీని తరువాత బిఆర్ఎస్ తరపున నాగర్ కర్నూలు నుంచి పోటీచేశారు. అయితే ఇక్కడ ఆయన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మల్లు రవి చేతిలో ఓటమి చెందారు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు విశ్రాంత ఐపిఎస్‌లు లోక్‌సభకు పోటీచేయగా ఎపిలో పోటీచేసిన అధికారి గెలుపొందగా తెలంగాణలో బరిలో దిగిన అధికారి ఓటమి చెందారు.

# ఎమ్మెల్సీ ఫలితంపై ఎడతెగని ఉత్కంఠ

## తీన్మార్ మల్లన్న వర్సెస్ ఏనుగు రాకేష్ రెడ్డి

## భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు



**నల్లగొండ అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ముగిసాయి. తెలంగాణలో మరో వరంగల్ - ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఫలితం ఉత్కంఠ రేపుతోంది. బుధవారం ఉదయం 8 గంటల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గోదాములో కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల సంఘం ప్రారంభించింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా జనగామ నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎన్నికవడంతో తన పట్టభద్ర ఎమ్మెల్సీ పదవిని వదులుకోవడంతో ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. గత నెల 27వ తేదీన నియోజకవర్గ పరిధిలోని 12 జిల్లాల్లో పోలింగ్ నిర్వహించారు. దీంతో ఇక్కడ నిర్వహించిన ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీజేపి నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ పడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ శాతం 72.44 నమోదైంది. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 605 పోలింగ్ స్టేషన్లలో నమోదైన ఓట్లను మూడు విడతలుగా లెక్కించే విధంగా ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3.30 నిమిషాల వరకు బ్యాలెట్ బండిల్స్ కట్టె ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఆ కట్టలను లెక్కించే పని ప్రారంభించారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో పాటు చెల్లని ఓట్లను మొదట తొలగిస్తారు.

**లెక్కింపు ప్రక్రియ ఇలా...** నల్లగొండలోని వేర్ హౌసింగ్ గోదాములోని 4 హాల్స్‌లో మొత్తం 96 టేబుల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కూడా కలిపి లెక్కిస్తారు. 24 గంటల పాటు ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు దశల వారీగా సిబ్బంది పనిచేయనున్నారు. ఒక్కో షిఫ్ట్‌లో 900 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మొత్తం 2800 వేల మంది సిబ్బంది బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం సిబ్బందిని నియమించారు. మొత్తం పోలైన ఓట్లు గలవు. తొలి ప్రాధాన్యత ఓట్లు పూర్తయ్యేసరికి అభ్యర్థుల వారీగా పోలైన ఓట్లపైన, గెలుపు కోటాపైన స్పష్టత వస్తుంది. అప్పటికీ ఏ అభ్యర్థి గెలుపు కోటా ఓట్లు సాధించలేకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను మొదలుపెడతారు. తొలి ప్రాధాన్యత ఓట్లలో అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థి నుంచి ఎలిమినేషన్ రౌండ్‌ను ప్రారంభిస్తారు. ఆయనకు బ్యాలెట్‌లో పడిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను ఆయా అభ్యర్థులు వారీగే పంచుతూ వస్తారు. ఇలా ఒక్కో అభ్యర్థిని కిందినుంచి పైకి ఎలిమినేట్ చేస్తూ కౌంటింగ్ కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఏ అభ్యర్థకైనా గెలుపు కోటా ఓట్లు వస్తే అక్కడితో కౌంటింగ్‌ను నిలిపివేసి విజేతను ప్రకటిస్తారు. అయితే మొత్తం 52 మంది బరిలో ఉండడంతో ఎలిమినేషన్ ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగే అవకాశం ఉంది. కిందటిసారి ఎలిమినేషన్ రౌండ్‌కే 44 గంటల సమయం పట్టింది. ద్వితీయ ప్రాధాన్యత ఓట్లలోనూ విజేత తేలకపోతే తృతీయ ప్రాధాన్యత ఓట్లను కూడా లెక్కించనున్నారు. కానీ ఇంతవరకు తృతీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరిగిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు.

**కౌంటింగ్ కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలులో ఉంది: కలెక్టర్ హరిచందన దాసరి**

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ కొనసాగుతోందని ఒక్కో రౌండ్‌లో 48 వేల ఓట్ల లెక్కింపు జరుగుతుందని రిటర్నింగ్ అధికారి హరిచందన తెలిపారు. ఏడు రౌండ్లలో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఫలితం తేలకపోతే...రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. అధికారులు కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. కౌంటింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన ప్రకటించారు. 144 సెక్షన్ అమలులో ఉన్న కారణంగా పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎవరూ కౌంటింగ్ కేంద్రం దగ్గర గుమికూడవద్దని ఎస్పీ చందన దీప్తి ఆదేశించారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు అందరూ సహకరించాలన్నారు.

ఇంకా కొనసాగుతున్న 96 వేల ఓట్ల మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు, చెల్లని ఓట్లు వేరు చేసే ప్రక్రియ, మిగిలిన 2 లక్షల 40 వేల 13 ఓట్ల లెక్కింపుకు రేపు ఉదయం వరకఉ పట్టనున్న సమయం. 96 వేల ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో పోటీ పడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి. భారీగా నమోదవుతున్న చెల్లని ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థ తీన్మార్ మల్లన్న అధిక్యం, ఇప్పటివరకు లెక్కించిన ఓట్లలో తీన్మార్ మల్లన్న లీడ్, సెకండ్ ప్లేస్ లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, లీడ్‌లో ఉన్న మల్లన్న, ఈ ట్రెండ్స్ ఇలానే కొనసాగుతయాని తీన్మార్ మల్లన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రముఖ కవి అందెశ్రీని సన్మానించిన సిఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:** తెలంగాణ ప్రముఖ కవి,తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందెశ్రీని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సన్మానించారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సిఎస్‌ను అందెశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎస్... అందెశ్రీకి శాలువ కప్పి సన్మానించారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. తర్వాత సిఎస్ కార్యాలయంలో కాసేపు అందెశ్రీతో మాట్లాడారు. ఈ సందర్భంగా అందెశ్రీ రచించిన పలు పుస్తకాలను సిఎస్‌కు అందజేశారు. కాగా,తెలంగాణ ఉద్యమకారుడైన కవి అందెశ్రీ ఉద్యమ సమయంలో రాసిన గీతంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసి జూన్ 2న జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరించింది.

# భాగ్యలక్ష్మీ టెంపుల్ వద్ద సిఎం రేవంత్ ప్రమాణం చేయాలి

## 8 చోట్ల కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ ఓటు బ్యాంక్ బదిలీ అయిందా?

## బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్,నజూన్ 5 ప్రభాతవార్త:** సొంత జిల్లాలో ఎమ్మెల్సీ, ఎంపి అభ్యర్థులను సిఎం రేవంత్‌రెడ్డి అమ్మవారి ఆలాయానికి వచ్చి రేవంత్‌రెడ్డి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని సమాజానికి తెలుసునన్నారు. తాను ఎవరి దయాదాక్షిణ్యాలతో గెలవలేదన్నారు. మల్కాజిగిరి సీటు ఎంతకు అమ్ముకున్నావని సిఎం రేవంత్‌కు సూటి ప్రశ్న వేశారు.



బుధవారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి ఎంపి రఘునందరావు

గెలిపించుకోలేకపోయారని బిజెపి ఎంపి రఘునందన్‌రావు విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో మాట్లాడారు. సిట్టింగ్ సీటు మల్కాజిగిరిలో ఓడిపోతే మాట్లాడని రేవంత్‌రెడ్డికి మెదక్ గురించి ఎందుకని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో నీళ్ల మంత్రిగా ఉన్న బిఆర్ఎస్ నేత హరీశ్‌రావును ఎందుకు అరెస్టు చేయడం లేదన్నారు. తెలంగాణ పౌరుషం ఉంటే 25 రోజుల్లో కెసిఆర్, హరీశ్‌రావును అరెస్టు చేయించాలంటూ సవాల్ విసిరారు. హరీశ్‌రావు తనకు మద్దతు ఇచ్చారని తప్పుడు ప్రచారం చేయడం సరైందని కాదని హితవు పలికారు. తనకు హరీశ్‌రావు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి మల్కాజిగిరి అభ్యర్థిగా పక్క జిల్లాకు చెందిన వారిని ఎందకు నిలెబట్టారన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయారన్నారు. తాను జై తెలంగాణ అని రోడ్డు ఎక్కినవాడినని, మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. నీలం మధు హరీశ్‌రావు శిష్యుడు కాదా? అతడిని హరీశ్‌రావు రేవంత్‌రెడ్డి కలిసి బకరాను చేశారన్నారు. ఎనిమిది చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయిందా అంటూ ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రియ మిత్రుడు హరీశ్‌రావును సిద్దిపేటలో ఓడించేది బిజెపినే అని పేర్కొన్నారు.

# పసికూనకు వణుకుపుట్టించిన భారత్ బౌలర్లు

## ఎనిమిది వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలిచిన టీమిండియా



**న్యూయార్క్, జూన్ 5:** టి20 ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లో భారత్‌పేసర్లు తమ ప్రతాపం చూపించారు. ఐర్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో పసికూనకు చుక్కలు చూపించారు.తొలిపోరులోనే ఆల్‌రౌండ్‌షోతో పసికూన ఐర్లాండ్‌ను రోహిత్ సేన ఎనిమిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. మొదట వైస్‌కెప్టెన్ హార్దిక్‌పాండ్యా 27 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసి చెలరేగితో తర్వాత స్వల్ప ఛేదనలో సారథి రోహిత్‌శర్మ 52 పరుగులుచేసిరిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు ఇక 523 రోజుల తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన రిషబ్‌పంత్ 36 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఫటాఫట్ ఆడి జట్టును గెలిపించాడు. ఈ విజయంతో భారత జట్టు రెండు పాయింట్లు తనఖాతాలో వేసుకుంది. మెగా టోర్నీని భారత్ విజయంతో ప్రారంభించింది. తొలిపోరులో ఐర్లాండ్‌ను రఫ్ఫాడించింది. తొలుత ప్రత్యర్థిని స్వల్ప స్కోరుకే పరిమితంచేసిన టీమిండియా ఛేదనలో22వద్ద తొలివికెట్ నష్టపోయింది. ఓపెనర్‌గా వచ్చిన విరాట్‌కోహ్లీ ఒకే ఒక్కపరుగుతో ఔట్ అయ్యాడు. మార్క్ అడైర్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడి బౌండరీవద్ద బెంజమిన్‌చేతికిచిక్కాడు. తర్వాతమూడోస్థానంలోక్రీజులోకి వచ్చిన రిషబ్ పంత్ 36 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రోహిత్‌శర్మ 52 పరుగులతో కీలక భాగస్వామ్యం తెచ్చారు. రోహిత్‌జతగా కలిసిన పంత్ తన మార్కుషాట్లతో అలరించాడు. జోష్ లిటిల్‌వేసిన ఎనిమిదవ ఓవర్‌లో హిట్‌మ్యాన్ వరుసగా రెండు సిక్సర్లు బాది జట్టుస్కోరు 60 దాటించారు. ఇద్దరూ రెండో వికెట్‌కు 54 పరుగులజోడించారు. మార్క్ అడైర్ ఓవర్‌లో బౌండరీతో అర్ధశతకం సాధించిన రోహిత్ బుజం నొప్పితో రిటైర్డ్ హర్ట్‌గాడ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లిపోయాడు. తర్వాత మిస్టర్ 360 సూర్యకుమార్‌యాదవ్ రెండుపరుగులకే వెనుదిరిగాడు. శివమ్‌దూబే పంత్‌లు లాంఛనాన్ని ముగించారు. మెక్‌కార్తీ వేసిన 13వ ఓవర్‌లో పంత్ రివర్స్‌స్వీప్ సిక్సర్ బాదడంతో టీమిండియా ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది ఐర్లాండ్ నడ్డివిరిచినజస్‌ప్రీత్ బుమ్రాకు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వచ్చింది. బౌన్స్,స్లోబాల్‌తో హార్దిక్ పాండ్యా 27 పరుగులిచ్చి మూడు వికెట్లు తీస్తే అర్ష్‌దీప్‌సింగ్ 34 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్‌బుమ్రా కూడా ఆరుపరుగులిచ్చి రెండు వికెట్లు తీసి భారత్ బౌలర్లు ఐర్లాండ్ బ్యాటర్లకు వణుకుపుట్టించారు. ఐరిష్‌బ్యాటర్లు ఒకదశలో డగౌట్‌కు క్యూకట్టారు. దీనితో ఐరిష్ జట్టు 96 పరుగులకే ఆలౌట్ అయింది. గెరాత్ డెలానీ, 26 , జోష్‌లిటిల్ 14పరుగులుచేసి వీరిద్దరే టాప్ స్కోరర్లుగా నిలిచారు. టాస్ గెలిచిన రోహిత్ ఐర్లాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడఉప. అంతే బౌన్స్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత యువ లెఫ్ట్‌ఆర్మ్‌పేసర్ అర్ష్‌దీప్‌సింగ్ తొలిబ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్‌లో డేంజరలస్‌పాల్ స్టిర్లింగ్‌ను రెండుపరుగులకే ఔట్‌చేసాడు. చివరి బంతికి మరో ఓపెనర్ ఆడ్రూ బల్బిరినీనికూడా రెండు పరుగులకే బౌల్డ్‌చేసాడు. దాంతో తొమ్మిది పరుగులకే ఐర్లాండ్ ఓపెనర్లు పెవిలియన్‌చేరారు. తర్వాత బంతి అందుకున్న పాండ్యా రెండు వికెట్లతో ఐర్లాండ్‌ను కోలుకోలేని దెబ్బకొట్టాడు. సిరాజ్ బుమ్రాసైతం తలోక వికెట్ తీయడంతో ఒకదశలో ఐర్లాండ్ 60 లోపే ఆలౌట్ అయిపోతుందనిపించింది. యాభై పరుగులకే 8వికెట్లుపడిన ఐర్లాండ్ పోరాడగలిగే స్కోరు చేసిందంటే అందుకు గెరాత్ డెలానీ 26,జోష్ లిటిల్14పరుగులేకారణం. వీళ్లిద్దరూ చెలరేగి ఆడి తొమ్మిదో వికెట్‌కు 27 పరుగులుజోడించారు. యార్కర్‌తో విడదీసిన బుమ్రా రోహిత్ సేనకు రిలీఫ్ ఇచ్చాడు.తర్వాత వచ్చిన బెంజమిన్‌వైట్ రెండుపరుగులుచేసిఔట్ అయ్యాడు.అర్షదీప్ వేసిన 16వ ఓవర్‌లోఫోర్, సిక్స్, ఫోర్ బాది జట్టుస్కోరును డెలానీ 90 పరుగులు దాటించాడు. అయితేఅదే ఓవర్‌లో నోబాల్‌తర్వాత రెండు పరుగులుతీసేక్రమంలో డెలానీ రనౌట్ అయ్యాడు. దాంతో 96 పరుగులకే ఐర్లాండఖ్ పరిమితం అయింది. రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ లాంటి బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగినభారత్ లక్ష్యాన్ని సులువుగా ఛేదించింది.

# తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో లక్షకు పైగా నోటాకు ఓట్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:** తెలంగాణలోని 17 స్థానాలకు ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గణనీయమైన సంఖ్యలో ఓటర్లు నన్ ఆఫ్ ది ఎబౌ(నోటా) ఆప్షన్‌ను ఎంచుకున్నారు. మొత్తం 1,02,654 మంది ఓటర్లు, 0.47శాతం మంది ఓటర్లు నోటాకు ఎంచుకోవడం ద్వారా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో నోటాను ఎంచుకున్న 1.03 శాతం కంటే ఇది తగ్గుదలని సూచిస్తుంది. మల్కాజ్‌గిరి: 13,366 ఓట్లు, ఆదిలాబాద్: 11,762 ఓట్లు,వరంగల్: 8,380 ఓట్లు,ఖమ్మం: 6,782 ఓట్లు, మహబూబాబాద్: 6,591 ఓట్లు,చేవెళ్ల: 6,423 ఓట్లు,నల్లగొండ: 6,086 ఓట్లు,పెద్దపల్లి: 5,711 ఓట్లు,కరీంనగర్: 5,438 ఓట్లు,సికింద్రాబాద్:5,166 ఓట్లు,భువనగిరి: 4,646 ఓట్లు, మెదక్: 4,617 ఓట్లు, నాగం కర్నూల్: 4,580 ఓట్లు,నిజామాబాద్: 4,483 ఓట్లు,మహబూబ్‌నగర్: 4,330 ఓట్లు, జహీరాబాద్: 2,976 ఓట్లు,హైదరాబాద్: 2,906 ఓట్లు పడ్డాయి. నోటా ఓటరు అసంతృప్తిని ఎంత గణనీయంగా ఉందో తెలుస్తోంది.

ఇది ఇప్పటికే ఉన్న అభ్యర్థులకు మించిన ప్రత్యామ్నాయాల కోరికను ప్రతిబింబిస్తుంది.

# నేడు మరోసారి రానున్న జస్టిస్ పిసి ఘోష్

## 7న అన్నారం,సుందిళ్ల బ్యారేజీల సందర్శన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల ఆనకట్టలపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ కోసం ఏర్పాటు చేసిన కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ గురువారం మరో దఫా రాష్ట్రానికి రానున్నారు. సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చి 10 రోజుల పాటు రాష్ట్రంలోనే ఉండనున్నారు. జస్టిస్ ఘోష్ ఇప్పటికే రెండు పర్యాలయాలు రాష్ట్రంలో పర్యటించారు. క్షేత్ర స్థాయిలో మేడిగడ్డ ఆనకట్టను పరిశీలించడంతో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో సమావేశమయ్యారు. మూడు ఆనకట్టలపై ప్రజల నుంచి ఫిర్యాదులను కూడా కమిషన్ కోరింది. ఆ గడువు కూడా ఇప్పటికే పూర్తయింది. గురువారం జస్టిస్ పీసీ ఘోష్ రాష్ట్రానికి వచ్చిన తర్వాత 7వ తేదీ నుంచి అన్నారం,సుందిళ్ల ఆనకట్టలను సందర్శించనున్నారు. అనంతరం హైదరాబాద్‌లో నిపుణుల కమిటీతో సమావేశం కానున్నారు. కమిషన్‌కు సాంకేతిక అంశాలపై సాయం కోసం సిబ్బందిని కూడా నీటిపారుదల శాఖ కేటాయించింది. నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను ఇప్పటికే నోడల్ అధికారిగా నియమించింది. 20 మందికి పైగా వివిధ స్థాయిల్లోని ఇంజినీర్లను కమిషన్ కోసం కేటాయించారు.

# పాలకులం కాదు.. సేవకులం

## అదే మా విధానం..

## కూటమికి పట్టంకట్టిన ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నా

## మాకు ఇచ్చింది అధికారం కాదు.. ఉన్నతమైన బాధ్యత

## పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ ఒక కేస్ స్టడీ

## ఎన్డీయేతోనే ఉన్నాం, ఉంటాం

## మీడియాతో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు



**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన-బిజెపి కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు శిరసువంచి నమస్కరిస్తున్నాని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. 'ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి' అనే మా పిలుపునందుకున్నప్రజలు అనూహ్య మద్దతిచ్చారని చెప్పారు. కూటమి నేతలు, కార్యకర్తల సమష్టి కృషివల్లే ఈవిజయం దక్కిందని చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి విజయం అనంతరం తొలిసారిగా బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఇచ్చింది అధికారం మాత్రమే కాదని, ఇది ఒక ఉన్నతమైన బాధ్యత అని స్పష్టం చేశారు. నా సుదీర్ఘ రాజకీయ యాత్రలో వైఎస్సార్సీ లాంటి ప్రభుత్వాన్ని ఎవుడూ చూడలేదని, అన్నిరంగాలు , ప్రజాస్వామ్య వ్యవస్థలన్నింటినీ జగన్ నిర్వీరనయంచేశారన్నారు. మా ధ్యేయం ఒక్కటే ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి అని అన్నారు. ఎన్ని త్యాగాలు చేసేనా భవిషనయత్ తరాల కోసం ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. నేను ఇప్పటికి 10 ఎన్నికలు చూశానని, ఎన్నో సమీక్షలు నిర్వహించి ఎన్నికలకు వెళ్లామని తెలిపారు. భూమ్మీద ఎవరూ శాశ్వతం కాదని, దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం అని అన్నారు. పంథాలేని పార్టీలు ఎన్నోకనుమరుగు అయ్యాయని తెలిపారు. ఈ తీర్పుతో రాష్ట్రంలో అందరికీ స్వాతంత్ర్యం వచ్చిందని వ్యాఖ్యానించారు.

**పొట్టకూటి కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లిన వారూ..వచ్చి ఓట్లేశారు:**

ఇంతటి చారిత్రాత్మక ఎన్నికలు నా జీవితంలో చూడలేదన్నారు. ఈఎన్నికల్లో ఎక్కడో విదేశాల్లో ఉండే వ్యక్తులు లక్షలు ఖర్చుపెట్టుకుని వచ్చి మరీ ఓటు వేశారని అన్నారు. పక్క రాష్ట్రాలకు పొట్టకూటి కోసం వెళ్లిన వారు కూడా సొంత డబ్బులు పెట్టుకుని వచ్చి ఓట్లు వేశారని తెలిపారు. ప్రజల నిబద్ధతను ఎలా అభినందించాలో? ఎలా వర్ణించాలో? అర్థం కావటం లేదన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికలకంటే టిడిపి ఎపి చరిత్రలో ఈ విజయం సువర్ణాక్షరాలతో లిఖించదగిందని అన్నారు. టిడిపి స్థాపించినపుడు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి రాష్ట్రంలో 200 సీట్లు వచ్చాయని, 1994లో ప్రతిపక్షానికి కొన్ని చోట్ల డిపాజిట్ రాలేదన్నారు. వాటన్నింటినీ కూడా ఇపుడు అధిగమించి నేడు ఈవిజయం చేకూరడానికి కారణం ప్రజలు అనుభవించిన బాధలు, ఐదేళ్ల ప్రజలు స్వేచ్ఛను కోల్పోయార న్నారు. బతకడంపై ఆశలు కోల్పోయారని అన్నారు.

**కార్యకర్తలు కంటి నిండా నిద్రలేని పరిస్థితులు చూశారు:**

అహంకారం, నియంతృత్వం, విచ్చలవిడితనంను ప్రజలు క్షమించరన్నదానికి ఈ ఫలితాలే నిదర్శమని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలు చెప్పిన గుణపాఠం పాలకులకు కాదు. అవినీతి అహంకారంతో ముందుకు వెళ్లే విధ్వంసకారులకు ఇదే జరుగుతుందని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నానని, మా కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. కంటినిండానిద్రలేని పరిస్థితులు చూశారని అన్నారు. మనిషిని హింసిస్తూ, ప్రాణంతో బతకాలంటే జైజగన్ అనమంటే జై తెలుగుదేశం . జైచంద్రబాబు అని నినదించిన చంద్రయ్యలాంటి త్యాగాలు ఉన్నాయని అన్నారు. ఆ త్యాగాల ఫలితమే ఇపుడు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోగలిగా మని చెప్పారు. పవన్‌కల్యాణ్‌ను కూడా స్వేచ్ఛగా ఉండనివ్వ లేదన్నారు. విశాఖ పర్యటనకు వెళ్తే నగర బహిష్కరణ చేయాలని చెప్పారని అన్నారు. కేసులు పెడితే ఎందుకు కేసు పెట్టావని అడిగితే సమాధానం చెప్పకుండా అరెస్టు చేసి తర్వాత చెప్తామని అన్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

**పాలకులం కాదు..సేవకులం .. అనే నినాదానికి శ్రీకారం చుడతాం:**

ప్రజలు మాకు ఇచ్చింది అధికారం అని అనుకోవటం లేదని, బాధ్యతగా తీసుకుంటు న్నామని చంద్రబాబు పేర్కొన్నారు. పాలకులం కాదు. సేవకులం అనే నినాదానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. సూపర్-6, ప్రజాగళం మేనిఫెస్టో ప్రజల్లోకి బాగా వెళ్లాయని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్‌కల్యాణ్ ముందుకు వచ్చి కూటమికి బీజం వేసినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. బిజెపి కూడా కూటమిలో భాగమైందని, మూడు పార్టీలు ఎక్కువ తక్కువ కాకుండా భేషజాలు లేకుండా పనిచేశాయని చెప్పారు. కేంద్ర నాయకత్వంతో కలిసి గట్టిగా పనిచేశామని, 5 ఏళ్ల జగన్ పాలనలో 30ఏళ్ల విధ్వంసం జరిగిందన్నారు. అప్పులు ఎంత చేశారో తెలీదని, సహజ సంపదలైన ఇసుక, మైన్, గనులు అన్నింటినీ ఇష్టానుసారంగా దోచేశారని అన్నారు. గాడితప్పిన వ్యవస్థలను పునరుద్ధరిస్తా మని చంద్రబాబు పేర్కొన్నారు.

**నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారు:**

అసెంబ్లీలో నన్ను, నా కుటుంబసభ్యులను అవమానించారని, నా జీవితంలో ఎపుడూ అంతలా బాధపడలేదని చంద్రబాబు చెప్పుకొ చ్చారు. నాపై బాంబు దాడి జరిగినా వీరోచితంగా ఎదుర్కొన్నా తప్ప భయపడలేదన్నారు. కౌరవ సభలో ఉండనని ఆనాడు చెప్పానని, అదిచెప్పటానికి కూడా కనీసం అసెంబ్లీలో నాకు మైకు ఇవ్వలేదని, గౌరవ సభగా మార్చిన తర్వాతే సభకు వస్తానని చెప్పానని అన్నారు. నేను చేసిన ప్రతిజ్ఞను ప్రజలు నిజం చేశారని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినపుడు నేను ఎపుడూ కుంగిపోలేదని, గెలిచినపుడు ఎగిరిపడలేదన్నారు. ఓడిపోయినపుడు బాధ్యతగా ప్రతిపక్ష పాత్ర పోషించామని, గెలిచినపుడు ప్రజలకు మెరుగైన సేవలు అందించామని అన్నారు. మేం ఎపుడూ ప్రజలపక్షానే ఉన్నామని అన్నారు. నామాటను, గౌరవాన్ని నిలబెట్టిన ప్రజల రుణం తీర్చుకుని ప్రజల ఆశలమేరకు పనిచేస్తామని వెల్లడించారు. నేడు ఓట్లు వేసిన ప్రజలు.. రేపు కూడా సహకరించాలని కోరుతున్నానని, ప్రజల సహకారం, భాగస్వామ్యంతో పాలన సాగిస్తా మన్నారు.

**పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ పాలన ఒక కేస్ స్టడీ:**

పాలకుడు ఎలా ఉండకూడదో..ఎలాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడో జగన్ చరిత్ర ఒక కేస్ స్టడీ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పాలకులంటే ఎలా ఉండాలో చాలా మంది పనిచేశారని, పాలకుడు, ఎలా ఉండకూడదో జగన్ చేసి చూపించాడని అన్నారు. ప్రజలు ఎన్నికల్లో చాలా సందర్భాల్లో.. చాలా మందిని ఓడించారని, కానీ జగన్ విషయంలో 'ఇక నువ్వు వద్దే వద్దు..' అని ప్రజలు బలమైన తీర్పునిచ్చారని అన్నారు. కూటమి విజయంపై భాగస్వామ్య పక్షాలకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు అన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర నాయకత్వానికి ధన్యవా దాలు అనిచెప్పారు.మూడు పార్టీలు తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతికార్యకర్త బ్రహ్మాండంగా పని చేశారని, మా విజయం మూడు పార్టీ కార్యకర్తల సమష్టి కృషి అన్నారు. తాను ఎన్డీయే సమావేశం కోసం ఢిల్లీ వెళ్తున్నానని, మేం ఎన్డీయేతోనే ఉన్నా మని, ఉంటామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# పేరు మార్చుకున్న ముద్రగడ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడి / గండేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త :** గతంలో పవన్ కళ్యాణ్ గురించి ఒకసవాల్ విసిరానండీ.. పిఠాపురంలో ఓడించి పంపుతాం.. ఓడించకపోతే నా పేరు పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని చెప్పడం జరిగిందని.. నేను ఓటమి చెందాను అన్న మాట ప్రకారంగా నా పేరు పద్మనాభరెడ్డిగా మార్చమని చెప్పేసేసి గెజిట్ అప్లికేషన్ పెట్టుకుంటున్నానని మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముద్రగడ పద్మనాభం తెలిపారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి నాయకులు గెలిచినందుకు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా నన్నారు. తాను మాట తప్పనని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహ నరెడ్డి పరాజయం వచ్చిందని కోట్లాది మందికి సంక్షేమ పథకాలు పేదవారికి అమలు చేసి ఇచ్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్మోహ నరెడ్డి నేనని ముద్రగడ అన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి సాహసించలేదని అలాంటి సాహసం జగన్మోహ నరెడ్డి చేశారన్నారు. కానీ ప్రజలు ఎందుకు రిసీవ్ చేసుకోలేదు అన్నది నాకు పెద్ద ప్రశ్న అని సంక్షేమం కన్నా అభివృద్ధి మీద ఇంట్రెస్ట్ లేకపోతే మీరు పెట్టిన సంక్షేమ పథకాలు మించిపోయి ఎదుటివారు పెట్టడం వల్ల అటు మొగ్గేరా సంక్షేమ పథకాలకు ప్రజలు ఓటు వేయనప్పుడు రాబోయే రోజుల్లో ఏ ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు జోలికి వెళ్లకుండా ప్రజలు కల్పించారని

# కూటమి' విజయంతో అమరావతి రైతుల నిరసనదీక్షల ముగింపు

**అమరావతి, జూన్ 5, ప్రభాతవార్త:** అయిదేళ్లుగా 'సేవ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్' నినాదాలతో రైతులు చేపట్టిన మహాఉద్యమం ఎన్నికల్లో 'కూటమి' విజయంతో చల్లబడనుంది. పలు దీక్షా శిబిరాలను ఎత్తివేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అప్పట్లో సిఎం జగన్ మూడు రాజధానుల ప్రకటన చేయటంతో అమరావతి రైతులు ఉద్యమం చేపట్టిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి అమరావతి గ్రామాల్లో దీక్షాశిబిరాలు కొనసాగుతూనేఉన్నాయి. కాగా, తాజా ఎన్నికల ఫలితాల్లో టిడిపి కూటమి విజయంతో అమరావతికి ఉజ్వల భవిష్యత్ రానుందని అమరావతి పరిరక్షణ సమితి భావిస్తూ, ఆందోళన,నిరసన శిబిరాలను ఎత్తివేయబోతున్నారు.ఇదిలాఉండగా, రాష్ట్రానికి ఒకటే రాజ ధాని అదే అమరావతి.. ప్రజారాజధాని నిర్మాణం జరుగుతుందని టిడిపి కూటమి వెల్లడించిన సంగతి తెలిసిందే.స్వాతంత్ర్యానంతరం దేశంలో ఎన్నో ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. వ్యవస్థల్లో అవినీతి, లంచగొండితనం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, వంటిని నిర్మూలించాలని పలు ఉద్యమాలు జరిగాయి. అయితే దేశంలో తొలిసారిగా.. కొత్తగా పురుడుపోసుకున్న రాష్ట్రానికి గొప్ప రాజధాని అవసరం గుర్తించి ప్రభుత్వం స్థలాన్వేషణకు చేయూతనిచ్చి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పంటలు పండించేరైతులు తమభూ ములు దాదాపు 33 వేల ఎకరాలను రాజధాని నిర్మాణానికి అందిం చారు అమరావతి ప్రాంత రైతులు.. తదుపరి.. ప్రభుత్వం మారగానే సీన్ మారిపోయింది..




# 'మనమే' డిఫరెంట్ మ్యూజికల్, కమర్షియల్ ఎంటర్ టైనర్

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్ మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.


-మ్యూజిక్ డైరెక్టర్ హేశం అబ్దుల్ వహాబ్

**హాయ్ నాన్న తర్వాత మళ్లీ పేరెంట్స్ చైల్డ్ నేపథ్యంలో 'మనమే' వస్తుంది కదా.. కథపరంగా ఈ రెండు చిత్రాలు ఎలాంటి డిఫరెన్స్ వుంటుంది?**

హాయ్ నాన్న, మనమే కంప్లీట్ డిఫరెంట్ ఫిల్మ్స్.రెండు వేరు వేరు కథలు. ఈ రెండు సినిమాలకి ఎక్కడా కంపేరిజన్ లేదు. మనమే చాలా డిఫరెంట్ ఎమోషన్స్ వున్న కథ. కథ గురించి ఇప్పుడు ఎక్కువ రివిల్ చేయకూడదు. 'మనమే' ప్రోపర్ కమర్షియల్ ఫిల్మ్. ఇంత డిఫరెంట్ ఫిల్మ్‌ని చేయడం ఇదే మొదటిసారి.

**16 పాటలు వున్నాయని డైరెక్టర్ చెప్పారు. ఇందులో మ్యూజిక్‌కి వున్న ప్రాముఖ్యత గురించి చెప్పండి?**

స్కోరింగ్ మొదలుపెట్టినప్పుడు ఇన్ని పాటలు వస్తాయని మేము ఊహించ లేదు. డైరెక్టర్ శ్రీరామ్‌ఆదిత్య చాలా స్మార్ట్. ఆయన సినిమాని అద్భుతంగా మలిచి మంచి మ్యూజిక్ చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఫస్ట్ హాఫ్ కంపోజ్ చేసినప్పుడే దాదాపు పది పాటలు వరకూ వచ్చాయి. సెకండ్ హాఫ్‌కి మరో ఆరు పాటలు అవసరం అవుతాయని భావించాం. సినిమా కోసం 16 పాటలు చేయడం నాకు ఇదే తొలిసారి. 11 ప్రోపర్ సాంగ్ ట్రాక్స్. మరో ఐదు డిప్, బిట్ సాంగ్స్‌గా వస్తాయి.

**మీ కెరీర్‌లో చాలా వరకూ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్స్ చేయడం ఎలా అనిపించింది?**

ఇలాంటి మంచి ప్రాజెక్ట్స్‌తో రావడం గాడ్ బ్లెస్సింగ్స్‌గా భావిస్తాను. ఖుషి, హాయ్ నాన్న మ్యూజిక్‌ని ఆడియన్స్ గొప్పగా రిసీవ్ చేసుకున్నారు. ఇప్పుడు మనమే వస్తుంది. మనమేలో నా కంప్లీట్ మ్యూజిక్ నాలెడ్జ్‌ని ఎక్స్‌ప్రెషన్ చేయడానికి అవకాశం దక్కింది. చాలా ఇష్టంగా ఈ ప్రాజెక్ట్ చేశాను. నా ప్రీవియస్ ప్రాజెక్ట్స్ కంటే చాలా వర్క్ చేశాను. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాము.

**మీరు ప్రతి సినిమాకి ఏదో కొత్తగా ప్రయత్నిస్తారు. మనమేలో ఎలాంటి కొత్తదనం వుంటుంది?**

మనమేలో అడిషనల్‌గా నంబర్ ఆఫ్‌సాంగ్స్ వచ్చాయి. సీన్స్, మాంటజస్‌ని సాంగ్స్ ద్వారా బ్యూటీఫుల్‌గా చెప్పడం జరిగింది. శ్రీరామ్ నాకు చాలా ఇన్స్‌స్పైర్ చేశారు. మనమే మ్యూజికల్ ఫిల్మ్. ఇన్ని పాటలు చేయడం నాకు ఒక ఎక్స్ రిమెంట్‌లా అనిపించింది. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం వుంది. కథకు అనుగుణంగా పాటలు వస్తాయి. సాంగ్స్ నెరేటివ్‌ని ఇంకా వండర్‌ఫుల్‌గా ముందుకు తీసుకెళ్తాయి.

**16 పాటల్లో మీకు ఇష్టమైన సాంగ్ ఏంటీ?**

పర్సనల్‌గా నాకు అన్ని ట్రాక్స్ ఇష్టమే. కొన్నిపాటలు మనసుకి చాలా దగ్గరగా వుంటాయి. మనమే చాలా యంగేజింగ్‌గా వుంటుంది. గ్రేట్, న్యూ ఎక్స్‌పీరియన్స్. సినిమా కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సినిమా చూసే వుంటారు. శర్వానంద్ పెర్ఫార్మెన్స్ మనమే. శర్వానంద్, కృతిశెట్టి, విక్రమ్ ఆదిత్య అద్భుతంగా నటించారు. ఇందులో ఇంకొన్ని బ్యూటీఫుల్ క్యారెక్టర్స్ వున్నాయి. ఈ పాత్రలన్నీ ప్రేక్షకులకు గుర్తిండిపోతాయి.

**బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఎలా వుంటుంది?** బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌మనమేలో గ్రేట్ మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్. దాదాపు రెండు నెలలు స్కోర్‌కోసం పనిచేశాం. మనమే కంప్లీట్ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్. సాంగ్స్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఆడియన్స్‌ని సీట్లో అతుక్కునేలా చేస్తాయి.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతల గురించి?** చాలా పాషనేట్ ప్రొడ్యూసర్స్. విశ్వప్రసాద్ చాలా సపోర్ట్ చేశారు. మ్యూజిక్‌ని చాలా గ్రాండ్‌గాచేశాం. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని చాలా లావిష్‌గా నిర్మించారు. **మీరు డిఫరెంట్ ఇండస్ట్రీస్‌లో పని చేస్తారు కదా.. తెలుగు ఇండస్ట్రీ ఎలా అనిపిస్తుంది?**

ప్రతి టెక్నీషియన్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ వన్ ఆఫ్‌ది బెస్ట్ ఇండస్ట్రీ. ఈ పరిశ్రమలో భాగం కావడం ఆనందంగా వుంది.

గంగోత్రి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ చిన్నప్పటి రోల్‌లో నటించింది. ఆ తర్వాత పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బాలు సినిమాలోనూ కనిపించింది. ఇక ఈ అమ్మడు హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తుంది. ఇప్పుడు. మసుదా సినిమాతో హీరోయిన్‌గా మారింది కావ్యకళ్యాణ్‌రామ్. ఈ సినిమాలో ఆమె నటించిన అంతగా గుర్తింపు రాలేదు. ఆ తర్వాత బలగం సినిమాలో చేసింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాల్లో నటించి మెప్పించిన వారు ఇప్పుడు హీరోలుగా, హీరోయిన్స్‌గా రాణిస్తున్నారు. ఇక

# బలగం బ్యూటీకి మెగా ఆఫర్



ప్రస్తుతం టాలీవుడ్‌లో హీరోయిన్‌గా రాణిస్తున్న చైల్డ్ ఆర్టిస్ట్ కావ్యకళ్యాణ్ రామ్. ఈ చిన్నది చాలా సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించింది. ముఖ్యంగా గంగోత్రి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ సినిమాలో హీరోయిన్ చిన్నప్పటి రోల్‌లో నటించింది. ఆ తర్వాత పవన్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బాలు సినిమాలోనూ కనిపించింది. ఇక ఈ అమ్మడు హీరోయిన్‌గా మారి సినిమాలు చేస్తుంది ఇప్పుడు. మసుదా సినిమాతో హీరోయిన్‌గా మారింది కావ్యకళ్యాణ్‌రామ్. ఈ సినిమాలో ఆమె నటించిన అంతగా గుర్తింపు రాలేదు.ఆ తర్వాత బలగం సినిమాలో చేసింది. నటుడు వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో కావ్య తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలో తెలంగాణ యాసలో మాట్లాడుతూ మెప్పించింది ఈ చిన్నది. బలగం సినిమా తర్వాత కావ్యక్రేజ్ మారి పోయింది. ఈ అమ్మడిని బలగం బ్యూటీ అని పిలవడం మొదలు పెట్టారు. బలగం సినిమా తర్వాత ఉస్తాద్ అనే సినిమాలో నటించిన కావ్య. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్న దానికి ఓ బంపర్ ఆఫర్ వచ్చిందని తెలుస్తోంది. ఈ బబ్లీ బ్యూటీ మెగా హీరోతో జతకట్టనుందని తెలుస్తోంది. సాయిధరమ్ వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. తేజ్ చివరిసారిగా బ్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు గాంజాశంకర్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత రోహిత్ అనే నూతన దర్శకుడితో తేజ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబరాల ఏటి గట్టు అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో కావ్యకళ్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటిస్తుందని తెలుస్తోంది. ఇది నిజంగా బలగం బ్యూటీకి బంపర్ ఆఫర్ అనే చెప్పాలి. త్వరలోనే ఈ సినిమా నుంచి క్రేజీ అప్డేట్ వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇక సోషల్ మీడియా యాక్టివ్‌గా వుండే కావ్య రెగ్యులర్‌గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.

# 'బుక్కా పకీర్' టీజర్‌కు సూపర్ రెస్పాన్స్



యుక్తా ఆర్ట్స్ పతాకంపై అనిల్, నందిని, హీరో హీరోయిన్లుగా అనిల్ వాటుపల్లి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'బుక్క పకీర్.' పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం జులై నెలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయనిట్ ఇటీవలే టీజర్‌ను విడుదల చేసింది. ఈ టీజర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా చిత్ర దర్శక నిర్మాత అనిల్ వాటుపల్లి మాట్లాడుతూ ఇదొక డిఫరెంట్ యాక్షన్ ఎంటర్టైనర్. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. అన్ని హంగులతో జులై నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాము' అన్నారు. అనిల్, నందిని, త్రివేణి, స్వాతి, చిత్రంశ్రీను, వెంకీరామచంద్ర, రాజేంద్ర, లోబో తదితరులు నటించిన చిత్రానికి కెమెరా: ఎమ్ ఎస్. కిరణ్‌కుమార్ పబ్లిసిటీ డిజైనర్ : వెంకట్, ఎడిట్ : జిఎస్ స్టూడియోస్, మ్యూజిక్ : లలిత్ కిరణ్, పి.

# 'పేషన్' సెకండ్ షెడ్యూల్ షురూ..

సుధీష్ వెంకట్, అకింతసాహ, శ్రేయాసిషా హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'పేషన్'. డిజైనింగ్ కాలేజీ నేపథ్యంలో సాగే ప్రేమ కథా చిత్రమిది. ఈ సినిమాను బిఎల్ ఎన్ సినిమా, రెడ్ యాంట్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై డాక్టర్ అరుణ్‌కుమార్ మొండితోక, నరసింహయేలె, ఉమేష్‌చిక్కు నిర్మిస్తున్నారు.'పేషన్' చిత్రంతో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అరవింద్‌జోషువా దర్శకుడిగా తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. ఆయన స్టార్ డైరెక్టర్స్ శేఖర్‌కమ్ముల, మదన్, మోహనకృష్ణ ఇంద్రగంటి వారి వద్ద పనిచేశారు. ప్రస్తుతం 'పేషన్' మూవీ రెగ్యులర్ చిత్రీకరణ ఉంది. హైదరాబాద్‌లోని కొన్ని ఫ్యాషన్ కాలేజీలలో 20 రోజుల పాటు తొలిషెడ్యూల్ చిత్రీకరణ జరిపారు. రెండో షెడ్యూల్‌కు మూవీ టీమ్ రెడీ అవుతోంది. ఈ సందర్భంగా, దర్శకుడు అరవింద్ జోషువా మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కొన్ని ఫ్యాషన్ కాలేజీలలో 20 రోజుల పాటు సినిమాలోని కొన్ని ప్రధాన సన్నివేశాలని చిత్రించాం. ఇప్పుడు రెండవ షెడ్యూల్‌కి సిద్ధమవుతున్నాం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించి ఇంతకు మందు ఎపుడూ రానటువంటి ఒక సమగ్రమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. ఈ తరహాలో వస్తున్న మొట్టమొదటి భారతీయ సినిమా 'పేషన్' అని చెప్పు కోవచ్చు. ప్రేమ, ఆకర్షణకి సంబంధించి యువతలో ఉన్న అనేకమైన ప్రశ్నలకి ఈ సినిమా సమాధానం అవుతుంది అన్నారు. నటీనటులు – సుధీష్‌వెంకట్, అంకితసాహు, శ్రేయాసిషా తదితరులు టెక్నికల్ టీమ్: ఆర్ట్ డైరెక్టర్ – గాంధీనడికుడికర్, సినిమాటోగ్రఫీ – ఎడిటర్ –నాగశ్వరర్‌రెడ్డి, పీఆర్‌వో – జీఎస్ కే మీడియా (సురేష్ – శ్రీనివాస్), బ్యానర్ – బిఎల్ఎన్ సినిమా, రెడ్ యాంట్ క్రియేషన్స్, నిర్మాతలు – డాక్టర్ అరుణ్ కుమార్ మొండితోక, నరసింహయేలె, ఉమేష్ చిక్కు,0 రచన, దర్శకత్వం – అరవింద్ జోషువా తదితరులు.



# కోలీవుడ్ స్టార్‌తో పూజా హెగ్డేకు మూవీ ఛాన్స్



నటుడు సూర్య ప్రస్తుతం కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలన్నీ భారీ బడ్జెట్‌తో రూపొందుతున్నవే. అందులో కంగువ చిత్రం ఒకటి. పీరియాడికల్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని పూర్తి చేసిన సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్ టైన్‌మెంట్ సంస్థ, స్టోన్ బెంచ్ సంస్థ కలిసి నిర్మిస్తున్నారు. కాగా జనరంజక మైన యాక్షన్ ఎంటర్‌టైనర్ కథా చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో సూర్య ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం. ఇది ఆయన నటిస్తున్న 44 చిత్రం అవుతుంది. దీనికి సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందించనున్నారు. షూటింగ్ ఈ నెలలోనే ప్రారంభం కానుంది. తొలి షెడ్యూల్ అండ మాన్‌లో నిర్వహించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. కాగా ఇందులో సూర్య నటించే నటి ఎవరన్న సస్పెన్స్ ఇప్పటి వరకు కొనసాగుతూ వచ్చింది. పూజా హేగ్దే ఇందులో కథానాయకిగా నటిస్తున్న సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. కాగా ఆ విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించారు. పూజా హేగ్దేకు ఈ చిత్రం చాలా కీలకం కానుంది. ఎందుకంటే 12 ఏళ్ల క్రితం ముగముడి అనే చిత్రం ద్వారా కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. ఆ చిత్రం పూర్తిగా నిరాశపరిచింది. కాగా చాలా కాలం తర్వాత ఈ మధ్య విజయ్ సరసన బీస్ట్ చిత్రంలో నటించారు. ఆ చిత్రంపై పూజా హేగ్దే చాలా ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆ చిత్రం ఫ్లాప్ కావడంతో ఆమెపై ఐరన్‌లెగ్ అనే ముద్ర పడింది. అదే సమయంలో తెలుగులో కూడా పూజాహేగ్దే నటించిన చిత్రాలు ఆడలేదు. ఇంకా చెప్పాలంటే ఆమె చేతుల్లో ఒక్క చిత్రం కూడా లేదు. ఇలాంటి కష్టకాలంలో సూర్య సరసన నటించే అవకాశం రావడం నిజంగా ఆమె లక్కే.

# రిలీజ్‌కి 'కల్కి' రెడీ



ప్రభాస్ చివరిసారిగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించిన సలార్ చిత్రంలో కనిపించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టడం జరిగింది. నైజాం ప్రాంతంలో సెన్సేషన్ క్రియేట్ చేయడం జరిగింది. ఇప్పుడు పాన్ వరల్డ్ మూవీ అయిన కల్కి చిత్రం జూన్ 27, 2024న వరల్డ్ వైడ్‌గా థియేట్రికల్ రిలీజ్‌కి రెడీ అయి పోయింది. ఈ భారీ బడ్జెట్ మూవీ ఓపెనింగ్స్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో, కల్కి చిత్రానికి ప్లస్ అయ్యింది అని చెప్పాలి. టికెట్ హైక్స్, మిస్‌నైట్ షోస్, స్పెషల్ షోలతో ఓపెనింగ్స్‌ను భారీగా రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రొడ్యూసర్ అశ్వనీదత్ కూటమికి ముందు నుండే పూర్తి స్థాయిలో మద్దతు తెలపడం జరిగింది. అయితే గత ప్రభుత్వం పెద్ద చిత్రాల విషయంలో టికెట్ రేట్స్, స్పెషల్ షోలకు ఎక్కువగా అనుమతి ఇవ్వలేదని చెప్పాలి. రాబోయే పెద్ద చిత్రాలలో కల్కి ముందు రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో దీపికా పదుకొనే, దిశాపటాని, అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ తదితరులు కీలకపాత్రల్లో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# రీసెంట్ భారీ హిట్ 'ఆనిమల్'


బాలీవుడ్ సినిమా దగ్గర మంచి క్రేజ్, స్టార్డం ఉన్న స్టార్డం ఉన్న స్టార్ హీరోస్‌లో రీసెంట్ భారీ హిట్ చిత్రం 'ఆనిమల్' హీరో రణబీర్ కపూర్ కూడా ఒకరు. మరి ఆ సినిమాతో రీసౌండింగ్ హిట్‌ని తాను అందుకోగా ఈ చిత్రం తర్వాత భారీ చిత్రం 'రామాయణం' చేస్తున్నాడు.



అయితే ఈ మధ్యలో బాలీవుడ్‌లో సినిమాల పరిస్థితి మళ్లీ డీలాపడ్డ సంగతి తెలిసిందే. కొత్త రిలీజ్‌లు లేక వాళ్లు కూడా రీ రిలీజ్‌లని ప్లాన్ చేయగా అలా రణబీర్ నటించిన క్లాసిక్ అండర్ రేటెడ్ హిట్ చిత్రం 'రాక్ స్టార్ కూడా ఒకటి. మరి ఈ సినిమాని రీసెంట్‌గా 175 స్క్రీన్స్ మేర రిలీజ్ చేయగా దీనికి 2 కోట్లకి పైగా నెట్ వసూళ్లు వచ్చినట్టుగా తెలుస్తుంది. దీనితో అప్పుడు మిస్ అయిన వారు ఈ సినిమాని మళ్లీ థియేటర్స్‌లో బాగానే చూసారని చెప్పాలి. మరి ఈ చిత్రాన్ని ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహించగా ఏ ఆర్ రెహమాన్ ఒక సెన్సేషనల్ చార్ట్ బస్టర్ ఆల్బమ్‌ని అందించారు.

డిడెక్టివులు మైక్‌లోరీ, మార్కస్ బర్నెట్ యొక్క కొత్త మిషన్ ఒకరోజు ముందుగానే భారతదేశానికి వచ్చినందున భారతదేశంలోని అభిమానులకు ఆనందంగా ఉంది. విల్‌స్మిత్, మార్టిన్ లారెన్స్ నటించిన, ప్రముఖ ఫ్రాంచైజీలో నాల్గవ విడత, బ్యాడ్ బాయ్స్: రైడ్ ఆర్ డై, డైనమిక్ ద్వయం వారి జీవితంలో అతి పెద్ద మిషన్‌ను ప్రారం

# 'బ్యాడ్ బాయ్స్': రైడ్ ఆర్ డై ఇండియా రిలీజ్



భించడంలో భారీ అంచనాలను పొందింది. భారతదేశం అంతటా భారీస్థాయిలో విడుదలైన ఈచిత్రం 6జూన్, 2024న ఒకరోజు ముందుగా థియేటర్లలోకి వస్తుంది. ఈ యాక్షన్–అడ్వెంచర్‌కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. ఆదిల్ అండ్ బిలాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వెనెస్సా హడ్జెన్స్, అలెగ్జాండర్‌లుడ్విగ్, పావోలాన్యూనెజ్, ఏరిక్‌డేన్, ఇయాన్ గ్రుఫుడ్, జాకబ్‌స్కిపియో, మెలానీలిబర్డ్, తాషాస్మిత్‌తో టిఫనీ హడీష్, జో పాంటీయానో కూడా ఉన్నారు. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రత్యేకంగా బ్యాడ్ బాయ్స్: రైడ్‌ఆర్ డై ఇండియన్ సినిమాల్లో 6 జూన్ 2024న ఇంగ్లీష్, హిందీ,తమిళం,తెలుగు, ఐఎమ్ఎక్స్ భాషల్లో కూడా విడుదల చేస్తుంది. బ్యాడ్‌బాయ్స్‌కి దర్శకత్వం వహించడం అనేది ఆదిల్ అండ్ బిలాల్ కల నిజమైంది.

# వారసత్వ కట్టడాలు భవిష్యత్ తరాలకు..




**బహుళ అంతస్థుల భవనాలు కట్టి అభివృద్ధిలో మేమే ముందున్నామంటున్నారు. అదే వారసత్వ కట్టడాల విషయానికి వస్తే సరైన రక్షణ లేక శిథిలావ్యవస్థకు చేరుకుంటున్నాయి. మీరా అయ్యర్‌కు అది నచ్చలేదు. బీటలు వారుతున్న పురాతన సంపదను కాపాడి, భవిష్యత్ తరాలకు అందివ్వాలనే ఉద్దేశంతో 17 ఏళ్లుగా శ్రమిస్తోంది. ఆ ప్రయాణం తెలుసుకుందాం..**

స్వాతంత్రోద్యమ సమయంలో గాంధీజీ దేశపర్యటనలో భాగంగా వచ్చి విశ్రాంతి తీసుకున్న భవనం మన తాతలు కట్టించిందే, మనకు మైలు దూరంలో ఉన్న ఆస్పత్రి ప్లేగు వ్యాధి సమయంలో ఎన్ని చావులను చూసిందో.. అంటూ పెద్దవాళ్లు చెప్పిన కథలను వింటూ పెరిగాను నేను. కానీ ఇప్పుడవన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. అభివృద్ధి పేరుతో వాటిని కూల్చి వాటి స్థానంలో వేరే భవనాలు నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అలా చేస్తే మన తర్వాతి తరాలకు చరిత్ర తెలిసే అవకాశం ఉండదు. అందుకే వాటిని రక్షించాలి అనుకున్నా. దేవనహళ్లి కోట సందర్శనతో నా ప్రయాణం ప్రారంభమైంది. ఆ కోటకు వెళ్లినప్పుడు అక్కడ దాని చరిత్రకు సంబంధించిన ఆధారాలేవీ లేవు సరికాదా. అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారింది. దీనికి పూర్వవైభవాన్ని తేవాలనుకున్నా. పర్యటకుల సందర్శనకు అనుకూలంగా మార్చాలనుకున్నా. ముందుగా కోటకు సంబంధించిన వివరాలు, ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆర్టికల్స్ రాశాను. కానీ ఎవరూ పట్టించుకోలేదు. అప్పుడే ఇంటాచ్ (ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ హెరిటేజ్) గురించి తెలుసుకున్నా. పురాతన కట్టడాలు, కళలు, సంస్కృతి, సంప్రదాయలను రక్షించే స్వచ్ఛంద సంస్థ ఇది. ఇందులో వాలంటీర్‌గా చేరాను.

బెంగళూరు వారసత్వ సంపద అనగానే మైసూర్ ఒక్కటే అందరికీ గుర్తొచ్చేది. కానీ దక్షిణ భాగంలో ఉన్న పురాతన దేవాలయాలు, పాఠశాలలు, చర్చ్‌లు, కోటలు తెలిసిన వాళ్లు చాలా అరుదు. అందుకే వీటిపైనే దృష్టిసారించాం. ఇప్పటిదాకా 9 పాఠశాలలు, మూడు దేవాలయాలు, చర్చలకు పూర్వవైభవం కల్పించా. వీటితోపాటు బంగళాలు, గెస్ట్‌హౌస్‌లు, ఆశ్రమాలు కూడాను.

ఇందంతా అంత సులభంగా జరగలేదు. కొన్నిసార్లు ప్రభుత్వ అధికారులే అడ్డుపడి పని చేయనిచ్చేవారు కాదు. తర్వాత నా సేవలను గుర్తించి పురావస్తుశాఖతో కలిసి పనిచేసే అవకాశం కల్పించారు. వారసత్వ సంపదను కాపాడటంలో యునెస్కోకు చాలానే నివేదికలు సమర్పించాం. హోయసల దేవాలయ పునఃనిర్మాణంలో ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేయడం మరచిపోలేను. వారసత్వం ఒక ఆస్తి, అభివృద్ధికి ఆటంకం కానదన్న సందేశాన్ని ప్రజలు, ప్రభుత్వానికి చేరవేయడమే నా లక్ష్యం.

# సామాన్యులకు సిపిఆర్‌పై అవగాహన




**డాక్టర్ని దేవుడితో సమానంగా భావిస్తాం. కానీ ఈ దేవుడు కూడా ఆసుపత్రికి వెళ్తేనే కదా దర్శనమిచ్చేది! మృత్యువుతో పోరాడుతున్న ఓ బిడ్డని రోడ్డుమీదే పడుకోబెట్టి సిపిఆర్ చేసి, ప్రాణదానం చేశారు డాక్టర్ నన్నపనేని రవళి. ఈ గొప్పతనం నాదికాదు, సిపిఆర్‌దే. సామాన్యులకూ దీనిపై అవగాహన రావాలంటారీ గుంటూరు డాక్టరమ్మ.**


ఆరేళ్ల పసివాడు. అనుకోకుండా విద్యుత్ వైర్లని తాకి ప్రమాదానికి గురయ్యాడు. వాళ్ల అమ్మానాన్నలు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా పరిస్థితి తెలుసుకుని అత్యవసరంగా పిపిఆర్ ఇచ్చా. ఆ బాబు ఇప్పుడు కోలుకున్నారు. సిపిఆర్ అంటే కార్డియో పల్మనరీ రిసస్‌సిటేషన్. ఏదైనా కారణంతో హార్ట్ఎటాక్‌కి గురైనప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి, తగిన చికిత్స అందించేలోపు చేసే అత్యవసర వైద్య సేవ ఇది. రోగిపాలిట సంజీవని. దీన్ని ఎంత వేగంగా చేస్తే, రోగి అంత త్వరగా కోలుకొంటాడు. సాధారనంగా 70 శాతం హార్ట్ఎటాక్‌లు ఇంట్లో ఉన్నప్పుడే సంభవిస్తాయి. అలాంటి సమయంలో ఆత్మీయులని ఆసుపత్రికి తీసుకెళ్లేలోపు అందించాల్సిన ఈ వైద్య సేవపై మనందరికీ అవగాహన ఉండాలి కదా? ఒక వేళ కరెంట్ సాక్ కొట్టి హార్ట్ ఎటాక్ వచ్చిందనుకోండి. ముందు విద్యుదాఘాతానికి కారణమైన ఆ వస్తువు నుంచి వేరుచేయాలి. అలా చేసేటప్పుడు విద్యుత్ ప్రవహించని చెక్కలాంటి వస్తువులని మాత్రమే వాడాలి. పల్స్ చెక్ చేయాలి. ఆ తర్వాత ఛాతీపై ఒత్తిడి తీసుకురావడాన్ని కంప్రెషన్స్ అంటాం. ఒత్తిడి తీసుకొస్తూ, మధ్యమధ్యలో శ్వాస అందించాలి. ఇవన్నీ మాకెలా తెలుస్తాయి? అనుకోవచ్చు. ఈ మధ్యకాలంలో సామాన్యులకు కూడా ఈ సిపిఆర్‌పై అవగాహన తెస్తూ అనేక సంస్థలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయి. వాటికి హాజరైతే మన ఆత్మీయులని బతికించుకొనే ఛాన్సెస్ ఎక్కువ ఉన్నాయి. వాస్తవానికి నేను గైనకాలజిస్ట్‌ని. గర్భిణులకూ బిపి వంటి కారణాలతో హార్ట్ఎటాక్ వచ్చే అవకాశం ఉంది. ముప్పై నుంచి నలభైమందికి ఈ సిపిఆర్ సేవల్ని అందించా. అలా వారికి సిపిఆర్ చేసినప్పుడల్లా, ఈ విషయంలో సామాన్యులకూ అవగాహన రావానలి చాలాసార్లు అనుకున్నా. ఈ బాబుకి సిపిఆర్ ఇస్తున్న సమయంలో మా అమ్మ అనుకోకుండా ఒక వీడియో తీసి. తరవాత దానిని డిలీట్ చేశారు. ఈ విషయం నాతో చెబితే నాలో ఆలోచన వచ్చింది. ఈ వీడియోని పోస్ట్ చేశా. క్షణాల్లో వైరల్ అయ్యింది. నిజానికి నేను మహిళలకు అవసరం అయిన సమాచారం. నెలసరులు, వాక్సినేషన్లు, థైరాయిడ్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తూ ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తుంటా. వాటికీ మంచి స్పందనే వస్తోంది. భవిష్యత్తులో సిపిఆర్‌పైనా శిక్షణ ఇవ్వాలని అనుకుంటున్నా.






# ముువ్వలు మురిపిస్తున్నాయి..

అందాన్ని రెట్టింపు చేసే ఆభరణాలంటే ఇష్టపడని
అందాన్ని రెట్టింపు చేసే ఆభరణాలంటే ఇష్టపడని ఆడవాళ్లుంటారా? అందులోనూ ఈ తరం అమ్మాయిలు ఫ్యాషన్ ప్రియులు. రాళ్లూ, రత్నాలు, బంగారు చెక్కుళ్లతో తీర్చిదిద్దిన హారాలూ, నెక్లెస్‌లూ.. ఇలా బీరువాలో ఎన్నున్నా కొత్తదనం కోసం వెతుకుతూనే ఉంటారు. అదీ.. నగలపై ప్రేమంటే ! ఈ విషయం తెలిసే డిజైనర్లు కూడా మహిళల్ని మెప్పించే డిజైన్ల కోసం ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలెన్నో చేస్తుంటారు. పాతవాటికే మెరుగులద్ది నవ్యతను తెచ్చిపెడుతుంటారు. అలాంటివే ఈ పసిడి పూసల నగలు. ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మల్ని మెప్పించిన ఇవి ఇప్పుడు ఈతరం అమ్మాయిల్ని మురిపించడానికి వచ్చేశాయి. అయితే, కాస్త పరిమాణం తగ్గి మువ్వల్లా మారి.. జ్యూయెలరీలో చేరి సంపదడి చేస్తున్నాయి. కాసుల పేరుతో జతకడుతున్నాయి. హారాల్లో ఒదిగిపోతున్నాయి. ఈ పసిడి పూసలు.. కుందన్లు, రాళ్లూ వంటివాటితో చేసిన పెండెంట్లకు తోడై.. మెడలో వేసుకుంటే మెరిసిపోతున్నాయి. ధగధగలాడుతూ ధరించినవారికి లక్ష్మీకళను, నిండుదనాన్ని తెచ్చిపెడుతున్నాయి. మీరూ వీటినోసారి చూసేనత మనసు పారేసుకోకుండా ఉండలేరు మరి.





# అతిగా తింటున్నరా..

తిండి మనిషిని బతికిస్తుంది. కానీ ఏది పడితే అది తింటే అదే చిన్న చిన్న మన ప్రాణాల్ని తీసేస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మరి ఆ ఆహారం ఏంటి? అధ్యయనాలు ఏం చెబుతున్నాయో తెలుసుకుందామా..

ఆరోగ్యంగా ఉండటానికి రోజూ సమతులాహారం తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవు. కానీ ఈ మధ్యకాలంలో అందరూ రుచుల పేరుతో అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌నే ఎక్కువ ఇష్టపడుతున్నారు. వీటిని తినడం వల్ల



అనేక దీర్ఘకాలిక అనారోగ్యాలు వస్తున్నాయని ఇటీవల బ్రిటిష్ మెడికల్ జర్నల్ 30 ఏళ్లపాటు జరిపిన పరిశోధనల్లో వెల్లడైంది. అయితే వీటిని ఎక్కువ రోజులు నిలువ చేయడానికీ, రుచిని పెంచడానికీ ఉపయోగించే మసాలాలు, కృత్రియ రంగులు, ఫ్రక్టోజ్ సిరప్‌లు, టెస్టింగ్‌సాల్ట్, హైడ్రోజినేటెడ్ ఫ్యాట్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. దీంతో దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోంది. అంతేకాదు, ఈ ఆహార పదార్థాల్లో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, పీచుపదార్థాలు లేకపోవడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఓ అద్యయనం ప్రకారం వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు ఇన్‌స్టంట్ నూడుల్స్ తిన్నవారిలో టైప్-2 డయాబెటిస్, రక్తపోటు, ఊబకాయం మరింత పెరిగే అవకాశం ఉంది. గుండె పోటు వచ్చే అవకాశం 28 శాతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అందుకే చాక్లెట్లు, ఐస్‌క్రీమ్, బేకరీ ఐటమ్స్ వంటి వాటికి వీలైనంత దూరంగా ఉండాలి. వీటితో పాటు ఫ్రోజెన్ చికెన్, మటన్, సీఫుడ్‌కి దూరంగా ఉండాలి. పూర్తిగా మానేస్తే మంచిది.

## చెలి చిట్కా

★ వెన్న కాచేటప్పుడు తాజా బంగళా దుంపముక్క కొంచెం కర్వేపాకు వేస్తే నెయ్యి సువాసనాభరితంగా ఉంటుంది.


★ పచ్చికొబ్బరి చిప్పలు లోపలకొద్దిగా నిమ్మరసం పూస్తూ వారం రోజుల లరకు నిల్వవుంటాయి.

# చికిత్స తప్పని సరి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న** : నా వయస్సు 35 సంవత్సరాలు. ఒక బాబు, ఒక పాప ఉన్నారు. నేను ఎంబిఎ చదివి ఒక కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాను. మావారు మరొక కంపెనీలో సాఫ్‌వేర్ ఇంజనీరుగా ఉన్నారు. మాకు ఎలాంటి సమస్యలు లేవు. అయినా నా మనసు ఎప్పుడూ కల్లోలంగా ఉంటుంది. నిరాశ, నిస్పృహలు వెంటాడుతుంటాయి. రుతుక్రమంలో తేడాలు వస్తుంటాయి. ప్రీమెన్‌స్ట్రువల్ సిండ్రోమ్ (పిఎంఎస్) సమస్య ఉంది. పీరియడ్స్ సమయంలో విపరీతమైన కడుపు నొప్పి వస్తుంది. తరచుగా నడుమునొప్పి, మూత్రవిసర్జన అధిక రక్తస్రావల, మలబద్ధకం సమస్యలు ఉన్నాయి. గత కొంత కాలంగా శృంగారపరమైన కోర్కెలు తగ్గిపోయాయి. మానసిక ఆందోళన ఎక్కువగా ఉంటుంది. అప్పుడప్పుడు గుండెదడ, చేతులు, కాళ్ళు చెమటపట్టడం జరుగుతుంది. నిద్ర సమస్యలు కూడ ఉన్నాయి. పడుకున్న చాలా సేపటికి వరకు నిద్ర పట్టదు. నిద్ర పట్టానా కలత నిద్ర ఎక్కువగా ఉంటుంది. ఇటీవల కొద్ది బరువు పెరిగాను. అన్నింటి కారణంగా నేను భర్త, పిల్లలతో వద్దకు వెలితే అన్ని పరీక్షించి హార్మోన్ల పరీక్ష చేయించమన్నారు. అలాగే ఒకసారి సైకాలజిస్టును సంప్రదించమన్నారు ఇంతకూ నా సమస్య ఏమై ఉంటుంది, నివారణ తెలపండి.



**- ఒక సోదరి, తిరుపతి**

**జవాబు:** అమ్మా మీ శారీరక మానసిక పరిస్థితులను బట్టి మీలో హార్మోన్ల లోపం ఉన్నట్టు భావించాలి. డాక్టరు సలహా మేరకు ముందు హార్మోన్ల పరీక్షలు చేయించండి. మీ లక్షణాలను బట్టి మీలో ఈస్ట్రోజన్ ఉత్పత్తి తక్కువగా ఉండవచ్చు. సహజంగా మానసిక సమస్యలకు హార్మోన్ల అసమతుల్యత ప్రధాన కారణంగా ఉంటుంది. మనసు శరీరం మీద హార్మోన్ల ప్రభావం కీలకంగా ఉంటుంది. హార్మోన్లు రసాయనిక చర్యలకు దోహదపడుతాయి. శరీర ఉష్ణోగ్రత, గుండెవేగం, జీవక్రియ, ఆకలి, నిద్ర, లైంగిక సామర్థ్యం, పునరుత్పత్తి లాంటి పలు అంశాలను హార్మోన్లు నియంత్రిస్తుంటాయి. అయితే దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి, జీవనశైలిలో లోపాలు ఆహార లేమి, నిద్రలేమి, ఇతర సమస్యల వల్ల హార్మోన్ల ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. దీనివల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి డాక్టరు సలహా మేరకు ఎండోక్రినాల జిస్టును కలసి హార్మోన్ల పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోండి. అలాగే కౌన్సెలింగ్ చేయించుకుని చికిత్స తీసుకోండి. అలాగే కౌన్సెలింగ్ చేయించుకుంటే మంచిది. అయితే హార్మోన్ల సమస్యకు చికిత్స తప్పనిసరని గుర్తించండి.

వ్యధ

# ఈ వంట ఆడపిల్లలకు మాత్రమే !

ఏ ఊర్లో అయినా ఆడవాళ్లు మానరతమే తినే ప్రత్యేకమైన వంట ఉంటుందా? తమిళనాడులోని తిరునల్వేలిలో అటువంటి వంటకం ఉంది. పేరు ఉళుందాన్ కలి. అమ్మాయి రజస్వల అయ్యే వయసు నుంచి ఈ వంటకాన్ని తల్లులు ప్రత్యేకంగా వండుతారు. పుట్టింటి నుంచిఇచ్చే సారెలో ఈ వంటకం ఉండాల్సిదే. ఎందుకు ఈ వంటకం అంత ప్రత్యేకం అంటే..



ఈ వంటకాన్ని మినుములు, తాటిబెల్లం, నెయ్యితో తయారుచేస్తారు. ఇనుము పుష్కలంగా ఉండే ఈ వంటకం ఆడవాళ్లకు ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందిస్తుందని అక్కడి వారి నమ్మకం. శరీరంలోని ఉష్ణాన్ని తగ్గించే గుణాలు ఈ తీపి వంటలో మెండుగా ఉంటాయని ఈ సమయంలో వండుతారు. ఈ వంటకం ఎముకలను బలోపేతం చేసిర హార్మోన్ల అసమతుల్యతను రాకుండా చేస్తుంది. అందుకే అకనకడి ఆడవాళ్లు నెలసరి సమయంలో నొప్పి నివారణిగా కూడా ఈ బియ్యాన్ని దోరగా వేయించి చల్లార్చి మెత్తగా పొడిగా చేయాలి. పావుకప్పు తాటి బెల్లాన్ని నీటిలో కరిగించి అయిదు నిమిషాలు ఉడికించి, ముందుగా చేసి ఉంచిన మినప్పప్పు పొడిని నెమ్మదిగా వేస్తూ గరిటతో తిప్పి ముద్దుగా చేస్తారు. ఇందులో పావుకప్పు నీటిని కలిపి మరోసారి పొయ్యిపై ఉంచి చిన్నమంటపై ఉడికిస్తూ చెంచా నువ్వుల నూనె, నెయ్యి వేస్తారు. బాగా ఉడికేవరకు గరిటతో కదుపుతూనే ఉంటారు. తల్లీ, బిడ్డలకు మంచిదని గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా వండుతారు.

# ధ్యానంలో దర్శనం


భక్తుడు జాగ్రదావస్థలో ఉన్నా, నిద్రావస్తలో ఉన్నా సాయినాథునకు పట్టదు. తన బోధనా కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉంటాడు.

ఒకసారి కాకా సాహెబ్ దీక్షిత్ ప్రాతః కాలంలో తన నియమానుసారం స్నానం అయ్యాక ధ్యానమగ్నుడై ఉండగా విఠలుని దర్శనమైంది. తరువాత సాయిని కలువగా 'విఠలుపాటిల్ వచ్చినాడా? నీవు వానిని చూచితినా? వాడు మిక్కిలి పారుబోతు, వానిని దృఢముగా పట్టుకొనుము. ఏ మాత్రము అజాగ్రత్తగా ఉన్నా తప్పించుకొని పారిపోవును అన్నారు. వెంటనే కాకాకు అర్థం కాలేదు. మధ్యాహ్నం ఫొటోలను అమ్మేవాడు 25, 30 విఠ్ ఫొటోలు అమ్మకానికి తెచ్చాడు అందులో ఒకటి తన ధ్యానములో చూచిన విఠలునిగా ఉన్నది. సాయి మాటలు జ్ఞాపకం వచ్చాయి. వెంటనే విఠలుని పటం ఒకటి కొని తన పూజా మందిరంలో పెట్టుకున్నాడు.



ఆధ్యాత్మికం

ఇది సాయి ధ్యాన స్థితిని ఎలా సద్వినియోగ పరుస్తాడో ఈ సంఘటన తెలుపుతుంది. ఇక సాయి మహా సమాధి అనంతరం కూడా భక్తుని ధ్యానంలో అనేక సందేశాలు, సూచనలు ఇవ్వటం జరుగుతున్న చరిత్ర. ఈ సందేశాలు, సూచనలు ధ్యానమగ్నుడైన ఆ భక్తునికే అని అనుకోరాదు. పాండ్యా సాయి మహా సమాధి అనంతరం కూడా భక్తుని ధ్యానంలో అనేక సందేశాలు, సూచనలు ఇవ్వటం జరుగుతున్న చరిత్ర. ఈ సందేశాలు, సూచనలు ధ్యానమగ్నుడైన ఆ భక్తునికే అని అనుకోరాదు. పాండ్యా సాయి మహా సమాధి తరువాత భక్తుడైనాడు. భక్తుడు ఎప్పుడు



అయ్యాడన్నది ప్రాధాన్యం కాదు సాయికి. భక్తునిలో నీతి నిజాయితీలు ఉన్నవానలేదా అనే చూస్తాడు. పాండ్యా ఒకసారి షిరిడీ వచ్చాడు. మధ్యాహ్న ఆరతి జరుగుతోంది అది 21 మే, 1952. ఆ ఆరతి సమయంలో పాండ్యా కనులు మూసుకున్నాడు. తీవ్రమైన ధ్యానంలోకి వెళ్ళాడు. ఆ ధ్యానంలో సాయి తన కుడి చేతిని కొంచెం పైకి ఎత్తాడు. అప్పుడు పాండ్యాకు ఒక కాంతి వలయం కనిపించింది. ఆ కాంతి వలయంలో శ్రీరామ, హనుమాన్, కృష్ణ, దత్త మూర్తులు దర్శన మిచ్చారు. తనివితీరా పాండ్యా దర్శించుకున్నాడు. ఇక కనులు తెరచాడు. దృశ్యం మాయమైంది. పాండ్యాకు ఏమీ అర్థం కాలేదు. డొంగ్రే అనే భక్తునికి తనకు కలిగిన అనుభవాన్ని చెప్పాడు. డొంగ్రే సాయి బాబాయే శ్రీరామునిగా, హనుమాన్‌గా, కృష్ణునిగా, దత్తమూర్తిగా దర్శనమిచ్చారని తెలిపాడు. పాండ్యా సంతోషించాడు సాయి కరుణకు. మనకు కూడా సాయి శ్రీరామునిగా, హనుమాన్‌గా, కృష్ణునిగా, దత్తునిగా ధ్యానంలో కాకున్న ఎప్పుడైనా దర్శన మిచ్చుగాక!

**- యం.పి.సాయినాథ్**

# ఈ ప్లేయర్ అంటే పాక్‌కు హడల్






## అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరిక

## 9న భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజీ మ్యాచ్

**ఢిల్లీ:** ఈ ప్లేయర్ పేరు చెబితే పాక్‌కు హడలిపోతుంది. ఐసీసీ టీ 20 వరల్డ్ మెరుగైన రికార్డు ఉన్న పాకిస్తాన్‌కు ఈ ప్లేయర్ అంటే వణుకు పుట్టాల్సిందే. టీ 20 వరల్డ్ కప్ 2007, 2022లలో రన్నరప్‌గా కూడా నిలిచిన పాక్ జట్టు తన ప్రత్యర్థి జట్టులోని ఈ ఆటగాడికి భయపడుతోంది. అందువల్లే ప్రస్తుత టీ 20 ప్రపంచ కప్-2024 టోర్నీలో అతడి పట్ల అనుక్షణం అప్రమతంగా ఉండాలంటూ పాక్ జట్టును అప్రమత్తం చేసింది. అతటే టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ. పాకిస్తాన్ టీం ఎప్పుడు ఎలా ఆడుతుందో ఎవరికీ తెలియదు.

ఈ నెల 9వ తేదీన న్యూయార్క్ నసావూ కౌంటీ స్టేడియంలో భారత్, పాక్ జట్ల మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగ నున్న నేపథ్యంలో దాయాది దేశం తమ జట్టుకు కోహ్లీ పట్ల నిరంతరం జాగరూకతతో ఎత్తుకు పై ఎత్తులు వేయాలని సూచించినట్లు సమాచారం.?కాగా కాప్ జట్టు ఫీల్డింగ్ గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. అయితే టీ 20 ప్రపంచ కప్‌లో మాత్రం పాకిస్థాన్ జట్టుకు మెరుగైన రికార్డే ఉంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 ప్రపంచ కప్-2007 టోర్నీ ఫైనల్లో టీమిండియా చేతిలో ఓడిన పాకిస్థాన్, తదుపరి 2009లో ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటి వరకూ 8 టీ 20 ప్రపంచ కప్‌లు జరగ్గా, 2007, 2009, 2010, 2012, 2021, 2022లో సెమీ ఫైనల్స్‌కు చేరింది. 2007, 2022లో రన్నరప్‌గా కూడా నిలిచింది. టీ 20 ప్రపంచ కప్‌లో ఇంత మెరుగైన రికార్డు ఉన్న పాకిస్తాన్ టీమిండియా స్టార్ ప్లేయర్ కోహ్లీ ఆడే తీరును చూసి భయాందోళనలకు గురవుతుంది. కోహ్లీ అంటే చాలు పాకిస్థాన్‌కు ఎక్క లేని భయం. ముఖ్యంగా టీ 20 ప్రంచ కప్‌లలో కోహ్లీ ఆట తీరును చూసి గందగోళం, అయోమాయానికి గురవడం పాక్‌కు సర్వసాధారణమైంది. అందుకు కారణంగా మెగా ఈవెంట్స్‌లో పాక్‌పై కోహ్లీ బ్యాటింగ్ రికార్డులే. టీ 20 వరల్డ్ కప్‌లో మరే ఆటగాడూ సాధించని రీతిలో పాకిస్థాన్‌పై రికార్డు సగటును విరాట్ కలిగి ఉన్నాడు. వరల్డ్ కప్‌లో చిరకాల ప్రత్యర్థిపై 308 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌పై 300+ సగటు కలిగి ఉన్న ఏకైక బ్యాటర్ కోహ్లీనే. టీ 20 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌పై కోహ్లీ నాలుగు 50+ స్కోర్లు సాధించాడు. పాక్‌లో జరిగిన మ్యాచ్‌ల్లో 78 నాటౌట్, 30 నాటౌట్, 55 నాటౌట్, 57, 82 నాటౌట్లతో పరుగులు చేశాడు. గత వరల్డ్ కప్ మెల్‌బోర్న్ వేదికగా పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ పోరాటాన్ని క్రికెట్ అభిమానులతో పాటు, ముఖ్యంగా పాకిస్థాన్ అంత సులువుగా మరిచిపోలేదు. ఇక ప్రస్తుత ప్రపంచ కప్‌లో కూడా భారత్, పాకిస్థాన్‌లు మరల తలపడనున్నాయి. ఈ నెల 9వ తేదీన జరిగే గ్రూప్ ఎ లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో భారత్ ఢీ కొట్ట నుంది.



## ఇండోనేసియా వరల్డ్ ప్రిక్వార్టర్స్‌లో
# భారత్ జోడీ శుభారంభం

**ఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ శుభారంభం చేసింది. జకార్తాలో జరిగిన తొలి రౌండ్‌లో గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-15, 21-11తో చైనీస్ తైపీ యు పె చెంగ్-యు సింగ్ సన్ జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, ప్రియాన్షు రజావత్ ముందంజ వేయగా, భారత్ నంబర్ వన్ హెచ్ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు లక్ష్య సేన్ 21-12, 21-17తో జపాన్‌కు చెందిన కెంటా సునెయామపై గెలుపొందగా, ప్రియాన్షు 21-17, 21-12తో ప్రణయ్‌ను బోల్తా కొట్టించాడు. కిరణ్ జార్జి 21-11, 10-21, 20-22తో చెనాకు చెందిన హాంగ్ యాంగ్ వెంగ్ చేతిలో పోరాడి చివరకు ఓటమిపాలయ్యాడు. కాగా మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో భారత్‌కు చెందిన సుమితరెడ్డి-సిక్కిరెడ్డి ద్వయం 18-21, 21-16, 21-17తో అమెరికాకు చెందిన విన్సన్ చియు-జెనీ గాయ్ జోడీని ఓడించి ప్రిక్వార్టర్స్ ఫైనల్లోకి ప్రవేశించింది.



## వరల్డ్ కప్ వేళ పాక్‌కు బిగ్ షాక్

### స్టార్ ప్లేయర్‌కు గాయం

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024లో పాకిస్థాన్ తన తొలి మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఈ నెల 6వ తేదీన డల్లాస్ వేదికగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో తలపడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ఒక్క రోజు ముందు పాకిస్థాన్‌కు ఊహించని షాక్ తగిలింది. స్టార్ ఆల్ రౌండర్ ఇమాద్ వసీం గాయం కారణంగా అమెరికాతో జరిగే మ్యాచ్‌కు దూరమయ్యాడు. వసీం ప్రస్తుతం పక్కటెముకల నొప్పితో బాధ పడుతున్నాడు. అతడు కోలుకునేందుకు దాదాపు వారం రోజులు సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 9వ తేదీన భారత్‌తో పాక్ మ్యాచ్ ఆడనుంది. ఈ క్రమంలోనే వసీం తమ తొలి మ్యాచ్‌కు తప్పనిసరి పరిస్థితుల్లో దూరం కావాల్సి వచ్చిందని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజం ధృవీకరించాడు. ఇమాద్ వసీం పక్కటెముకల నొప్పితో ఇబ్బందు పడుతున్నాడని, ఈ నేపథ్యంతో అతడు తమ తొలి మ్యాచ్‌లో పాల్గొనడం లేదని స్పష్టం చేశారు. అయితే ఈ టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండే అవకాశాలు ఉన్నాయని ప్రి మ్యాచ్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నాడు. ఇక పాకిస్తాన్ తుది జట్టులో బాబర్ అజం (కెప్టెన్), మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), నయిమ్ ఆయుబ్, ఫఖర్ జమాన్, అజం ఖాన్, ఇఫ్తికర్ అహ్మద్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్, షాహిన్ ఆఫ్రిది, మహ్మద్ అమీర్, నసీమ్ షా ఉన్నారు.

## ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌లో అమెరికా స్టార్



**ఢిల్లీ:** పట్టుదలతో పోరాడిన అమెరికా టెన్నిస్ యంగ్‌స్టార్ కోకో గాఫ్ వరుసగా మూడో గ్రాండ్ స్లామ్ టోర్నీలో సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. పారిస్‌లో జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ మూడోర్యాంకర్, మూడోసీడ్ కోకో గాఫ్ 4-6, 6-2, 6-3తో తునీషియాకు చెందిన ఎనిమిదో సీడ్ ఆన్స్ జబర్‌పై గెలుపు సాధించింది. ఐదోసారి ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడుతున్న కోకో గాఫ్ తొలిసారి సెమీ ఫైనల్లోకి ప్రవేశించడం విశేషం. 2023 యూఎస్ ఓపెన్‌లో విజేతగా నిలిచిన కోకో ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెమీ ఫైనల్లో నిష్క్రమించింది. జబర్‌తో 1 గంటా 57 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కోకో ప్రత్యర్థి సర్వీస్‌ను నాలుగు సార్లు బ్రేక్ చేసి తన సర్వీస్‌ను రెడు సార్లు కోల్పోయింది. 21 విన్నర్స్ కొట్టిన ఆమె నెట్ వద్ద 11 పాయింట్లు గెలిచింది. మరో క్వార్టర్ ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, ప్రపంచ నంబర్ వన్ పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ 6-0, 6-2తో చెక్ రిపబ్లిక్‌కు చెందిన ఐదో సీడ్ వోంద్రు సోవాపై అలవోకగా గెలిచి సెమీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. 62 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్ స్వియాటెక్ ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది.



## ప్రపంచ చరిత్ర సృష్టించిన నేపాల్ కెప్టెన్

### అతి పిన్న వయస్కుడిగా రెండు వరల్డ్ రికార్డులు

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో నేపాల్ క్రికెట్ టీమ్ కెప్టెన్ ప్రపంచ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించాడు. డల్లాస్ వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన టీ 20 వరల్డ్ కప్ మ్యాచ్‌ను నేపాట్ జట్టు ఓటమితో ఆరంభించింది. ఈ లీగ్ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్‌లో నేపాల్ పరాజయం పాలైనప్పటికీ ఆ జట్టు కెప్టెన్ రోహిత్ కుమార్ పాడెల్ మాత్రం ప్రపంచంలోనే అరుదైన ఘనత సాధించాడు. టీ 20 వరల్డ్ కప్ చరిత్రలో ఓ జట్టుకు నాయకత్వం వహించిన పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా రోహిత్ పాడెల్ రికార్డుల కెక్కాడు. 21 ఏళ్ల 276 రోజుల వయస్సులో నేపాల్ జట్టుకు కెప్టెన్‌గా పాడెల్ వ్యవహరించడం విశేషం. అంతే కాకుండా టీ 20 ప్రపంచ కప్ టోర్నీలో ఆడిన అతి పిన్న వయస్కుడైన ప్లేయర్‌గా కూడా పాడెల్ నిలిచాడు. ఇప్పటి వరకూ ఈ రికార్డు 22 ఏళ్ల రషీద్ ఖాన్ పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో రషీద్ ఖాన్ రికార్డును పాడెల్ బద్దలు కొట్టాడు. అలాగే కెప్టెన్లలో అతి పిన్న వయస్కుడిగా ప్రంపచ రికార్డు కెక్కిన పాడెలకు ముందు వరల్డ్ కప్ జాబితాలో ఈ రికార్డు జింబాబ్వే మాజీ కెప్టెన్ ప్రొస్పర్ ఉత్సయ్ పేరిట ఉండేది. 2007 టీ 20 ప్రపంచ కప్‌లో 21 ఏళ్ల 354 రోజుల వయస్సులో జింబాబ్వే జట్టుకు ప్రొస్పర్ ఉత్సేయ్ సారథ్యం వహించాడు. ప్రస్తుత టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో తాజాగా జరిగిన మ్యాచ్‌తో ఉత్సేయ్ ఆల్ టైమ్ రికార్డును పాడెల్ బ్రేక్ చేశాడు.

# వాణిజ్యం

# షాక్ నుంచి ఇన్వెస్టర్లకు రికవరీ..



**ముంబై, జూన్ 5:** సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వెలువడడంతో భారీ నష్టాలు మూటగట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కోలుకోవడమే కాకుండా భారీ లాభాలను నమోదు చేశాయి. చరిత్రలోనే అతిపెద్ద నష్టంతో షాక్‌లోకి జారుకున్న ఇన్వెస్టర్లకు ఓ విధంగా కోలుకునే అవకాశం లభించింది. బిజెపికి సొంతంగా మెజారిటీ రాకపోయినా, మరో సారి ప్రభుత్వ ఏర్పాటుకు పెద్దగా ఇబ్బంది ఉండక పోవడంతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 2500 పాయింట్ల మేర లాభపడి, తిరిగి తన 74వేల మార్కును నిలబెట్టుకుంది. నిఫ్టీ 22,600 పాయింట్ల ఎగువన ముగిసింది. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 73,027.88 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, తర్వాత లాభాల్లోనే కొనసాగింది. కేంద్రంలో మరోసారి అధికారం ఏర్పాటు దిశగా ఎన్డీయే అడుగులు వేస్తుండడంతో సూచీలు భారీ లాభాల్లోకి వెళ్లాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,534.82 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 2,303.19 పాయింట్ల లాభంతో 74,383.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 778.50 పాయింట్ల లాభంతో 22,663 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.37గా ఉంది. ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటాస్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు ముఖ్యంగా రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.39 డాలర్లకు చేరగా, బంగారం 2350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## విమాన సంస్థలకు నష్టాలే: కాపా ఇండియా

**ముంబై, జూన్ 5:** విమానయాన కంపెనీలకు ఈ ఆర్థిక సంవత్సరంలో నష్టాలు తప్పవని కాపా ఇండియా (సెంటర్ ఫర్ ఏవియేషన్ పార్ట్ ఆఫ్ ది ఏవియేషన్) అంచనా వేసింది. విమాన ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నప్పటికీ కంపెనీ ఖర్చులు అధిగమవుతుండడంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థలు నష్టాలబాటపట్టే అవకాశం ఉన్నట్లు తెలిపింది. కాపా తెలిపిన వివరాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ ప్రయాణికుల రద్దీ 15.4 కోట్ల నుంచి 16.1కోట్లకు పెరుగుతుంది. ఇండియా నుంచి విదేశాలకు వెళ్లేవారి సంఖ్య 7.5 కోట్ల నుంచి 7.8 కోట్లకు పెరుగనుంది. విమాన కంపెనీల ఆదాయానికి మించి ఖర్చులు పెరిగి నష్టాలు అధికమవుతాయి. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థలకు 400-600 మిలియన్ డాలర్ల నష్టాలు రావొచ్చు. ఈ యేడాది ఇప్పటి వరకు ఒక ప్రయాణికుడు కిలోమీటరు ప్రయాణించడానికి చెల్లించే సగటు మొత్తం దాదాపు ఒకశాతమేపెరిగింది. అయితే యేడాది పూర్తయ్యే నాటికి కంపెనీల ఖర్చులు మాత్రం 3.8శాతం పెరుగుతాయని అంచనా. 'ప్రపంచంలోనే భారత విమానయాన మార్కెట్



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశీయ ప్రయాణాలకు సంబంధించి ఇండిగో సంస్థ 60శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ఎయిరిండియా, విస్తారా కలిపి దాదాపు 30శాతం వాటాను కలిగి ఉన్నాయి. మిగతా వాటాను ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్ వంటి సంస్థలు చేజిక్కించుకున్నాయి' అని కాపాఇండియాతెలిపింది.

## స్పెక్ట్రమ్ వేలం వాయిదా..కొత్త తేదీ ఖరారు

**న్యూఢిల్లీ, జూన్ 5:** స్పెక్ట్రమ్ వేలాన్ని జూన్25కు వాయిదా వేస్తున్నట్లు టెలికం విభాగం (డాట్) ప్రకటించింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ వేలం జూన్ 6 (గురువారం)న నిర్వహించాల్సి ఉంది. వాయిదాకు గల కారణాలను మాత్రం డాట్ వెల్లడించలేదు. మొబైల్ ఫోన్ సేవల కోసం ఎనిమిది స్పెక్ట్రమ్ బ్యాండ్‌లను రూ.96,317 కోట్ల కనీస ధరతో వేలం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. 800-900-1800-2100-2300-2500-3300 మెగా హెర్జ్, 26 గిగాహెర్జ్ బ్యాండ్‌ల స్పెక్ట్రమ్‌ను వేలంలో విక్రయించనుంది. అందులో ఎలాగైనా గరిష్ట వాటాను సొంతం చేసుకోవాలని టాప్ కంపెనీలు ఇఎండి చెల్లించి, అధిక పాయింట్లు పొందేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రక్రియ కోసం రిలయన్స్ జియో రూ.3వేల కోట్ల మొత్తాన్ని డిపాజిట్ చేయడం ద్వారా అత్యధిక రేడియో తరంగాలకు బిడ్ వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. భారతీ ఎయిర్‌టెల్ రూ.1,050 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.300 కోట్ల ఇఎండిని డిపాజిట్ చేశాయి. సెల్‌ఫోన్లు, రేడియోలు వంటి వైర్‌లెస్ సాధనాలకు సిగ్నళ్లు కావాలి. వీటి మధ్య సమాచార మారినపడికి విద్యుదయస్కాంత తరంగాలు అవసరం. వీటినే రేడియో తరంగాలు అని కూడా అంటారు. ఇలంటి విద్యుదయస్కాంత తరంగాల శ్రేణినే స్పెక్ట్రమ్ అంటారు. ఒక సాధనం నుంచి ఇంకో సాధనానికి సమాచారం చేరవేతకు నిర్దిష్ట పౌనఃపున్యాలు ఉంటాయి. రేడియోకు వేరేగా, సెల్‌ఫోన్లకు వేర్వేరు ఫ్రీక్వెన్సీలను కేటాయించారు. ఫ్రీక్వెన్సీని బట్టి స్పెక్ట్రమ్‌ను వివిధ బ్యాండ్‌లుగా వర్గీకరించారు.



## అంబానీ, అదానీల సంపద ఆవిరి!

**ముంబై, జూన్ 5:** లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో బిజెపి అంచనాలు తారుమారయ్యాయి. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా క్రాష్ అయ్యాయి. దీంతో భారత్‌కు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత గౌతమ్ అదానీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ నికర సంపద భారీగా తగ్గింది. దేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లపైతీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపించాయి. లోక్‌సభ ఫలితాలకు ముందు విడుదలైన ఎగ్జిట్ పోల్స్ అనుగుణంగా బిజెపి ఆ స్థాయిలో సీట్లు రాణించకపోవడం, అనూహ్యంగా కాంగ్రెస్ పుంజుకోవడంతో స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. దీంతో అంబానీ, అదానీ నికర సంపద క్షీణించింది. ముఖేష్ అంబానీ 8.99 బిలియన్ డాలర్ల సంపద క్షీణించింది. ప్రస్తుతం ముఖేష్ అంబానీ సంపద 106 బిలియన్ డాలర్లతో ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాలో 11వ స్థానంలో ఉన్నారు. గౌతమ్ అదానీ నికర



విలువ ఒక్క రోజులో 24.9 బిలియన్ డాలర్లు పడిపోయింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం బుధవారం నాటికి ఆయన సంపద 97.5 బిలియన్ డాలర్లుగా ఉంది. గౌతమ్ అదానీ ప్రస్తుతం ప్రపంచ సంపన్నుల జాబితాలో 15వ స్థానంలో ఉన్నారు. ముఖేష్ అంబానీ తర్వాత భారత్‌లో రెండవ సంపన్న వ్యక్తిగా నిలిచారు.

## దిగివస్తున్న పసిడి ధరలు..

**ముంబై, జూన్ 5:** వరుసగా మూడో రోజు భారీగా పసిడి ధరలు తగ్గడం భారతీయ కొనుగోలుదారులకు సంతోషాన్ని కలిగిస్తోంది. ఎన్నికల ఫలితాలకు తోడు పసిడి పరుగులకు బ్రేక్ పడడంతో ఆభరణాల కొనుగోలుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారు. 22 క్యారెట్ల 100 గ్రాముల పసిడి ధరలు క్రితం ముగింపుతో పోలిస్తే రూ.2వేలు భారీ తగ్గింపును నమోదు చేశాయి. ఈ క్రమంలో గ్రాము రేటు చెన్నైలో రూ.6,725, ముంబైలో రూ.6,660, ఢిల్లీలో రూ.6,675, కోల్‌కతాలో రూ.6,660, బెంగళూరులో రూ.6,660, కేరళలో రూ.6,660, వడోదరలో రూ.6,665, జైపూర్‌లో రూ.6,675, మంగళూరులో రూ.6,660, నాసిక్‌లో రూ.6,663, బళ్లారిలో రూ.6,660, గురుగావ్‌లో రూ.6,675, నోయిడాలో రూ.6,675గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 100 గ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.2,200 భారీ క్షీణతను నమోదు చేసింది. దీంతో చెన్నైలో గ్రాముకు రూ.7,336, ముంబైలో రూ.7,265, ఢిల్లీలో రూ.7,280, కోల్‌కతాలో రూ.7,265, బెంగళూరులో రూ.7,265, కేరళలో రూ.7,265, వడోదలో రూ.7,270, జైపూర్‌లో రూ.7,280, మంగళూరులో రూ.7,265, నాసిక్‌లో రూ.7,268, బళ్లారిలో రూ.7,265, గురుగావ్‌లో రూ.7,280, నోయిడాలో రూ.7,280గా ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లో విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల ఒక గ్రాము బంగారం ధర రూ.6,660గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.7,265గా ఉంది. తాజా వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి బుధవారం రూ.2,300 తగ్గి రూ.96,200 వద్ద కొనసాగింది.



## ఇక్సిగో ఐపిఒ

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఇక్సిగో పూరిట ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ వేదికను నిర్వహిస్తున్న లీ ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపిఒ జూన్ 10న ప్రారంభమై 12న ముగియనుంది. దీని ధరల శ్రేణిని కంపెనీ రూ.88-93గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.740 కోట్లు సమీకరించనుంది. గురుగావ్ కేంద్రంగా పనిచేస్తున్న ఇక్సిగో తాజా ఐపిఒలో రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను విక్రయిస్తోంది. మరో 6.66 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. సమీకరించిన నిధుల నుంచి రూ.45 కోట్లు నిర్వహణ మూలధన అవసరాల కోసం కేటాయించనుంది. డేటా సైన్స్, క్లౌడ్, కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతలను సమకూర్చుకోవడానికి రూ.26 కోట్లు వాడుకోనుంది. మరికొన్ని నిధులను కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించుకోనుంది. ఐపిఒలోఉంచిన షేర్లలో 75శాతం అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కు కేటాయించారు. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 161 షేర్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. లీ ట్రావెన్యూస్ టెక్నాలజీని ఆలోక్ బాజ్‌పాయ్, రజినీశ్ కుమార్ 2007లో ఏర్పాటు చేశా రు. దేశంలో ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ అగ్రిగేటర్‌గా కొనసాగు తోంది. రైలు, బస్సు, విమానటిక్కెట్లు సహా హోటల్ బుకింగ్ లకు ఇన్సిగో ప్రధాన వేదికగాఉంది. కంపెనీఆదాయం 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.517 కోట్లుగా నమోదైంది. లాభం రూ.23.4 కోట్లుగా నివేదించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.